## ఈడి చార్జిషీట్ పరిగణనలోకి రాదు

**నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్‌లకు ఊరట**

న్యూఢిల్లీ,డిసెంబర్16(ప్రజాజ్యోతి): నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలకు తాత్కాలిక ఊరట లభించింది. ఈ కేసులో వారిరువురితో పాటు మరో ఐదుగురిపై

మిగతా1 2లో..

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## మోడీతో భేటీ అంశాలు బయటకు ఎలా వచ్చాయి?

**ఎవరు లీకు చేసి ఉంటారో తెలుసుకోవాలి**

**పరిస్థితులపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరా**

న్యూఢిల్లీ,డిసెంబర్16(ప్రజాజ్యోతి): తెలంగాణలో బిజెపి నేతలు క్షేత్రస్థాయిలో సరిగా పనిచేయడం లేదని, పార్టీ బలోపేతంపై దృష్టి సారించడం లేదని ఇటీవల

మిగతా 2లో..

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 17 డిసెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 282 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:32 AM , సూర్యాస్తమయం : 05:56 PM. దిన ఆనందాది యోగము : ముద్గర యోగము , ఫలితము: కలహములు , దుష్ట శకునములు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



తర్వాత కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసిన రేవంత్ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. హైదరాబాద్‌కు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ మంజూరు చేయాలని కోరారు. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన 200 ఎకరాల భూమిని ఇప్పటికే గుర్తించినట్లు కేంద్ర మంత్రికి తెలిపారు. వెంటనే తరగతులు ప్రారంభించడానికి ట్రాన్సిట్ క్యాంపస్ కూడా సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి కేంద్రమంత్రికి వివరించారు. ఐఐఎం ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేస్తే అవసరమైన వసతులు కల్పిస్తామని తెలిపారు.

# హైదరాబాద్‌కు ఐఐఎంను ఇవ్వండి

## అవసరమైన 200ఎకరాల భూమి ఇస్తాం

- ట్రాన్సిట్ క్యాంపస్‌లో వెంటనే తరగతులు ప్రారంభం
- ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన అనుమతులు మంజూరు
- జిల్లాలకు అనుగుణంగా 9 కేంద్రీయ విద్యాలయాలు
- 16 జవహర్ నవోదయ విద్యాలయాలను మంజూరు చేయండి
- కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు సీఎం రేవంత్ వినతి



న్యూఢిల్లీ,డిసెంబర్ 16(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఐఐఎంను మంజూరు చేయాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, ఏరో స్పేస్, డిఫెన్స్, లాజిస్టిక్స్, అడ్వాన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో ముందున్న హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సీఎం తెలిపారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో పార్లమెంట్‌లోని ఆయన ఛాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం భేటీ అయ్యారు. దేశంలో 19 రాష్ట్రాల్లో 1 కేంద్ర పాలిత ప్రాంతంలో కలిపి 21 ఐఐఎంలు ఉన్నాయని, తెలంగాణ రాష్ట్రంలోనూ ఐఐఎం ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన 200 ఎకరాల భూమిని

మిగతా 12లో..

### నరేగా రద్దు.. పార్లమెంటు ముందుకు

# కొత్త చట్టం

- వికసిత్ భారత్ రోజ్‌గార్, ఆజీవికా హామీ మిషన్
- బిల్లును ప్రవేశ పెట్టిన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్
- బిల్లుపై భగ్గుమన్న విపక్ష సభ్యులు.పోడియం వద్ద నిరసన
- ప్రభుత్వ తీరును ఏకిపారేసిన కాంగ్రెస్ ఎంపి ప్రియాంక
- గాంధీ పేరు మార్చడంపై మండిపడ్డ శశిథరూర్
- ప్రభుత్వ తీరుకు నిరసనగా విపక్ష సభ్యుల వాకౌట్

న్యూఢిల్లీ,డిసెంబర్ 16(ప్రజాజ్యోతి): మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టం ఎంజీ నరేగా రద్దుపై పార్లమెంటులో తీవ్ర గందరగోళం చెలరేగింది. నరేగా రద్దును నిరసితిస్తూ విపక్ష సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వచ్చి ఆందోళనకు దిగారు. ఇది గాంధీని అవమానించడమేనని అన్నారు. నరేగా స్థానంలో కేంద్రం కొత్త చట్టాన్ని తీసుకొస్తున్న సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించిన 'వికసిత్ భారత్ రోజ్‌గార్, ఆజీవికా హామీ మిషన్ (గ్రామీణ్) (వీబీ-జీ రామ్ జీ) బిల్లు- 2025'ను కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లును ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ మాట్లాడుతూ కేంద్రంపై విమర్శలు గుప్పించారు.

మిగతా 2లో..



### గాంధీ అన్నా.. పేదలన్నా మోడీకి నచ్చదు

- నరేగా రద్దుతో పేదల ఉపాధికి పెద్ద దెబ్బ
- ఉద్యోగాలు ఇవ్వకుండా..
- ఉపాధి కూడా ఎత్తేస్తారా
- కేంద్రం తీరుపై మండిపడ్డ విపక్షనేత రాహుల్
- పార్లమెంట్ వరకు నిరసనలు తెలుపుతామని వెల్లడి
- నరేగా పేరు మార్పుపై నేడు కాంగ్రెస్ దేశవ్యాప్త ఆందోళన

న్యూఢిల్లీ,డిసెంబర్ 16(ప్రజాజ్యోతి): మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని రద్దు చేస్తూ దాని స్థానంలో కేంద్రం కొత్త చట్టాన్ని తీసుకురావడానికి బిల్లు ప్రవేశపెట్టడాన్ని విపక్ష కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శించారు. మహాత్మా గాంధీ ఆదర్శాలను అవమానించమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంటోందని దుయ్యబట్టారు.

మిగతా 2లో..

- బచావత్ ట్రైబ్యునల్ తీర్పుకు విరుద్ధంగా ఏపీ తీరు
- ప్రాజెక్టుపై తదుపరి ముందుకు వెళ్లకుండా అడ్డుకోవాలి
- పోలవరం-నల్లమల సాగర్‌పై సుప్రీంకు ప్రభుత్వం

# గోదావరి జలాలు తరలించే యత్నం




న్యూఢిల్లీ,డిసెంబర్ 16(ప్రజాజ్యోతి): ఏపీ చేపడుతున్న పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టుకు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడో

# కొత్త సర్పంచ్‌లు గ్రామాభివృద్ధిలో దూకాలి

### పారిశుధ్యం, విద్య, వైద్య సేవలపై దృష్టి సారించాలి

### రాజకీయాలకు అతీతంగా ముందుకు నడవాలి

### సర్పంచ్‌లకు సన్మాన సభలో డిప్యూటి సిఎం భట్టి



ఖమ్మం,డిసెంబర్ 16(ప్రజాజ్యోతి): కొత్తగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. గ్రామాల్లో పారిశుధ్యం, విద్య, వైద్య సేవల మెరుగుదలపై సర్పంచులు ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. రాజకీయాలకు అతీతంగా పనిచేస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాల్సిన బాధ్యత సర్పంచులపై ఉందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మధిర నియోజకవర్గంలో ఇటీవల ఎన్నికైన సర్పంచులను భట్టి విక్రమార్క ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

మిగతా 2లో..

## పోలీసులకు చిక్కిన 17మంది మావోలు

### పట్టుబడ్డ వారిలో కీలక నేత చొక్కారావు?

ఆదిలాబాద్,డిసెంబర్16(ప్రజాజ్యోతి): మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే అనేక మంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో మృతిచెందగా.. భారీ సంఖ్యలో మావోలు లొంగిపోయారు. ఇప్పుడు తాజాగా మావోయిస్టు కీలక నేత పోలీసులకు చిక్కినట్లు తెలుస్తోంది. మావోయిస్టు అధినేత చొక్కరావును పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు

మిగతా 12లో..

## కవిత భర్త అనిల్‌పై మాధవరం ఆరోపణలు

**ఐడీపీఎల్ భూములపై విచారణ**

న్యూఢిల్లీ,డిసెంబర్ 16(ప్రజాజ్యోతి): ఐడీపీఎల్ భూముల వ్యవహారంపై ఇటీవల కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పరస్పరం ఆరోపణలు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ నగరంలోని ఐడీపీఎల్ భూములపై విచారణకు ఆదేశించింది. కూకట్‌పల్లిలోని సర్వే నెంబర్ 376లో ఉన్న

మిగతా 12లో..

# నేడు మూడో విడత పంచాయితీ సమరం

## పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

### ఉదయం 7నుంచి 1గంటవరకు పోలింగ్

### మధ్యాహ్నం కౌటింగ్.. వెంటనే ఫలితాల ప్రకటన

### నేటితో పూర్తికానున్న పంచాయితీ ఎన్నికల వ్యవహారం

హైదరాబాద్,డిసెంబర్ 16(ప్రజాజ్యోతి): తెలంగాణలో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. బుధవారం 182 మండలాల్లోని 3,752 గ్రామ పంచాయతీల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. మూడో విడతలో మొత్తం 4,159 సర్పంచి స్థానాలకు నోటిఫికేషన్ విడుదలైంది. ఇందులో 394 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. 3,752 సర్పంచి స్థానాలకు 12,652 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మొత్తం 36,425 వార్డులకుగాను 7,908 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. 28,410 వార్డులకు 75,725 మంది అభ్యర్థులు బరిలోకి దిగారు. 11 సర్పంచి స్థానాలకు నామినేషన్లు దాఖలు కాలేదు. రెండు గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు నిలిపివేశారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కానుంది. మధ్యాహ్నం 1 గంటవరకు పోలింగ్ నిర్వహించి అనంతరం 2 నుంచి కౌంటింగ్ ప్రారంభిస్తారు. ఈ మేరకు ఎన్నికల అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. పోలింగ్ జరిగే గ్రామాల్లో నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయి. ర్యాలీలకు అనుమతి లేదు. ఈ ఎన్నికతో ఇక పంచాయితీ ఎన్నికల తంతు పూర్తవుతుంది. మొత్తం గ్రామాల్లో కొత్త సర్పంచ్‌ల పాలన సాగనుంది.



## జనవరి 3నుంచి టెట్ పరీక్షలు

హైదరాబాద్,డిసెంబర్ 16(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ జనవరి -2026 పరీక్షల షెడ్యూల్‌ను సంబంధిత అధికారులు విడుదల చేశారు. ఈ పరీక్షలు జనవరి 3 నుంచి జనవరి 20 వరకు ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. మొత్తం 9 రోజుల్లో 15 సెషన్లలో ఈ పరీక్షలు జరగనున్నాయి. అభ్యర్థుల సంఖ్య అధికంగా ఉండటంతో ప్రతి రోజూ రెండు

మిగతా 12లో..

## సింగరేణి సీఎండీగా కృష్ణ భాస్కర్

హైదరాబాద్, డిసెంబర్ 16(ప్రజాజ్యోతి): సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఐఏఎస్ అధికారి కృష్ణ భాస్కర్‌ను నియమించారు. ప్రస్తుతం టీజీ జెన్‌కో సీఎండీగా పనిచేస్తూ

మిగతా 12లో..



# సంపాదకీయం

## ఎన్నికల సంస్కరణలపై ఆసక్తిలేని కాంగ్రెస్ ?

కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోవడంతో నానా తంటాలు పడుతోంది. పదేళ్లపాటు యూపిఎ ద్వారా ఓ వెలుగు వెలిగి నానా అరాచకాలకు పాల్పడింది. ఆనాడు పదేళ్లు ఎలా అధికారంలోకి వచ్చిందన్నది చెప్పడం లేదు. కేవలం ఓటు చోరీపైనే అధికారంలోకి వచ్చారా అన్నది ప్రజలకు చెప్పాలి. స్వాతంత్ర్యానం తరం అనేక ఏళ్లపాటు అధికారంలో ఉంది. అప్పుడు మరి ఓటు చోరీ చేశారా అన్నది చెప్పాలి. పార్లమెంటు లో ఓటు చోరీ సందర్భంగా కొన్ని మౌలిక ప్రశ్నలు ఉత్పన్నమయ్యాయి. వాటికి కాంగ్రెస్ పార్టీ, విపక్ష నేత రాహుల్ సమాధానం చెప్పలేక పోయారు. హోంమంత్రి అమిత్ షా అనేక విషయాలను ప్రస్తావించారు. స్వాతంత్ర్యానంతరం ఎవరు ప్రధానిగా ఉండాలని ఓటింగ్ జరిగితే అంతా సర్దార్ పటేల్ పేరు చెప్పారు. కానీ నెహ్రూ మత్రమే ప్రధాని అయ్యారు. ఇందిర హయాంలో అలహాబాద్ హైకోర్టు, ఆమె ఎన్నిక చెల్లదని తీర్పు చెప్పింది. అలాగే ప్రధాన న్యాయమూర్తుల సీనియారిటీని కాదని ఐదో స్థానంలో ఉన్న వ్యక్తిని ప్రధాన జడ్జిగా నియమించారు. ఇలా అనేక అంశాలను అమిత్ షా ప్రస్తావించారు. ఇవన్నీ ఎందుకు చర్చించాలంటే ... కాంగ్రెస్ అధికార కోర్కెతో ఓట్ చోరీ జరిగిందని ఇటీవల రాహుల్ రంకెలు వేస్తున్నారు. ఢిల్లీలో ర్యాలీలు తీసి నానా హంగామా చేశారు. నిజానికి సర్‌పై చర్చలో ప్రధాని అంశాలేవీ చర్చకు రాలేదు. ఎన్నికల సంస్కరణలపై చర్చలో కాంగ్రెస్‌కు పెద్దగా ఆసక్తి లేదు. కేవలం ఓట్ల తొలగింపుపైనే కాంగ్రెస్ మండిపడుతోంది. అయితే పాక్, బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వలసవచ్చిన వారి ఓట్లను తొలగించడం ద్వారా ఎన్నికల సంఘం తన విధిని తాను చేసుకుంటూ పోతోంది. రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘాన్ని తప్పుపట్టడం ద్వారా రాహుల్ రాజ్యాంగ ద్రోహానికి పాల్పడ్డారనే భావించాలి. అలాగే భారత రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్‌లో పేర్కొన్న పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద దాఖలైన ఫిర్యాదులపై చట్టసభల స్పీకర్ ఉత్తర్వులు వెలువరించటానికి కాలవ్యవధిని నిర్దేశిస్తూ సుప్రీంకోర్టు గత తీర్పుల్లో ప్రకటించింది. కోర్టు ధిక్కార ఉత్తర్వుల దాకా వెళ్లిన దాఖలాలూ ఉన్నాయి. అయినా, రాజ్యాంగం ప్రసాదించిన విచక్షణ హక్కును సభాపతి సహేతుకమైన సమయంలో ఉపయోగించట్లేదనేది వాస్తవం. దీనిని ఎక్కడా రాహుల్ ప్రస్తావించలేదు. పార్లమెంట్ చర్చలో ఎక్కడా ఫిరాయింపులపై మాట్లాడలేదు. ఎందుకంటే ఒక రాజకీయ పార్టీ టికెట్‌పై ఎన్నికల్లో గెలిచిన ఒక సభ్యుడు ఎన్నికల తర్వాత అధికార పార్టీలో చేరడం అలవాటు చేసుకున్నారు. దేశవ్యాప్తంగా ఇది జరుగుతోంది. గెలిచిన వారు మరో రాజకీయ పార్టీలో చేరడం అనివార్యతగా మారింది. ఒక రాజకీయ పార్టీ ప్రతినిధిగా ఎన్నుకోబడిన సభ్యుడు ఆ ఓటర్ల తీర్పును కాలరాచి తన ఇష్టానుసారంగా అధికారంలో ఉన్న పార్టీలోకి మారిపోతున్నారు. పార్టీలు మారే ఈ విధానం మొట్టమొదటగా హర్యానాలో 'ఆయారామ్ గయారామ్'గా, ప్రచారంలోకి వచ్చింది. అధికారంలో ఉన్న పార్టీలో ఉంటే నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఎక్కువగా తెచ్చుకునే అవకాశం ఉంటుందని చెప్పడం ద్వారా రాజకీయ పార్టీలు ప్రజలను వంచిస్తున్నాయి. అంటే విపక్షంలో ఉంటే నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోకపోవడం అధికార పార్టీ విధానంగా మారింది. ఇలా పార్టీలు మారడం తెలుగు రాష్ట్రాల్లో చూశాం. తన నియోజక వర్గంలోని ఓటర్ల అభీష్టం మేరకే అధికార పార్టీ కండువా కప్పుకొన్నట్లు చెప్పుకోవడం సాకు మాత్రమే. అక్రమంగా వెనుకేసుకున్న ఆస్తులను సీబీఐ లేదా ఇతర దర్యాప్తు సంస్థల నుంచి కాపాడుకునేందుకు, దర్యాప్తులు జరగకుండా చూసుకునేందుకు చేస్తున్న విన్యాసాలు తప్ప మరేమీ కాదు. ఇది కళ్లకు కనిపిస్తున్న నిజం. కోర్టుల్లో కేసులు నడుస్తున్నాయి. దీనిపై పార్లమెంటులో చర్చించడం రాహుల్‌కు ఇష్టం ఉండదు. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ ఇవన్నీ ప్రోత్సహించింది. ఇలా చర్చిస్తే తమ బండారం ఎక్కడ బయట పడుతుందో అన్న భయం. అందుకే అక్రమంగా ఉన్న ఓట్లను తొలగించడం రాహుల్‌కు నచ్చదు. ఓట్ చోరీ అంటూ ప్రచారం చేసి బీహార్‌లో బొక్కబోర్లా పడ్డారు. కాంగ్రెస్ ఓట్ చోరీకి ఇండియా కూటమితో సంబంధం లేదని కాశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా తాజాగా చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌కు కనువిప్పు కావాలి. ఇండియా కూటమిలో దీనిపై స్పష్టత లేదా ఏకాభిప్రాయం లేదని అర్థం అవుతోంది. 'పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం' అనేది ఒకటి ఉన్నదని, దానికి కట్టుబడి ఉండాలనే నియమం చాలామంది చట్టసభ సభ్యుల్లో కనపడదు. ప్రతిపక్షం నుంచి అధికార పార్టీలో చేరిన సభ్యుల సభ్యత్వం రద్దు ఫిర్యాదులు ఎంతకాలానికి పరిష్కారమవుతాయో చెప్పలేని పరిస్థితి నెలకొన్నది. ఐదేండ్ల సభ కాలపరిమితి కూడా ముగిసిపోతోంది. కోర్టుల్లో కూడా కేసులు తేలడం లేదు. తెలంగాణలో వేములవాడ ఎమ్మెల్యేగా ఉన్న చెన్నమనేని రమేశ్ పౌరసత్వ వివాదం దాదాపు ఓ దశాబ్ద కాలం నడిచింది. ఆయన భారత పౌరుడు కాదా అన్నది కూడా తేల్చలేని పరిస్థితి ఏళ్లు పడితే ఎలా. ఇవన్నీ కూడా ఎన్నికల సంస్కరణలో చర్చించాల్సిన అంశాలే. ఎన్నికల అంశాలన్నింటిని చర్చించి పారదర్శక విధానాలు అవలంబించాలి. అప్పుడే మన ఎన్నికల వ్యవస్థ పటిష్టంగా ఉంటుంది. అది చేయకుండా కేవలం ఓట్ చోరీ అంటూ అక్రమ వలసదారులకు అండగా దేశంలో స్థానం కల్పించడం దేశద్రోహమే అవుతుంది. అందువల్ల సమగ్ర ఎన్నికల సంస్కరణలపై చర్చ జరగాలి. తద్వారా రాహుల్ మంచి ఇమేజ్ సంపాదించుకోవచ్చు. అందుకు కాంగ్రెస్ పూనుకుంటే బాగుండేది. కానీ ఎన్నికల సంస్కరణలకు ఎవరు కూడా సిద్ధంగా లేరని అర్థం అవుతోంది. అందుకే చర్చ అసమగ్రంగానే సాగింది.

# నరేగా రద్దు.. పార్లమెంటు ముందుకు
# కొత్త చట్టం



మొదటిపేజీ తరువాయి..

ఇది ఎంజీ నరేగా చట్టాన్ని బలహీనపర్చడమేనని దుయ్యబట్టారు. ప్రభుత్వ పథకాల పేర్లను మార్చడం అనేది చాలా ఖర్చుతో కూడుకున్న పని. అయినా కేంద్రం మారుస్తూనే ఉంది. పథకాల పేర్లను మార్చడం అంటే మోదీ ప్రభుత్వానికి ఎందుకంత ఇష్టమో అర్థం కావట్లేదని అన్నారు. ఎంజీ నరేగా చట్టం పేద ప్రజలకు 100 రోజుల ఉపాధి హామీ కల్పిస్తోంది. ఈ కొత్త బిల్లుతో ప్రస్తుత చట్టాన్ని బలహీనపర్చే ప్రయత్నం చేస్తున్నారు. ఈ బిల్లులో ఒకటో, రెండో కొత్త విషయాలు చేర్చారు. పని దినాలను పెంచారు. అంతేగానీ.. వేతనాన్ని పెంచారా అని ప్రియాంక ప్రశ్నించారు. గతంలో గ్రామ పంచాయతీలు ఈ పథకం కింద పని చేయించేవి. ఇప్పుడు కొత్త బిల్లుతో పంచాయతీలకు ఆ హక్కును దూరం చేస్తున్నారు. ఇక, ఈ బిల్లుతో ఉపాధి హామీ పథకంపై కేంద్రం నియంత్రణను పెంచి, నిధులను తగ్గించే ప్రయత్నం చేస్తున్నారు. ఎవరి ఇష్టానుసారం గానో బిల్లులను ఆమోదించుకుంటామంటే కుదరదు. ఈ బిల్లును తక్షణమే కేంద్రం ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక అన్నారు. ప్రియాంక మాట్లాడుతుండగా.. ట్రెజరీ బెంచ్‌లో కొందరు 'ఫ్యామిలీ' అంటూ వ్యాఖ్యలు చేశారు. దీనికి ఆమె స్పందిస్తూ.. మహాత్మా గాంధీ మా కుటుంబానికి చెందిన వ్యక్తి కాదు కానీ, మా కుటుంబసభ్యుడితో సమానం. గాంధీజీని యావత్ దేశం అలాగే భావిస్తోందని కౌంటర్ ఇచ్చారు. అనంతరం టీఎంసీ ఎంపీ సౌగతా రాయ్ మాట్లాడుతూ రాముడి పేరుతో కేంద్రం దోపిడీకి పాల్పడుతోందని దుయ్యబట్టారు. ఉద్దేశపూర్వకంగా గాంధీ పేరును తొలగించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అయితే, విపక్షాల ఆరోపణలను కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తిప్పికొట్టారు. మహాత్మాగాంధీ అంటే తమకు ఎంతో గౌరవమని, ఆయన సిద్ధాంతాలను తమ ప్రభుత్వం పాటిస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం గత ప్రభుత్వాల కంటే మోదీ సర్కారు ఎంతో కృషి చేసిందని తెలిపారు. పేదల సంక్షేమం, ఉపాధి పెంపు కోసమే ఈ బిల్లును తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ బిల్లుపై లోక్‌సభలో గందరగోళ వాతావరణం నెలకొంది. కేంద్రం తీరును నిరసిస్తూ విపక్షాలు వెల్‌లోకి దూసుకెళ్లి ఆందోళన చేపట్టాయి. అనంతరం గాంధీజీ ప్లకార్డులు ప్రదర్శిస్తూ సభ నుంచి వాకౌట్ చేశాయి. అంతకుముందు కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ కూడా ఈ బిల్లును వ్యతిరేకించారు. ఈ పథకానికి గాంధీ పేరును తొలగించడం అనైతికమని అన్నారు. అంతేగాక, రాముడి పేరును అపవిత్రం చేయొద్దంటూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

సోమవారం కూడా థరూర్ ఈ పేరు మార్పుపై ఎక్స్ వేదికగా స్పందించారు. ఎంజీనరేగా పేరు మార్చి.. కేంద్రం కొత్తగా జీ రామ్ జీ బిల్లు తీసుకురావడంపై జరుగుతున్న వివాదం దురదృష్టకరం. గ్రామ స్వరాజ్ సిద్ధాంతాలు, రామరాజ్య ఆదర్శాలు ఎన్నటికీ ఒకదానితో ఒకటి పోటీపడేవి కాదు. గాంధీజీ దృక్పథానికి అవి రెండు మూల స్తంభాల్లాంటివి. ఇప్పుడు పథకానికి పేరు మార్చడం అంటే ఆయన ఆదర్శాలను విస్మరించినట్లే. ఆయన వారసత్వాన్ని అగౌరపర్చే ప్రయత్నం చేయొద్దని థరూర్ అన్నారు. శశిథరూర్ గత కొంతకాలంగా కాంగ్రెస్ తో విభేదిస్తూ మోదీ ప్రభుత్వంపై బహిరంగంగానే ప్రశంసలు కురిపిస్తోన్న సంగతి తెలిసిందే. దీంతో సొంత పార్టీ నేతల ఆగ్రహానికి గురవుతున్నారు. ఈ క్రమంలోనే తాజాగా బిల్లు విషయంలో కాంగ్రెస్‌కు మద్దతుగా మాట్లాడటం ప్రాధాన్యం సంతరించుకుంది.

## గాంధీ అన్నా.. పేదలన్నా మోడీకి నచ్చదు

మొదటిపేజీ తరువాయి..

ఉద్యోగాలు ఇవ్వకుండా యువత భవిష్యత్తును నాశనం చేసిన మోదీ ప్రభుత్వం..ఇప్పుడు గ్రామీణ ప్రజలకు కూడా ఉపాధి లేకుండా చేస్తోందని మండిపడ్డారు. ఈ ప్రజా వ్యతిరేక బిల్లుకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు ర్యాలీగా పార్లమెంటు వరకు వెళ్లి తమ నిరసనను తెలియజేస్తాయన్నారు. మహాత్మా గాంధీ ఆలోచనలు, పేదల హక్కులపై ప్రధాని మోదీకి ముందు నుంచి తీవ్రమైన అయిష్టత ఉంది. గ్రామ స్వరాజ్యాన్ని తీసుకురావాలనే గాంధీ ఆలోచనకు ఎంజీ నరేగా ఓ సజీవ స్వరూపం. ఎన్నో ఏళ్లుగా ఇది లక్షలాది మంది గ్రామీణ ప్రజలకు జీవనాడిగా ఉంది. కొవిడ్ సమయంలో కూడా ఈ పథకం పేదలకు ఆర్థిక భద్రతను ఇచ్చింది. కాంగ్రెస్ తీసుకువచ్చిన ఎంజీ నరేగా ప్రధాని మోదీని ఎప్పుడూ కలవరపెడుతూనే ఉంది. కాబట్టి దీనిని బలహీనపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం పదేళ్లుగా ప్రయత్నిస్తోంది. అందులో భాగంగానే దీనిని పూర్తిగా తుడిచిపెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారని రాహుల్ సోషల్ మీడియాలో రాసుకొచ్చారు. ప్రస్తుతం ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్రం కొత్త బిల్లును తీసుకురావాలని యోచిస్తున్న సమయంలో, కేంద్ర ప్రభుత్వంపై ప్రతిపక్ష ఎంపీ రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇది మహాత్మాగాంధీ ఆదర్శాలకు అవమానమని అన్నారు. గ్రామీణ కుటుంబాలకు ప్రతీ ఏడాది 100 రోజుల వేతన ఉపాధికి చట్టపరమైన హామీని అందించే పథకాన్ని రద్దు చేయాలని మోడీ సర్కార్ యోచిస్తోందని మండిపడ్డారు. కేంద్రం కొత్తగా రోజ్‌గార్ మరియు అజీవిక మిషన్ బిల్లు, 2025ను తీసుకురావడంపై ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ప్రధాని మోడీకి రెండు విషయాలు నచ్చవని, మహాత్మాగాంధీ ఆలోచనలు, పేదల హక్కులు నచ్చవని ఎక్స్‌లో ఆరోపించారు. కేంద్రం తీసుకురాబోతున్న కొత్త బిల్లుకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు రోడ్ల నుంచి పార్లమెంట్ వరకు నిరసన తెలుపుతాయని ఆయన అన్నారు. కొత్త బిల్లు మహాత్మా గాంధీ ఆదర్శాలకు అవమానమని, నిరుద్యోగం ద్వారా భారత దేశ యువత భవిష్యత్తును నావనం చేసిన తర్వాత, మోడీ ప్రభుత్వం ఇప్పుడు గ్రామీన పేదల జీవనోపాధిని లక్ష్యంగా చేసుకున్నారని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం 2005లో తీసుకువచ్చింది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరు మార్పునకు వ్యతిరేకంగా డిసెంబర్ 17న దేశవ్యాప్త ఆందోళనలకు కాంగ్రెస్ పిలుపునిచ్చింది. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లు హక్కుల ఆధారిత సంక్షేమాన్ని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తున్నాయని, దానిని కేంద్రం నుండి నియంత్రించే దాతృత్వ సంస్థతో భర్తీ చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని కాంగ్రెస్ ఆరోపించింది. గాంధీజీ వారసత్వంపైన, కార్మికులు, వారి హక్కులైనా బిజెపి కుట్రపూరితంగా దాడి చేస్తోంది. మహాత్మాగాంధీ పేరును, ఆయన విలువలను తుడిచేయడానికి బిజెపి చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా డిసెంబర్ 17న జిల్లా ప్రధాన కార్యాలయాల్లో గాంధీజీ చిత్రపటాలతో ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ మంగళవారం ఎక్స్‌లో పోస్టు చేసింది.

## ఎలాన్ మస్క్ సరికొత్త రికార్డు

### 600 బిలియన్ డాలర్ల క్లబ్‌లోకి చేరిక

న్యూయార్క్,డిసెంబర్16(ప్రజాజ్యోతి): అమెరికన్ టైకూన్, ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ సరికొత్త రికార్డును నెలకొల్పారు. వ్యక్తిగత సందప పరంగా మస్క్ ఏకంగా 600 బిలియన్ డాలర్ల క్లబ్‌లోకి చేరారు . తద్వారా ప్రపంచంలోనే తొలిసారి ఈ రికార్డు నెలకొల్పిన వ్యక్తిగా మస్క్ చరిత్ర సృష్టించారు. మస్క్ స్థాపించిన అంతరిక్ష సంస్థ స్పేస్‌ఎక్స్ విలువ 800 బిలియన్ డాలర్లకు చేరుకుని, ఐపీఓగా వచ్చే అవకాశం ఉందనే వార్తల నేపథ్యంలో ఆయన సంపద ఈ స్థాయికి పెరగడం విశేషం. వచ్చే ఏడాది స్పేస్‌ఎక్స్ పబ్లిక్‌లోకి వెళ్లడానికి సిద్ధమవుతోందని రాయిటర్స్ వార్తాసంస్థ గత వారం నివేదించిన విషయం తెలిసిందే. స్పేస్‌ఎక్స్‌లో మస్క్‌కు దాదాపు 42శాతం వాటా ఉంది. ఈ సంస్థ వాల్యూ పెరగడంతో మస్క్ సంపద కూడా వృద్ధి చెందింది. ఒక్క రోజులోనే 168 బిలియన్ డాలర్లు పెరిగి సోమవారం మధ్యాహ్నం సమయానికి మస్క్ నికర సంపద దాదాపు 677 బిలియన్ డాలర్లకు చేరినట్లు ఫోర్బ్స్ వెల్లడించింది. ఇక ఈ ఏడాది అక్టోబరులో మస్క్ నికర సంపద 500 బిలియన్ డాలర్లు దాటిన సంగతి తెలిసిందే. 2022లో మస్క్ సంపద 200 బిలియన్ డాలర్ల కంటే దిగవుకు పడిపోయింది. ఆ తర్వాత మస్క్ సంపద పెరుగుతూ వస్తోంది. ఈ మూడేళ్లలోనే మస్క్ సంపద 600 బిలియన్ డాలర్లు దాటడం విశేషం. ఇప్పటివరకు ప్రపంచంలో ఏ కుబేరుడు ఈ స్థాయిలో సంపదను ఆర్జించలేదు. మరోవైపు కార్పొరేట్ చరిత్రలోనే అత్యధిక జీతం అందుకుంటున్న సీఈవోగా మస్క్ రికార్డు క్రియేట్ చేశారు. జీతం కింద మస్క్‌కు ట్రిలియన్ డాలర్లు ఇచ్చేందుకు టెస్లా కంపెనీ షేర్‌హోల్డర్లు ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. టెక్సాస్‌లోని ఆస్టిన్‌లో గత నెల జరిగిన టెస్లా వార్షిక సర్వసభ్య సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. దీంతో పే ప్యాకేజీలో కొత్త రికార్డు క్రియేట్ అయ్యింది. మస్క్‌కు ట్రిలియన్ డాలర్ల పే ప్యాకేజీ అందాలంటే ఆయన ముందు కొన్ని టా÷-గ్గ÷ట్లను పూర్తి చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం టెస్లా మార్కెట్ విలువ 1.4 ట్రిలియన్ల డాలర్లుగా ఉన్నది. అయితే ఆ మార్కెట్ విలువను ఆయన 8.5 ట్రిలియన్ డాలర్లకు చేర్చాల్సి ఉంటుంది. స్వీయ డ్రైవింగ్ చేస్తున్న లక్షల సంఖ్యలో రోబోట్యాక్సీ వాహనాలను ఆయన కమర్షియల్ ఆపరేషన్‌లోకి తీసుకురావాల్సి ఉంటుంది. ఒకవేళ అన్నీ అనుకుట్లే సాగితే, ప్రపంచ కుబేరుడు మస్క్ ప్రపంచంలోనే తొట్టతొలి ట్రిలియనీర్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

# గోదావరి జలాలు తరలించే యత్నం

మొదటిపేజీ తరువాయి..

నిర్ణయించుంది. ఈ క్రమంలో ప్రాజెక్టుకు సంబంధించిన ఆధారాలను సిద్ధం చేసుకుంది. ఇంతకు ముందు పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు ఏపీ ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టు రూపొందించి కేంద్ర జలశక్తిశాఖకు పంపించింది. దీనిపై కృష్ణా, గోదావరి బోర్డులు, పోలవరం ప్రాజెక్టు అథారిటీ అభ్యంతరం తెలిపాయి. అలాగే పలు గోదావరి పరీవాహక రాష్ట్రాలు కూడా అనేక సందేహాలను లేవనెత్తాయి. ఈ పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై కేంద్ర జలశక్తి మంత్రిని, సీడబ్ల్యూసీని కూడా కలిసి తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం తెలిపింది. మరోవైపు ఏపీ ఈ లింక్ ప్రాజెక్టు డీపీఆర్‌కు టెండర్లు పిలిచిన విషయం విదితమే. చివరికి ఈ లింక్ టెండర్లను ఏపీ ప్రభుత్వం రద్దు చేసింది. పీబీ లింక్ ప్రాజెక్టులో మార్పు చేసి బనకచర్ల బదులు నల్లమలసాగర్‌కు నీటిని



తరలించేందుకు కొత్త లింక్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెరపైకి తీసుకొచ్చింది. ఈ లింక్‌లో భాగంగా గోదావరిపై నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు నుంచి 200 టీఎంసీలను బొల్లాపల్లి రిజర్వాయర్ ద్వారా నల్లమల సాగర్‌కు తరలించనుంది. తెలంగాణ నీటిపారుదల శాఖ ఇంజినీర్లు ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం, ట్రైబ్యునల్ అవార్డులు ఇతర నిబంధనలన్నింటినీ ఉల్లంఘిస్తూ, తెలంగాణ అభ్యంతరాలను ఖాతరు చేయకుండా ఏపీ ఈ లింక్ ప్రాజెక్టు చేపడుతోందని అని ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టును ఆశ్రయించడం మినహా మరేదారీ లేదని పేర్కొన్నారు. ఈ క్రమంలో సుప్రీంకోర్టులో కేసు దాఖలు, ఆధారాలు తదితర పరిణామాలపై శనివారం దిల్లీలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి న్యాయనిపుణులు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో భేటీ అయ్యారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించనున్న అభిషేక్ సింఘ్వీతో సమావేశమయ్యారు. ఇప్పుడు సుప్రీంకోర్టులో పోలవరం-నల్లమలసాగర్ ప్రాజెక్టుపై తెలంగాణ పిటిషన్ దాఖలు చేసింది.పోలవరం - నల్లమలసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి రూ.58 వేల కోట్లు ఖర్చు అవుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమికంగా అంచనా వేసింది. మొదట్లో భావించిన మూడు సెగ్మెంట్లలోనే పనులు చేయనున్నారు. మూడో సెగ్మెంట్‌లో గతంలో అనుకున్నట్లు బొల్లాపల్లి జలాశయం నుంచి బనకచర్ల వరకు కాకుండా బొల్లాపల్లి నుంచి నల్లమలసాగర్ జలాశయం వరకే అది పరిమితం కానుంది. ఇందుకు రూ.9 వేల కోట్లు ఖర్చు అవుతాయని లెక్క. మొదటి, రెండు సెగ్మెంట్లలో ఎలాంటి మార్పు లేదు. తొలి సెగ్మెంట్‌కు (పోలవరం-ప్రకాశం బ్యారేజి) రూ.13 వేల కోట్లు ఖర్చు, రెండో సెగ్మెంట్‌కు (ప్రకాశం బ్యారేజి-బొల్లాపల్లి)లో బొల్లాపల్లి రిజర్వాయర్ నిర్మించి అక్కడికి పోలవరం నీటిని తరలిస్తారు. దీనికి రూ.36 వేల కోట్లు ఖర్చు అవుతుందని ప్రాథమికంగా అంచనా వేశారు. అయితే ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఈ ప్రాజెక్టుపై ఆశ్రయించడంపై ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయో తెలియాలి. బొల్లాపల్లి జలాశయానికి నీళ్లు తీసుకెళ్లి అక్కడి నుంచి వెలిగొండ ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న నల్లమలసాగర్ జలాశయానికి గోదావరి నీళ్లు తరలించాలనేది కొత్త ప్రణాళిక. అవసరమైతే ఈ జలాలను సోమశిలకూ మళ్లిస్తారు. ఈ ప్రాజెక్టును ఏపీ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. మరి సుప్రీంకోర్టులో ఎలాంటి తీర్పు వస్తుందో వేచి చూడాల్సిందే.

## సిడ్నీ దాడి ఉగ్రవాది సాజిత్‌కు భారత పాస్‌పోర్టు

### అతను హైదరాబాద్ వాసిగా పేర్కొన్న పోలీసులు
### స్టూడెంట్ వీసాపై వెళ్లి ఆస్ట్రేలియాలోనే నివాసం

హైదరాబాద్,డిసెంబర్ 16(ప్రజాజ్యోతి): ఆస్ట్రేలియాలోని సిడ్నీలో ఇటీవల చోటుచేసుకున్న ఉగ్రదాడి ఘటనకు సంబంధించి కీలక విషయం వెలుగులోకి వచ్చింది. బోండీ బీచ్‌లో కాల్పులు జరిపిన నిందితుల్లో ఒకడైన సాజిద్ అక్రమ్ (50) వద్ద భారత పాస్‌పోర్ట్ ఉన్నట్లు ఆస్ట్రేలియా అధికారులు గుర్తించారు. అతడు హైదరాబాద్ నుంచి పాస్‌పోర్టు పొందినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే తెలంగాణ డీజీపీ కార్యాలయం దీనిపై ప్రకటన విడుదల చేసింది. సాజిద్ అక్రమ్ హైదరాబాద్ వ్యక్తి అని వెల్లడించింది. ఇక్కడే బీకామ్ చదివిన సాజిద్ 27 ఏళ్ల క్రితం 1998లో విద్యార్థి వీసాపై ఆస్ట్రేలియా వెళ్లాడు. యూరోపియన్ యువతి వెనెరా గ్రోసోను వివాహం చేసుకున్నాడు. వీరికి ఒక కుమారుడు నవీద్ అక్రమ్, కుమార్తె. వీరిద్దరూ ఆస్ట్రేలియా పౌరులే. సాజిద్ అక్రమ్ ఇప్పటికీ భారత పాస్‌పోర్టునే వినియోగిస్తున్నాడు. అయితే, హైదరాబాద్‌లో అతడికి అతి తక్కువ సంబంధాలు ఉన్నాయని, ఆస్ట్రేలియాకు వలస వెళ్లాక సాజిద్ ఆరుసార్లు భారత్‌కు వచ్చాడని తెలిపింది. కుటుంబ, ఆస్తులకు సంబంధించిన వ్యవహారాల కోసమే ఇక్కడకు వచ్చాడు. హైదరాబాద్‌లో ఉన్నప్పుడు అతడికి ఎలాంటి నేర చరిత్ర లేదు. ఉగ్రవాదులతో సాజిద్‌కు సంబంధాలపై తమకేమీ తెలియదని హైదరాబాద్‌లోని కుటుంబసభ్యులు తెలిపారని తెలంగాణ డీజీపీ కార్యాలయం తమ ప్రకటనలో వెల్లడించింది. సిడ్నీలోని బోండీ బీచ్‌లోఆదివారం యూదులు 'హనుక్కా ఉత్సవం చేసుకుంటుండగా ఈ ఉగ్రదాడి జరిగిన సంగతి తెలిసిందే. సాజిద్ అక్రమ్, అతడి కుమారుడు 24 ఏళ్ల నవీద్ అక్రమ్.. విచక్షణా రహితంగా కాల్పులకు తెగబడ్డారు. సమాచారమందుకున్న పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని ఎదురుకాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో సాజిద్ హతమవ్వగా.. నవీద్‌ను పోలీసులు అరెస్టు చేశారు. వీరికి ఉగ్రవాద సంస్థ ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియా(ఐసిస్)తో సంబంధాలున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో 15 మంది ప్రాణాలు కోల్పోయారు.ఆస్ట్రేలియాలోని సిడ్నీ బాండి బీచ్‌లో డిసెంబర్ 14న జరిగిన ఉగ్రదాడిలో 15 మంది మరణించగా, 40 మందికి పైగా గాయపడ్డారు. యూదుల హనుక్కా వేడుకలను లక్ష్యంగా చేసుకుని తండ్రీకొడుకులు సాజిద్ అక్రమ్ (50), నవీద్ అక్రమ్ (24) కాల్పులు జరిపారు. దాడికి ముందు నవంబర్‌లో తండ్రీకొడుకులు ఫిలిప్పీన్స్‌కు వెళ్లి వచ్చారు. అక్కడ ఐఎస్ఐఎస్-సంబంధిత ప్రాంతాల్లో శిక్షణ తీసుకున్నారనే అనుమానాలు ఉన్నాయి. వారి వాహనంలో ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోసివ్ డివైస్‌లు, హోమ్‌మేడ్ ఐఎస్ఐఎస్ జెండాలు లభ్యమయ్యాయి. దాడి ఐఎస్ఐఎస్ భావజాలం ప్రేరేపితమని ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ ప్రకటించారు. ఈ ఘటనపై భారత నిఘా సంస్థలు సాజిద్ కుటుంబ సభ్యుల వివరాలు సేకరిస్తున్నాయి. విషయం తెలిసిన హైదరాబాద్‌లోని అతడి బంధువులు షాక్‌కు గురయ్యారు. దర్యాప్తు కొనసాగుతోంది. అయితే, తండ్రి చనిపోయిన సమయంలో భారతదేశానికి సాజిద్ రాలేదని పోలీసులు చెప్తున్నారు.సాజిద్ అక్రమ్ ఐఎస్ఐఎస్ ఉగ్రవాద సంస్థతో సంబంధాలు కలిగి ఉన్నట్లు కుటుంబ సభ్యులకు తెలియదని పోలీసులు అంటున్నారు. సాజిద్ అక్రమ్, అతని కుమారుడు నవీద్ ఉగ్రవాదం వైపు వెళ్ళడానికి స్థానిక ప్రభావం లేదని గుర్తించారు. 1998 సమయంలో సాజిద్ అక్రమ్ పై భారతదేశంలో ఎటువంటి కేసులు లేవని పోలీసులు అంటున్నారు.



## ఈడి చార్జిషీట్ పరిగణనలోకి రాదు

మొదటిపేజీ తరువాయి..

ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) దాఖలు చేసిన చార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకునేందుకు ఢిల్లీ కోర్టు మంగళవారం నిరాకరించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం లేదా పిఎంఎల్ఎ కింద ఇడి దాఖలు చేసిన ఫిర్యాదును ఎఫ్ఐఆర్ లేకుండా సమర్థించలేమని రోస్ అవెన్యూ కోర్టు పేర్కొంది. ఈ కేసులో ఢిల్లీ పోలీసుల ఆర్థిక నేరాల విభాగం ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు చేసిందని, దీంతో ఇడి చార్జిషీటుపై ముందస్తుగా స్పందించలేమని తెలిపింది. ÷శనల్ హెరాల్డ్ మాతృసంస్థ అయిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్‌ను మోసపూరితంగా స్వాధీనం చేసుకోవడానికి కుట్రపన్నారని ఆరోపిస్తూ సోనియా, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ విదేశీ విభాగం చీఫ్ శామ్ పిట్రోడా సహా ఐదుగురిపై ఆర్థిక నేరాల విభాగం (ఇఒడబ్ల్యు) గత నెలలో నివేదికను దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఇడి అందించిన సమాచారం ఆధారంగా ఇఒడబ్ల్యు ఈ నివేదికను సమర్పించింది.

## మోడీతో భేటీ అంశాలు బయటకు ఎలా వచ్చాయి?

మొదటిపేజీ తరువాయి..

ప్రధాని మోడీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్రమోదీతో ఇటీవల తెలంగాణ బీజేపీ నేతలు సమావేశం అయిన విషయం తెలిసిందే. ఈ సమావేశం లో నేతలకు పలు కీలక అంశాలపై ప్రధాని మోదీ దిశానిర్దేశం చేశారు. అయితే ఈ భేటీలో ప్రస్తావించిన విషయాలు బయటకు వచ్చాయి. ఈ విషయంపై ఢిల్లీలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీతో తెలంగాణ బీజేపీ ఎంపీల సమావేశంపై వచ్చిన లీకులపై కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీతో చర్చించిన విషయాలు బయటకు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఎవరో కావాలనే ఈ విషయాలను లీకు



చేశారని ÷ర్ అయ్యారు. ఈ సమావేశంలో ప్రస్తావించిన అంశాలను బయటకు చెప్పొద్దని మోదీ చెప్పారని గుర్తుచేశారు కిషన్‌రెడ్డి. కానీ మీటింగ్‌లో జరిగిన విషయాలను బయటకు ఎవరు ఎందుకు చెప్పారని మండిపడ్డారు. వారెవరో చెబితే వారిపైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రధాని మోదీ మీటింగ్‌లో సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలని మాత్రమే చెప్పారని పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీని మరింతగా బలోపేతం చేయాలని మోదీ కోరారని అన్నారు. దక్షిణాది నుంచి ఇప్పటివరకు ఇద్దరు ఉపరాష్ట్రపతులు అయ్యారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ పై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. ప్రధాని మోదీపై రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలు సరికాదని అన్నారు. ఆయన అనైతికంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ స్థాయిని తగ్గించేలా రాహుల్ వ్యాఖ్యలు ఉన్నాయని మండిపడ్డారు. రాహుల్‌గాంధీ విపక్ష నేతగా ఉండటం దురదృష్టకరమని కిషన్‌రెడ్డి విమర్శించారు.

**CHANGE OF NAME**

I, **SYEDA SHAFEENA FATHIMA** daughter of **TAUFEEQUE AHMED (Father)** and **NAJEEBUNNISA (Mother)** born on **12-02-2000 (OLD NAME)** residence of H.no. 9-425/1, Teachers Colony, Adilabad-504001, Telangana. Presently holding passport No. U9807148 issued on 03-05-2021 hereby changing my parents name's and in future they will be known as **SYED TAUFEEQ AHMED (Father)** and **SYEDA NAJEEBUNNISA (Mother) (NEW NAME)** for the sake of my passport to be corrected accordingly.

**DECLARANT.**
**SYEDA SHAFEENA FATHIMA**
**D/O SYED TAUFEEQ AHMED**
**Place: Adilabad**
**Date: 17-12-2025**

**హెచ్చరిక ప్రకటన**

ఇందుమూలముగా సాధారణ ప్రజల దృష్టికి తీసుకువచ్చేది ఏమనగా, యూరేకా ఫోర్బ్స్ లిమిటెడ్ అనే సంస్థ, [illegible] B1/B2, 701, 7వ అంతస్తు, మారథాన్ ఇన్నోవా, గణపత్‌రావు కదమ్ మార్గ్ సమీపంలో, లోయర్ పరేల్ (వెస్ట్), ముంబయి, మహారాష్ట్ర 400013, [illegible]

యూరేకా ఫోర్బ్స్, యూరేకా ఫోర్బ్స్

EUREKA FORBES మరియు EUREKA FORBES Friends For Life

[illegible]

యూరేకా ఫోర్బ్స్ లిమిటెడ్
B1/B2, 701, 7వ అంతస్తు, మారథాన్ ఇన్నోవా, గణపత్‌రావు కదమ్ మార్గ్ సమీపంలో, లోయర్ పరేల్ (వెస్ట్), ముంబయి, మహారాష్ట్ర 400013
ఈ-మెయిల్: compliance@eurekaforbes.com

## సింగరేణి సిఎండి ఎన్.బలరాం బదిలీ ...

నూతన సింగరేణి ఇంచార్జ్ సిఎండిగా ట్రాన్స్కో సిఎండి కృష్ణభాస్కర్ ఐఎఎస్



**మంచిర్యాల, 16, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** సింగరేణి సిఎండి ఎన్.బలరాం బదిలీ అయ్యారు .సింగరేణి ఇంచార్జ్ నూతన సిఎండిగా 2012 బ్యాచ్ కు చెందిన ట్రాన్స్కో సిఎండి కృష్ణభాస్కర్ ఐఎఎస్ ను నియమితులయ్యారు . త్వరలో సింగరేణి ఇంచార్జ్ సిఎండిగా బాధ్యతలు చేపట్టనున్నారు . గత కొన్ని రోజులుగా సింగరేణి సిఎండి ఎన్.బలరాం బదిలీ వార్తలు చక్కర్లు కొడుతూనే ఉన్నాయి .చివరికి ఆ వార్తలు నిజం అయ్యాయి.ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ శుభాకాంక్షలు ......కాగా సింగరేణి ఇంచార్జ్ సిఎండి గా ఎంపికైన ట్రాన్స్కో సిఎండి కృష్ణభాస్కర్ ఐఎఎస్‌కు తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి సంస్థ అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి, సంస్థ ప్రతిష్ఠ మరింత పెరిగేలా మీ నాయకత్వం దోహదపడాలని ఆకాంక్షిస్తున్నామని బి. జనక్ ప్రసాద్ తెలిపారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలకు వైద్య శాఖ పూర్తి సన్నద్ధత

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ఎస్.అనిత





**మంచిర్యాలరూరల్, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లాలో తుది దశలో నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో వైద్య శాఖ పూర్తి స్థాయిలో సన్నద్ధమవుతోంది.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ఎస్.అనిత, ఎన్నికల విధుల్లో భాగంగా రేపు నిర్వహించనున్న వైద్య శిబిరాలకు సంబంధించి కీలక ఆదేశాలు జారీ చేశారు.గ్రామపంచాయతీ ఎన్నికల విధుల్లో కేటాయించబడిన పోలింగ్ స్టేషన్ల వద్ద వైద్యులు, వైద్య సిబ్బంది తప్పనిసరిగా ఉదయం 6 గంటలకే హాజరు కావాలని, ఫస్ట్ ఎయిడ్ కిట్లతో సిద్ధంగా ఉండాలని ఆమె ఆదేశించారు. ఎన్నికల కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉన్న నేపథ్యంలో వైద్యులు, సిబ్బంది స్థానిక నాయకులు,ప్రజాప్రతినిధులు లేదా పరిచయ వ్యక్తులతో మాట్లాడరాదని స్పష్టంగా సూచించారు.నేడు భీమారం, జైపూర్ మండలాల్లోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను డా.ఎస్.అనిత స్వయంగా సందర్శించి,ఏర్పాట్లను పరిశీలించి తగిన సూచనలు,ఆదేశాలు జారీ చేశారు. వైద్యులు మరియు సిబ్బంది విధి నిర్వహణలో యూనిఫాం ధరించి ఉండాలని, మొబైల్ ఫోన్లు తీసుకువెళ్లరాదని ఆమె ఆదేశించారు.అదేవిధంగా అత్యవసర పరిస్థితుల కోసం 108 అంబులెన్స్ సేవలు, ఆర్‌పీఎస్‌కే (ఆర్బిఎస్కె)టీముల సహకారం తీసుకోవాలని సూచించారు.వైద్య శిబిరాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు.గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి మండలాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ పాయింట్లను డా.అప్పల ప్రసాద్, ప్రోగ్రాం ఆఫీసర్,చెన్నూరు మండలంలో సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు.ఈ కార్యక్రమంలో వైద్యులు డా. వంశీకృష్ణ,డా.ముస్తాఫా తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరంలకు వైద్య సిబ్బంది ఫస్ట్ ఎయిడ్ కిట్టులతో అందుబాటులో ఉండాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్.అనిత



**మంచిర్యాల, 16, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా బుధవారం నిర్వహిస్తున్న వైద్య శిబిరంలకు వైద్య సిబ్బందిని ఫస్ట్ ఎయిడ్ కిట్టులతో అందుబాటులో ఉండాలని ఆదేశించినారు అదేవిధంగా మంగళవారం భీమారం, జైపూర్ మండలాల్లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను సందర్శించి తగు సూచనలు, ఆదేశాలను జారీ చేశారు . వైద్యులు, వైద్య సిబ్బంది గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా కేటాయించిన పోలింగ్ స్టేషన్లలో ఉదయం 6 గంటలకు ఉండాలని, అదేవిధంగా యూనిఫాంతో ఉండాలని, మొబైల్ ఫోన్లు తీసుకువెళ్లరాదని ఆదేశించారు . కోడ్ ఆఫ్ కండక్ట్ ఉన్నందున స్థానిక నాయకులతో గానీ, తెలిసిన వారితో గాని, ప్రజాప్రతినిధులతో గాని, మాట్లాడరాదని అదేవిధంగా వైద్య శిబిరంలో అందుబాటులో ఉండాలని 108 అంబులెన్స్, ఆర్పిఎస్కే టీముల సహకారం తీసుకోవాలన్నారు. ఈరోజు, రేపు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు మండలాల్లో ఉన్న డిస్ట్రిబ్యూషన్ పాయింట్లను డాక్టర్ అప్పల ప్రసాద్ ప్రోగ్రాం ఆఫీసర్ చెన్నూరు మండలంలో సందర్శించారని, కావున వైద్యులు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో వైద్య శిబిరంలో నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత తెలిపారు. ఈ కార్యక్రమాల్లో వైద్యులు డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ ముస్తాఫా, అధికారి శ్రీనివాస్ స్వామి, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ పాల్గొన్నారు.



## ఒడిశా రాష్ట్రంలో సింగరేణి మెగా పవర్ ప్రాజెక్టులకు ఈనెల 18న ఒప్పందం

**- 2,400 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ లు, 2,500 మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ ల ఏర్పాటుకు**
**- ఒడిశా రాష్ట్ర ఐ.పి.ఐ.సి.ఓ.ఎల్ తో ఒప్పందం - సంస్థ చైర్మన్ ఎన్. బలరామ్**

**మంచిర్యాల, 16, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** ఒడిశా రాష్ట్రంలో సింగరేణి సంస్థ 4 వేల 900 మెగా వాట్ల సామర్థ్యం గల థర్మల్, గ్రీన్ ఎనర్జీ పవర్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ఆ రాష్ట్ర అనుబంధ సంస్థ అయిన ఇండస్ట్రియల్ ప్రమోషన్ అండ్ ఇన్వెస్ట్ మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఒడిశా లిమిటెడ్‌తో ఈనెల 18న రెండు ప్రాథమిక ఒప్పందాలను కుదుర్చుకోనుందని సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ వెల్లడించారు. ఆయన ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన చేస్తూ, సింగరేణి సంస్థ ఒడిశా రాష్ట్రంలో ప్రారంభించిన నైనీ బొగ్గు బ్లాకుకు అనుబంధంగా 2 వేల 400 మెగావాట్ల (3%ని%800) సామర్థ్యం గల అల్ట్రా సూపర్ క్రిటికల్ పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని, దీనికి సంబంధించి ఐ.పి.ఐ.సి.ఓ.ఎల్ తో ఒప్పందం కుదుర్చుకోనున్నదని తెలిపారు. నైనీ బొగ్గు బ్లాక్ నుంచి ఉత్పత్తి అవుతున్న బొగ్గును క్యాప్టివ్ థర్మల్ ప్లాంట్ కు వినియోగించాలన్న నిబంధన ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నామని, దీని వల్ల ఒడిశా రాష్ట్రంతో పాటు సింగరేణి సంస్థకి కూడా ఎంతో మేలు జరుగనుందని ఆయన వివరించారు. ఇదిలా ఉండగా సింగరేణి సంస్థ పెద్ద ఎత్తున గ్రీన్ ఎనర్జీ ఉత్పాదనకు ప్రణాళికలు వేస్తోందని, దీనిలో భాగంగా ఒడిశా రాష్ట్రంలో 1,000 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్‌లు, 500 మెగా వాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్, 500 మెగా వాట్ల పవన విద్యుత్తు ప్లాంట్‌లు, మరో 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని దీనిపై కూడా ఐ.పి.ఐ.సి.ఓ.ఎల్‌తో ఈనెల 18న ప్రాథమిక ఒప్పందం కుదుర్చుకోనున్నామని తెలిపారు. ఒడిశా రాష్ట్ర ప్రయోజనాలు, విద్యుత్ అవసరాల రీత్యా సింగరేణి సంస్థతో కలిసి తాము నడవడానికి సంసిద్ధంగా ఉన్నట్లు అందుకు ఈ రెండు ఒప్పందాలు దోహదం చేయనున్నాయని ఒడిశా రాష్ట్ర ఇండస్ట్రి యల్ ప్రమోషన్ అండ్ ఇన్వెస్ట్మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఒడిశా లిమిటెడ్ ప్రతినిధులు తెలియజేశారు. ఈ మేరకు ఈ నెల 18వ తేదీన ఇరుపక్షాల ఉన్నతాధికారుల సమక్షంలో ఒప్పంద పత్రాలపై సంతకాలు చేయనున్నట్లు సంస్థ చైర్మన్ ఎన్.బలరామ్ వివరించారు.




## బదిలీ అయిన సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరం, ఐఆర్ఎస్ బహిరంగ లేఖ

- సింగరేణిలో ఏడేళ్ల బంధానికి ప్రేమపూర్వక వీడ్కోలు...
- సింగరేణియులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు..
- సింగరేణి ఆవిర్భావ దినోత్సవం, నూతన సంవత్సర సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు



**మంచిర్యాల, 16, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** సింగరేణి సంస్థ నుంచి బదిలీ అయిన నేపథ్యంలో ప్రస్తుత సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉండి బదిలీ అయిన సందర్భంగా సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరం, ఐఆర్ఎస్ సింగరేణి సంస్థకు వీడుకోలు చెబుతూ, సింగరేణియులందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ మంగళవారం బహిరంగ లేఖను విడుదల చేశారు. ప్రియమైన సింగరేణి కార్మికులు, సూపర్వైజర్లు, అధికారులు, వారి కుటుంబ సభ్యులు, కార్మిక సంఘాల నాయకులకు, సింగరేణి ఆవిర్భావ దినోత్సవం, నూతన సంవత్సర సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలుతో పాటు ఏడేళ్లుగా మీతో ఉన్న అనుబంధానికి మీరు చూపిన ఆప్యాయ అభిమానులకు కృతజ్ఞతలు తెలుపుతూ వేడుకోలు తీసుకుంటున్నాని అన్నారు . 137 వసంతాల సింగరేణి ప్రస్థానంలో లక్షలాది మంది కార్మికులు సింగరేణి తల్లి సేవలో తరించారని, మన సింగరేణిని ఉన్నత స్థాయిలో నిలపడానికి సర్వస్వాన్ని ధారపోశారని, శ్రమ శక్తితో సిరులను పండించారని, వెలుగులను నింపారని తెలిపారు. అలా తెలంగాణకు మనీ మకుటంగా వెలుగొందుతున్న సింగరేణికి సేవలు అందించే మహా భాగ్యము లభించడం నా జీవితంలో ఒక గొప్ప అవకాశంగా భావిస్తున్నానని, సింగరేణి తల్లి సేవలో విభిన్న హోదాలో సేవలు అందించే అదృష్టం నన్ను వరించిందని, మీ అందరి ఆధారాభిమానుల వల్లే నా బాధ్యతలను విజయవంతంగా నిర్వహిస్తూ వస్తున్నానని ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. సింగరేణి సంస్థలో నా కన్నా ముందు అనేకమంది సమర్థులైన అధికారులు బాధ్యతలను నిర్వహించారని, నేను సింగరేణి సంస్థలు అడుగుపెట్టిన నాటి నుంచి కంపెనీ ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడానికి, కార్మిక సంక్షేమం పెంచడానికి మీతో మమేకమై అనేక కార్యక్రమాలను చేపట్టానని, ముఖ్యంగా 13 దశాబ్దాలుగా బొగ్గు ఉత్పత్తి సంస్థగానే ఉన్న మన సింగరేణిని ఇతర వ్యాపార రంగాల్లోకి అడుగుపెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నా శక్తి వంచన లేకుండా అనుక్షణం కృషి చేశానని, ఫలితంగా నేడు సింగరేణి ఒక జాతీయ సంస్థగా, అంతర్జాతీయ సంస్థగా ఎదుగుతుందని అన్నారు .ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదాలన్నారు. ముఖ్యంగా ఒడిస్సా లోని బొగ్గు బ్లాక్ నుంచి బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించడం, రాజస్థాన్లో 1500 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు ఒప్పందం చేసుకోవడం, కర్ణాటకలో బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్సులను దక్కించుకోవడం, ఇలాంటి ఎన్నో చారిత్రాత్మక విజయాల్లో నేను మీలో ఒకటిగా ఉండడం నాకు గొప్ప సంతృప్తిని మిగిల్చిందన్నారు. రానున్న రోజుల్లో ప్రపంచంలోని ఐదారు దేశాల్లో సింగరేణి కార్యకలాపాలను నిర్వహించబోతోందని సగర్వంగా తెలియజేస్తున్నానని, అప్పటికి నేను మీతో కొనసాగక పోయినప్పటికీ సింగరేణి విజయాలను బయట నుంచే చూసి సంతోషిస్తానని మీ విజయం ఎప్పటికి నా విజయం గానే భావిస్తానని తెలియపరుస్తున్నానని అన్నారు. ప్రస్తుతం ప్రపంచంలో బొగ్గుకు డిమాండ్ తగ్గుతుందని, దేశంలోనూ బొగ్గు రంగంలో తీవ్ర పోటీ నెలకొందని, కాబట్టి వస్తున్న మార్పులను గమనించి పునరుత్పాదక ఇంధన రంగంలోకి సింగరేణి తీసుకెళ్లడానికి ప్రణాళికలను రూపొందించాలని అన్నారు. 5 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుతో పాటు పలు పరిశోధన అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని, అలాగే సింగరేణి భవిష్యత్తుకు దిశా నిర్దేశంగా ఉండేలాగా విజయం డాక్యుమెంటు 2030-2047ను రూపొందించామన్నారు. ఇంతే కాకుండా కీలక ఖనిజ రంగం ప్రాధాన్యతను గుర్తించి సింగరేణికి మైనింగ్‌లో ఉన్న అపార సామర్థ్యాలను తీసుకొని కీలక ఖనిజ రంగంలోనూ సింగరేణి విస్తరణకు గత రెండేళ్లుగా కృషి చేసిన విషయం మీకు తెలిసిందే అని, రానున్న రోజుల్లో మరిన్ని రాష్ట్రాల్లోనూ అలాగే విదేశాల్లోనూ కీలక ఖనిజాల అన్వేషణలో సింగరేణి అగ్రభాగాన నిలిచి రాష్ట్ర పతాకాన్ని అంతర్జాతీయ స్థాయిలో ఎగరవేస్తుందన్న బలమైన విశ్వాసం నమ్మకం నాకు ఉందని అన్నారు. దీని కోసమే అంతర్జాతీయ విస్తరణకు బాటలు వేసేలా సింగరేణి అనుబంధ సంస్థలుగా సింగరేణి గ్లోబల్ లిమిటెడ్, సింగరేణి గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ సంస్థల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఇవన్నీ కార్యరూపం దాల్చితే సింగరేణికి ఆర్థిక పరిపుష్టి చేకూరుతుందని, వేల మంది కార్మికుల జీవితాలకు స్థానిక యువత ఉపాదానికి బలమైన భరోసా లభిస్తుందని, లభించాలన్న తపనతోనే ఈ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన విషయాన్ని మీతో పంచుకున్నట్లు తెలిపారు. సింగరేణిలో అడుగుపెట్టిన తర్వాత సంస్థ అన్ని రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించిన విషయాన్ని మీతో పంచుకోవడం నాకు ఎంతో ఆనందంగా ఉందని, ఈ స్వల్ప కాలంలోనే సంస్థ టర్నోవర్ 61.7 శాతం పెరిగి 37 వేల కోట్లకు స్థూల లాభం 197 శాతం వృద్ధితో 8456 కోట్లకు, నికర విలువ 186 శాతం పెరిగి, 24 వేల 100 కోట్లకు చేరుకుందని, సంస్థ చరిత్రలోనే అత్యధిక లాభం నమోదు కావడం మనందరికీ గర్వ కారణమని, మీ అందరి అంకితభావం సహకారం లేకపోతే ఈ విజయాలను సాధ్యమయ్యేవి కావని నమ్ముతూ ఇందుకు మీ అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని బలరాం తెలిపారు. అదేవిధంగా సింగరేణిలో నా చిరు ప్రస్థానంలో ఎన్నో మైలురాళ్లను, ఎన్నో చారిత్రాత్మక విజయాలను నమోదు చేసినప్పటికీ వాటన్నిటికన్నా వేల మంది కార్మికుల హృదయాల్లో నాకు లభించిన స్థానమే నాకు ఎంతో విలువైనదని మరువలేనిదని ఈ కాలంలో ప్రమాదాలను గణనీయంగా తగ్గించడంలో ప్రత్యేక చర్యలను తీసుకోవడం జరిగిందని, మహిళ సాధికారత దిశలో, యువ కార్మికుల్లో ప్రేరణ నింపడంలో వేల మంది కార్మికులు కార్మిక సంఘాల నాయకులతో మాట్లాడటమే నాకు మిక్కిలి సంతృప్తిని మిగిల్చిందన్నారు . సింగరేణి సిఎండ్ గా అప్పగించిన గురుతర బాధ్యతలను నిర్వర్తించడంలో తోటి డైరెక్టర్ల సహకారం, జిఎంల కార్యదర్శకత , ఉద్యోగులు, కార్మికుల సమర్థత వల్లనే ఈ విజయాలన్ని నమోదు అయ్యాయని అన్నారు. సింగరేణిలో పనిచేసే అవకాశం లభించడమే గొప్ప విషయం అయితే, అందులో సిఎండిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లుకు, రాష్ట్ర మంత్రివర్గానికి కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జీ కిషన్ రెడ్డికి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, సింగరేణి అభివృద్ధిని కాంక్షించి చేపట్టిన ప్రతి కార్యక్రమం విజయవంతం అవడంలో వారి సహకారాన్ని చెప్పడానికి మాటలు చాలవని వారిచ్చిన ప్రోత్సాహంతోనే నిస్నుత విభిన్నలతో సింగరేణి విస్తరణకు బలమైన బంగారు బాటలు వేయగలిగాను అని అన్నారు . ఈ ప్రస్థానంలో కోల్ బెల్ట్ ప్రాంత ఇతర ప్రజాప్రతినిధుల సహకారానికి తెలంగాణ ప్రజా ప్రతినిధుల ఆదరాభిమానాలకు ధన్యవాదాలన్నారు . ఒడిస్సా, రాజస్థాన్ ,కర్ణాటక రాష్ట్రాల్లో సింగరేణి విస్తరణలో సహకారం అందించిన ఆ రాష్ట్ర ప్రజా ప్రతినిధులకు కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు . సింగరేణి అనేది ఒక గొప్ప కుటుంబమే కాదని, ఇది ఒక అద్భుతమైన పాఠశాల కూడా అని ఇక్కడ నేను ఎన్నో నేర్చుకున్నానని, ఇక్కడ హోదాల కన్నా ఒక కుటుంబం అనే భావన ఎక్కువగా ఉందని కాబట్టి నేను అందరితో కలిసి మెలిసి సంస్థ అభివృద్ధికి నా వంతు కృషి చేశానని అన్నారు . ఇక్కడ పనిచేసిన అనుభవం నా తర్వాత ఉద్యోగ జీవితంలో ఎంతో ఉపయోగపడుతుందని బలంగా నమ్ముతున్నానని, నాపై ప్రేమాభిమానాలను చూపిన మీ అందరికీ జీవితాంతం రుణపడి ఉంటానని, మన సింగరేణి జాతీయ స్థాయిలోనే కాదని, గ్లోబల్ సింగరేణిగా ఎదగాలన్నదే నా ఆకాంక్ష నా కల అని, దీనికోసం నా వంతుగా అహర్నిశలు కృషి చేశానని, ఆ కల త్వరలోనే సహకారం అవుతుందని ఆశిస్తున్నానని అన్నారు. కరోనా లాంటి విపత్తుల పరిస్థితులను, పలు బొగ్గు గనుల్లో విపత్తులను, బొగ్గు మార్కెట్లో తీవ్ర పోటీని బొగ్గు బ్లాక్ ల వేలం లాంటి సున్నితమైన ఎన్నో సవాళ్ళను ఎదుర్కొని సింగరేణిని అత్యుత్తమ బొగ్గు కంపెనీగా నిలిపేందుకు మీ అందరి సహకారంతో అనుక్షణం కృషి చేశానని అన్నారు . సింగరేణితో నాకున్న ఏడేళ్ల అనుబంధంతో మరిచిపోని విజయాలు కలకాలం నిలిచి ఉండే మధుర జ్ఞాపకాలు ఎన్నో నా మస్తిష్కంలో నిలిచిపోయాయని అన్నారు. నా ఈ సింగరేణి ప్రస్థానంలో మీ ఆదరాభిమానాలు సహకారం నేను ఎప్పటికీ మర్చిపోలేనని, మన సింగరేణి అంతర్జాతీయ యావనికపై దేశ పతాకాన్ని ఎగరవేసే రోజు ఎంతో దూరంలో లేదని తెలియజేస్తూ మీ నుంచి ఆత్మీయ పూర్వక వేడుకోలు తీసుకుంటున్నానని, ధన్యవాదాలని.. జై సింగరేణి, జై జై సింగరేణి, జై హిందు, జై భారత్ అంటూ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరం తన వీడ్కోలు మాటలను ముగించారు.

## 42 శాతం బీసీ రిజర్వేషన్లతో ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలు నిర్వహించాలి



**జన్నారం, డిసెంబర్16 (ప్రజాజ్యోతి) :** త్వరలోనే రానున్న ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకుడు కోడూరి చంద్రయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలు పాత బీసీ రిజర్వేషన్ల పద్ధతిలో నిర్వహించడం బీసీలను తెలంగాణ రాష్ట్రంలో వంచించి నట్లు జరిగిందని కావున త్వరలోనే జరగనున్న ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించినాకే నిర్వహించాలని కోరారు. ఏఐసీసీ సమావేశాల్లో గాని పార్లమెంటు లోకసభ సమావేశాల్లో గాని ఏఐసీసీ నాయకులు బీసీ రిజర్వేషన్ల బిల్లు గురించి ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నించకపోవడం విచారించదగ్గ విషయమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రయత్నించకపోవడం సమంజసం కాదని అన్నారు. ఇప్పటికైనా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన న్యాయం చేయాలని కోరారు.

## టు వీలర్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం



**జన్నారం, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి) :** ఇటీవలే జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందిన పొనకల్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ అలాగే ఉప సర్పంచ్ అప్పాల జలపతి,వార్డ్ సభ్యుడు పిల్లి మల్లయ్య లను మంగళవారం రోజున మండల టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గతంలో ఎలాగైతే పొనకల్ గ్రామాన్ని అభివృద్ధి చేశారో,ఇప్పుడు కూడ అలాగే పొనకల్ గ్రామాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు బాలిన మధు, ప్రధాన కార్యదర్శి రహీం, కోశాధికారి లక్ష్మణ్, ప్రచార కార్యదర్శి ఇమ్రాన్, బాలిన రాము, జావిద్, లచ్చన్న, నరేష్ తదితరులు పాల్గొన్నారు

## విశ్రాంత కార్మికులను విస్మరించిన సింగరేణి యాజమాన్యం


**- తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు**




**మంచిర్యాల, 16, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** సింగరేణి వ్యాప్తంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఉద్యోగ విరమణ పొందిన కార్మికులకు రెగ్యులర్ కార్మికులకు లాభాల వాట, పిఎల్ ఆర్ బోనస్ (దీపావళి) ఇచ్చి మూడు నెలలు కావస్తున్న సింగరేణి యాజమాన్యం మానవత్వం మరిచి వీరికి ఇవ్వకపోవడం చాలా దారుణమని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు విమర్శించారు. నాయకులు మంగళవారం మాట్లాడుతూ, సింగరేణి యాజమాన్యం 2024-25 ఆర్థిక సంవత్సరానికి వచ్చిన లాభాలను సింగరేణి సంబంధం లేని వాటికి కోట్ల రూపాయలు దుబారా చేస్తూ, విశ్రాంత కార్మికుల శ్రమ మీద వారికి న్యాయంగా రావలసిన లాభాల వాటాను, పిఎల్ ఆర్ ఇవ్వక పోవటంలో ఆంతర్యం ఏమిటని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సూటిగా ప్రశ్నిస్తుంన్నారు. సింగరేణి యాజమాన్యం వెంటనే ఈ విశ్రాంత కార్మికులకు న్యాయంగా రావాల్సిన లాభాల వాటాను, పీఎల్ఆర్ బోనస్‌ను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనియెడల విశ్రాంత కార్మికులు కలుపుకొని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా అన్ని జిఎం ఆఫీసులను ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు బండి రమేష్, కేంద్ర సంయుక్త కార్యదర్శి పానుగంటి సత్తయ్య, కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పొగాకు రమేష్, కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్వేష్ రెడ్డి, సెంట్రల్ కమిటీ నాయకులు ఎండి లాల, గడ్డం వెంకట్ రెడ్డి, డివిజన్ కార్యదర్శిలు గడ్డం మహిపాల్ రెడ్డి, సాదుల భాస్కర్, వెంగళ కుమార్ స్వామి, పాల్గొన్నారు.

## ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప

**- శరణు గోశతో ప్రతిధ్వనించించిన హాస్పిటల్**
**- నిత్యం రోగులతో బిజీ గా ఉండే డాక్టర్స్ సైతం స్వామి సేవకు అంకితం**
**- నీవే సర్వం నీవే దిక్కు అని నామస్మరణతో మార్మోగిన ప్రాంగణం**
**- విశేష పూజకు హాజరైన నాలం స్వప్న శశికాంత్**






**నిర్మల్, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో డాక్టర్స్ లైన్ అయ్యప్ప శరణు ఘోషతో పులకించింది. వేద పండితులు శ్రీమన్ చక్రవర్తుల తేజ ఆచార్యుల ఆధ్వర్యంలో డాక్టర్ నాలం స్వప్న శశికాంత్ అయ్యప్ప స్వామి మహాపడిపూజ కన్నుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి విగ్రహానికి పంచామృతాలతో అభిషేకాలు చేపట్టి వివిధ రకాల పూలతో స్వామి వారిని అలంకరించారు. ఈ సందర్భంగా గురుస్వాములు మాట్లాడుతూ అయ్యప్ప మాల అంటేనే కఠినమైన దీక్ష అటువంటిది మాలాధారణ చేయకుండా, డాక్టర్ శశికాంత్ అయ్య ప్ప పడిపూజ చేయడం హర్షనీయమ న్నారు, ఆ స్వామివారి కృప ఎల్లప్పుడూ వీరి కుటుంబం పై ఉండాలని అన్నారు, అయ్యప్ప పడి పూజ భక్తులు ఆలపించిన భక్తి గీతాలుఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇదిలా ఉండగా కడ్తాల్ శ్రీ ధర్మశాస్త్ర ఆలయం నుండి పంపినటువంటి ప్రసాదాన్ని డాక్టర్ నాలం స్వప్న శశికాంత్ దంపతులకు అందజేశారు, ఈ కార్యక్రమంలో గురుస్వాములు శెనిగారపు చిన్నయ్య నవయుగ మూర్తి,అయ్యప్ప స్వామి భక్తులు డాక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మూడవ విడత పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం

**- పకడ్బందీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు**
**- 1000 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో భారీ బందోబస్తు**
**- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాల మోహరింపు**
**- స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి**
**- ఎన్నికల భద్రతపై రాజీ లేదు - పోలీస్ యంత్రాంగానికి దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ**






**నిర్మల్, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా భైంసా సబ్ డివిజన్‌లో జరుగనున్న మూడవ విడత పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని రకాల భద్రతా చర్యలను పకడ్బందీగా చేపట్టామని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తెలిపారు. పంచాయతీ ఎలక్షన్ బందోబస్తు సందర్భంగా జిల్లా ఎస్పీ, సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ పోలీసు అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక దిశానిర్దేశాలు జారీ చేశారు. ప్రతి గ్రామంలో శాంతిభద్రతలు క్షుణ్ణంగా పర్యవేక్షించేలా బలగాల నియోజకవర్గాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఎన్నికల కేంద్రాల వద్ద క్రిటికల్, సాధారణ, అత్యంత సున్నిత ప్రాంతాలుగా గుర్తించి, అదనపు బలగాలను మోహరించినట్లు వివరించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు తావు ఇవ్వకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టంచేశారు. ప్రజలు, అభ్యర్థులు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని అన్ని పోలీసు అధికారులకు, బందోబస్తు సిబ్బందికి తమ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, ప్రజాస్వామ్య పండుగ అయిన ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించే దిశగా కట్టుదిట్టంగా పని చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డా.జిజానకి షర్మిలతో పాటు,భైంసా ఏఎస్పీ రాజేష్ మీన, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐ.లు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## అనాధ పిల్లలకు అండగా అదనపు కలెక్టర్

**- బాలసదనంలో స్టడీ మెటీరియల్ పంపిణీ**

**- పిల్లలతో ముచ్చటించి చదువుల్లో మెరుగైన ప్రతిభ సాధించాలని సూచన**

మహబూబ్‌నగర్ డిసెంబర్ 16 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ పట్టణం, మెట్టుగడ్డ లో ఉన్న బాలసదనం అనాధ పిల్లల ఆశ్రమాన్ని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్ మంగళవారం ఉదయం సందర్శించారు. ఆశ్రమంలోని పిల్లలతో కొంతసేపు ముచ్చటించి వారి చదువులు, జీవన పరిస్థితులపై ఆరా



తీశారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో ఉన్న 22 మంది విద్యార్థినీలకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు, పెన్సిల్లు, కలర్ పెన్సిల్లు, కమ్ బాక్సులు, నోట్‌బుక్స్, పండ్లు తదితర స్టడీ మెటీరియల్‌ను ప్రతి ఒక్కరికీ పంపిణీ చేశారు. పిల్లలు చదువుల్లో మంచి మార్కులు సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రోత్సహించారు. అలాగే ఆశ్రమ సిబ్బందితో మాట్లాడుతూ ప్రతి విద్యార్థినీతో సఖ్యతగా ఉండాలని, వారి బాగోగులు నిత్యం పర్యవేక్షించాలని సూచించారు. ఏవైనా సమస్యలు లేదా ఇబ్బందులు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని సిబ్బందిని ఆదేశించారు.

## సమస్యాత్మక గ్రామాల్లో మూడో విడత పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ విస్తృత పరిశీలన

మహబూబ్‌నగర్ డిసెంబర్ 16 ( ప్రజా జ్యోతి బ్యూరో ) స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా బుధవారం జరగనున్న మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ దారావత్ జానకి సమస్యాత్మక గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను మంగళవారం సందర్శించి ఎన్నికల ఏర్పాట్లను విస్తృతంగా పరిశీలించారు.

బాలానగర్ మండలంలోని కేతిరెడ్డిపల్లి, జడ్చర్ల మండలంలోని నసుర్లాబాద్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను



పరిశీలించిన జిల్లా ఎస్పీ, అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందితో మాట్లాడి భద్రతా ఏర్పాట్లు, పికెటింగ్, నిఘా చర్యలపై పలు సూచనలు జారీ చేశారు. అనంతరం గ్రామ ప్రజలతో మాట్లాడిన ఎస్పీ, ప్రతి ఓటరు ఎలాంటి భయభ్రాంతులు లేకుండా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో ఏవైనా సమస్యలు లేదా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకునే అవకాశం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా పికెటింగ్, మొబైల్ పార్టీలు, స్ట్రైకింగ్ ఫోర్సులు, ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పూర్తి స్థాయిలో భద్రతా చర్యలు చేపట్టినట్లు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్, జడ్చర్ల టౌన్ ఇన్స్పెక్టర్ కమలాకర్, బాలానగర్ ఎస్సై లెనిన్‌తో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సర్పంచ్ గా ఒక్క అవకాశం ఇవ్వండి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా.

- **నేడు జరగబోయే ఎన్నికలలో హ్యాండ్ బ్యాగ్ గుర్తుకు ఓటు వేయండి.**



వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. గ్రామ సర్పంచ్ గా ఒక్క అవకాశం ఇస్తే, వీపనగండ్ల గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, మీసాల రేణుక ఎల్లేష్ అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మీసాల రేణుక ఎల్లేష్ మాట్లాడుతూ... గత వారం రోజులుగా ఎన్నికల ప్రచారంలో అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయని వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. తనను సర్పంచ్ గా గెలిస్తే, గోవర్ధనగిరి నుండి తూముకుంట మెయిన్ రోడ్డు వరకు సైడ్ డ్రైనేజీ, ఎస్సీ వాడలో ఫంక్షన్ హాల్, బాబు జగ్జీవన్ రామ్ కాలనీలో సైడ్ డ్రైనేజీ, ఎస్సీ కమ్యూనిటీ హాల్, క్రిస్టియన్ చర్చి అభివృద్ధి, ( కాంపౌండ్ వాల్, బోర్ ) ప్రతి కులానికి కమ్యూనిటీ హాల్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫీస్ ఏర్పాటుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. నేడు జరగబోయే సర్పంచ్ ఎన్నికలలో హ్యాండ్ బాగ్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## నర్వలో నేడే పోలింగ్ అన్ని ఏర్పాట్లు పూర్తి

**174 బూతులకు గాను152 బూతుల్లో ఓటింగ్**

నర్వ డిసెంబర్ 16 ప్రజా జ్యోతి నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలో తో పాటు ఆయా గ్రామాల్లో మొత్తము 152 పోలింగ్ కేంద్రాల్లో నేడు మూడో విడత పోలింగ్ జరగనున్నదని ఎన్నికల అధికారి, ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మొత్తం 174 పోలింగ్



బూతులకు గాను 22 బూతులు ఏకగ్రీవం కాగా 152 బూతులలో నేడు ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు, ఎన్నికల సందర్భంగా 400 మంది సిబ్బంది కి బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పత్రాలను అందజేయడం జరిగిందని తెలిపారు, ఓటర్లు ఉదయం ఏడు గంటలు ఈ మధ్యాహ్నం ఒంటిగంట వరకే పోలింగ్ ఉంటుందని అనంతరం రెండు గంటల తర్వాత ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు, ఓటర్లు తమ ఓటును సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకొని ఓటు వినియోగించుకోవాలని తెలిపారు

# ఎన్నికల నిర్వహణలో అప్రమత్తత అవసరం

**- పోలింగ్ సిబ్బందికి అదనపు కలెక్టర్ కీలక సూచనలు**

**- మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష**

మహబూబ్‌నగర్ డిసెంబర్ 16 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జడ్చర్ల మండలంలో మూడో విడతలో భాగంగా 45 గ్రామపంచాయతీలకు నిర్వహిస్తున్న ఎన్నికల సందర్భంగా ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బందికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్ పలు కీలక సూచనలు చేశారు. బిఆర్ఆర్ కళాశాల మైదానంలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగేలా జడ్చర్ల మండలాన్ని ఎనిమిది జోన్లుగా విభజించి, ప్రతి జోన్‌కు ఒక జోనల్ అధికారిని నియమించినట్లు తెలిపారు. జోనల్ అధికారుల ద్వారా స్టేజ్ అధికారులు, ప్రెసైడింగ్ అధికారులతో సమన్వయం చేస్తూ బస్సుల ద్వారా పోలింగ్ సిబ్బంది, సామాగ్రిని అన్ని పోలింగ్ కేంద్రాలకు తరలించే ఏర్పాట్లు చేశామని వివరించారు. గ్రామాల్లో అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు పంచాయతీ కార్యదర్శులను కూడా సిబ్బందితో పాటు పంపించినట్లు తెలిపారు. బుధ వారం ఉదయం 7 గంటలకు పోలింగ్



ప్రారంభమయ్యేలా ముందస్తు ఏర్పాట్లు పూర్తిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. మధ్యాహ్నం 1 గంటలోపు పోలింగ్ పూర్తి చేయాలని, 1 గంట తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ అనుమతించబోమని స్పష్టం చేశారు. అలాగే మధ్యాహ్నం 2 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

చిన్నపాటి పొరపాట్లు కూడా జరగకుండా పోలింగ్‌కు ముందే అన్ని ఏర్పాట్లు పూర్తిచేసుకోవాలని, ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే పై అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఓట్ల లెక్కింపులో ముందుగా వార్డు సభ్యుల ఓట్ల లెక్కింపు పూర్తిచేసి, అనంతరం సర్పంచ్ ఓట్ల లెక్కింపు ప్రారంభించాలని సిబ్బందికి సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఈవో ప్రవీణ్, డిసిఒ పాల్, జడ్చర్ల తాసిల్దార్ నర్సింగ్ రావ్, ఎంపీడీవో, ఎంఈవోలు తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటింగ్ ఏర్పాట్లలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్ విజయేందిర బోయి

**- మూడో విడత పంచాయతీ ఎన్నికలకు సన్నాహకాలు పరిశీలన**

**- డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో పోలింగ్ సామాగ్రి పంపిణీ పర్యవేక్షించిన కలెక్టర్**

మహబూబ్‌నగర్ డిసెంబర్ 16 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న మండలాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను జిల్లా



ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి మంగళవారం సందర్శించి పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించారు. జిల్లాలో మూడో విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి బాలానగర్, జడ్చర్ల, అడ్డాకుల, భూత్పూర్, మూసాపేట మండలాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ సామాగ్రి పంపిణీ విధానం, రవాణా ఏర్పాట్లు, సిబ్బంది సమన్వయం తదితర అంశాలను ఆమె సమీక్షించారు. బాలానగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో జోన్ వారీగా, రూట్ వారీగా కౌంటర్లు ఏర్పాటు చేశారా, పోలింగ్ సిబ్బందికి ప్రత్యేక రిసెప్షన్ కౌంటర్లు ఉన్నాయా, పీఓలు, ఓపీఓల హాజరు నమోదు, రిపోర్టింగ్ సమయాలు సక్రమంగా నమోదు చేస్తున్నారా అనే అంశాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం జడ్చర్ల మండల కేంద్రంలోని బీఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ దరావత్ జానకి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్, ఎన్నికల వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారి టైటస్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

తదుపరి అడ్డాకుల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, భూత్పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను కలెక్టర్ పరిశీలించారు. భూత్పూర్‌లో జిల్లా ఉద్యాన శాఖ అధికారి వేణుగోపాల్‌తో కలిసి ఏర్పాట్లను సమీక్షించారు. అలాగే మూసాపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను కూడా సందర్శించారు. రూట్ వారీగా పోలింగ్ సిబ్బందిని తరలించేందుకు తగిన సంఖ్యలో బస్సులు ఏర్పాటు చేశారా అనే విషయాన్ని ప్రత్యేకంగా పరిశీలించిన కలెక్టర్, ఆయా పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది సమయానికి చేరేలా రవాణా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల సిబ్బందికి కలెక్టర్ పలు సూచనలు చేశారు. పీఓలు పోలింగ్ సామాగ్రి స్వీకరించే సమయంలో చెక్‌లిస్ట్ ప్రకారం పూర్తిగా పరిశీలించాలని, ఏవైనా లోపాలు ఉంటే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేసి సరిచేయించుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా బ్యాలెట్ బాక్సులు సరిగా పనిచేస్తున్నాయా లేదా పరీక్షించుకోవాలని, బ్యాలెట్ పేపర్లపై ఉన్న గుర్తులను ఫారం%–%9లోని పోటీ అభ్యర్థుల వివరాలతో సరిపోల్చుకోవాలని సూచించారు. చిన్న తప్పిదం జరిగినా దానికి పీఓలే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో పోలింగ్ సామాగ్రి స్వీకరించిన అనంతరం పీఓలు, ఓపీఓలు పోలింగ్ కేంద్రాలకు చేరుకొని బుధవారం (డిసెంబర్ 17) పోలింగ్‌కు అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎంఈఓలు తదితర అధికారులు పాల్గొన్నారు.

## సర్పంచ్ అభ్యర్థిగా ఒక అవకాశం కల్పించండి

**కత్తెర గుర్తుకు ఓటేసి గెలిపించండి**

**సర్పంచ్ అభ్యర్థి పానుగంటి శ్రీదేవి నరసింహ**



నాగర్ కర్నూల్ డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) కత్తెర గుర్తుకు ఓటు వేసి గ్రామ సర్పంచ్ గా ఒక్కసారి అవకాశం కల్పించాలని గువ్వలోనిపల్లి సర్పంచ్ అభ్యర్థి పానుగంటి శ్రీదేవి నరసింహ గ్రామ ప్రజలకు కోరారు. గతం వారం రోజుల నుంచి ప్రచారంలో భాగంగా గ్రామ సమస్యలన్నీ తెలుసుకున్నానని అన్ని పరిష్కరించే విధంగా కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి పానుగంటి శ్రీదేవి నరసింహ పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి ఏజెండగా ముందుకెళ్తానని సర్పంచ్ అభ్యర్థి స్పష్టం చేశారు. అభ్యర్థి వెంట గ్రామ ప్రజలు నాయకులు తదితరులు ఉన్నారు

## ప్రతిఒక్కరు ఆరోగ్యంపట్ల అవగాహన కల్గి ఉండాలి

**-చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మధుసూదన్ రావుజి**

నాగర్ కర్నూల్:డిసెంబర్ 16 ప్రజా జ్యోతి రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ చైర్మన్ మరియు సెక్రెటరీ ఆదేశాల మేరకు మంగళవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు నందు నిర్వహించిన యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మధుసూదన్ రావు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ హాజరై మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 12వ తేదీన యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే నిర్వహించుకుంటామని,దీని ముఖ్య ఉద్దేశం ప్రతి ఒక్కరు ఆరోగ్యంపట్ల అవగాహన కలిగి ఉండాలి అని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని మనం ఆరోగ్యంగా ఉంటే అదే గొప్ప ఆస్తితో సమాన మనన్నారు. శారీరకంగానే కాకుండా మానసికంగా ఆరోగ్యంగా ఉంటేనే మనిషి పరిపూర్ణ ఆరోగ్యవంతుడు అవుతాడని, విద్యార్థులు బాల్యం నుంచే ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండి,పరిశుభ్రతను పాటించాలని అన్నారు.పాఠశాల పరిసరాలు, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని,మనం పరిశుభ్రతను పాటిస్తూనే తోటి వారికి ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ రామ్ ఆర్య డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్,పవన శేష సాయి అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్,జి భవాని బాయి అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్,పాఠశాల ఉపాధ్యాయులు,





విద్యార్థులు పాల్గొన్నారు.తదనంతరం నాగర్ కర్నూల్ పట్టణంలోని గవర్నమెంట్ ఆసుపత్రి నందు ఆరోగ్యం పట్ల అవగాహన కొరకు భవాని బాయి,అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రోగులకు మంచి ఆరోగ్యం కొరకు పాటించాల్సిన నియమాలను వివరించారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డాక్టర్స్ మరియు సిబ్బంది,రోగులు పాల్గొన్నారు.

## "విజయ్ దివస్"సందర్బంగా జవాన్ల త్యాగాలను స్మరించుకున్న

**-కొప్పునూర్ ఎస్సీ బాలుర వసతిగృహ ఇంచార్జి రవీందర్ రెడ్డి**

చిన్నంబావి, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి): చిన్నంబావి : మండలం లోని కొప్పునూర్ ఎస్సీ బాలుర వసతిగృహ ఇంచార్జి వసతిగృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి విజయ్ దివస్ సందర్భంగా ఆనాడు 1971లో దేశం కోసం పాకిస్థాన్ తో వీర



జవాన్లు చేసిన వీరోచిత పోరాటం చేసి విజయం సాధించిన డిసెంబర్ 16 ను గుర్తుచేసుకుంటూ ఒక పత్రికా ప్రకటన విడుదల చేసి తన మనస్సులోని బావాలను పత్రికా ముఖంగా,వెలిబుచ్చారు.1971 డిసెంబర్ 16.పాకిస్తాన్ సైన్యాధిపతి నియాజీ ఇక.చేసేదిలేక,తలవంచి 93 వేలమంది సైనికులతో డాకాలో భారత్ కు లొంగిపోయింది.పాకిస్తాన్ ఓటమి చెందిన తరువాత తూర్పు పాకిస్తాన్ స్వతంత్ర బంగ్లాదేశ్ గా ఏర్పడింది.1971లో తూర్పు పాకిస్తాన్ లో పాకిస్తాన్ ఆధిపత్యం ఆంక్షలతో మొదలైన స్వతంత్రపోరు క్రమంగా భారత్,పాకిస్తాన్ యుద్దానికి దారి తీసింది.ఈ యుద్ధంలో భారత్ అకాండ విజయం సాధించిన విజయానికి గుర్తుగా ప్రతి సంవత్సరం ఈరోజున విజయ్ దివస్ గా స్మరించుకుంటాము అని ఒక పత్రికా ప్రకటన ద్వారా తన బావాలను పంచుకున్నారు.

## బత్తిని వెంకటేష్ కు నివాళలు

కొల్లాపూర్ డిసెంబర్ 16 ప్రజా జ్యోతి పెంట్లవెల్లి మండలం కేంద్రంలోని తాపీ మేస్త్రి బత్తిని వెంకటేష్ పార్థివ పార్థివ దేహానికి పెంట్లవెల్లి టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ గెలిచిన అభ్యర్థి సర్పంచ్ చిట్టెమ్మ సురేందర్ గౌడ్, మరియు పెంట్లవెల్లి బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ %ఉ%వార్డు మెంబెర్ గోవురాజు



పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో భైరోజు శేషు, వార్డ్ మెంబర్లు యాగోసు, కొత్తపేట కురుమూర్తి, శేషు, సురేష్,శ్రీకాంత్, బత్తిని రాజు, పసుపుల రాజు,లావణ్య, వెంకటి, హరీష్ తదితరులు పాలుగోన్నారు.

## డిసిసి మాజీ జిల్లా అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బాపన్ పల్లి ఉపసర్పంచ్ ఊరబాయి అంజప్ప

దామరగిద్ద డిసెంబర్ 16( ప్రజాజ్యోతి): నారాయణపేటలో డిసిసి మాజీ జిల్లా అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డిని సివిఆర్ భవన్ లో మంగళవారం బాపన్ పల్లి గ్రామ ఉపసర్పంచ్ ఊరబాయి అంజప్పతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు దేవేంద్రప్ప, శివకుమార్, మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ మాజీ



పిఎసిఎస్ డైరెక్టర్ బొడ్డు నరసింహులు మాజీ విఆర్వో పరమాత్మ వెంకటప్ప జనగారి మాణిక్యప్ప తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో గ్రామ అభివృద్ధి స్థానిక సమస్యలు ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం ఉపసర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులను కుంభం శివకుమార్ రెడ్డి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ప్రజాసేవలో మరింత కృషి చేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.

## చిన్నంబావి మండలంలో పోలింగ్ కేంద్రాల పరిశీలన సీసీఎస్, సీఐ అశోక్ కుమార్

చిన్నంబావి, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి): మూడవ విడత గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో చిన్నంబావి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను సీసీఎస్,సీఐ అశోక్ కుమార్ మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా చిన్నంబావి మండలంలోని



పెద్దమారూర్, చిన్నమారూర్, వెల్లటూరు, అయ్యవారిపల్లి, కొప్పునూర్, చెల్లెపాడు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పోలీస్ సిబ్బందితో కలిసి సందర్శించారు.పోలింగ్ సమయంలో శాంతిభద్రతలు పటిష్టంగా ఉండేలా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎన్నికలు ప్రశాంతంగా,నిష్పక్షపాతంగా జరిగేలా పోలీస్ శాఖ పూర్తిగా అప్రమత్తంగా ఉంటుందని సీఐ తెలిపారు.ఈ పరిశీలనలో సంబంధిత పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి అండగా ఉంటా సర్పంచ్ జాను

కొల్లాపూర్ డిసెంబర్ 16 ప్రజా జ్యోతి కొల్లాపూర్ నియోజక వర్గం కోడేరు మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన పల్లె కృష్ణయ్య అనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న నూతన సర్పంచ్ జాన్ మంగళవారం ఆ కుటుంబాన్ని పరామర్శించారు ఆయన కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించి కుటుంబానికి తోడుగా ఉంటారని ఆయన భరోసానిచ్చారు.



## మడికొండ పుష్పకు నివాళులు అర్పించిన సోదా..



**పరకాల, డిసెంబర్ 16, (ప్రజా జ్యోతి) :** పరకాల పట్టణ మున్సిపల్ పరిధిలోని సిఎస్ఐ కాలనీ రెండో వార్డుకు చెందిన పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ తల్లి కీ.శే. మడికొండ పుష్ప అనారోగ్యంతో మృతిచెందగా, గురువారం ఆమె పార్థివదేహాన్ని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఒకటవ వార్డు మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్‌కుమార్, మడికొండ సుధాకర్, బొచ్చు కరుణాకర్, బొచ్చు జెమిని, మడికొండ చెంగల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## చల్లాను కలిసిన లక్ష్మీపురం పాలకవర్గం



**పరకాల, డిసెంబర్ 16, (ప్రజా జ్యోతి) :** పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని కలిసిన నూతనంగా ఎన్నికైన లక్ష్మీపురం సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు సర్పంచ్ ,ఉప సర్పంచ్,వార్డు మెంబర్లకి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు;తెలిపారు.

## పరకాల ఎక్సైజ్ స్టేషన్‌లో వాహనాల వేలం



**పరకాల, డిసెంబర్ 16,( ప్రజా జ్యోతి):** పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన వాహనాలకు గురువారం 18-12-2025 ఉదయం 11 గంటలకు వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ తాతాజీ తెలిపారు. ఈ వేలంలో పాల్గొనదలచిన వారు ఆయా వాహ నాల అప్‌సెట్ ధరలో 50 శాతం మొత్తాన్ని డిపాజిట్‌గా చెల్లించి పాల్గొనవచ్చున్నారు. వేలం ప్రక్రియను నిబంధనల ప్రకారం నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## గడువులోపు పనులన్నీ పూర్తి చేయాలి

**- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** మేడారం సమ్మక్క సారలమ్మ దేవాలయ ప్రాంగణ పునరుద్ధరణ అభివృద్ధి పనులను నిర్దేశించిన గడువు లోపు పూర్తి చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ దేవాలయ ప్రాంగణం పునరుద్ధరణ అభివృద్ధి పనులను, గోవిందరాజుల గద్దెల రాతి నిర్మాణాలను, రాతి స్తంభాల స్థాపన నిర్మాణ పనులను, రహదారులను, ఫ్లోరింగ్ సుందరీకరణ పనులను, జంపన్న వాగు పరిసర ప్రాంతాలను జిల్లా కలెక్టర్ దివాకర క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో, గుత్తేదారులతో మాట్లాడుతూ డిసెంబర్ 24వ తేదీలోపు దేవాలయ ప్రాంగణ పనులను పూర్తిచేయాలని ఆదేశించారు. జాతర సమీపిస్తున్న నేపథ్యంలో ముందస్తు మొక్కులు చెల్లించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలిగించకుండా పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. మహా జాతర కు వచ్చే కోట్లాది భక్తులకు దేవాలయ ప్రాంగణం మహా కళాఖండంగా దర్శనమిస్తుందని ప్రతి భక్తుడికి మధురానుభూతిని కలిగించే విధంగా ఆలయ ప్రాంగణం రూపుదిద్దు కుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు, తహశీల్దార్,సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధే నా ఎజెండా





**బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి**

**బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి గోనెల శరత్**

**నడికూడ, డిసెంబర్ 16, (ప్రజా జ్యోతి) :** గ్రామ అభివృద్ధే తన ప్రధాన ఎజెండా అని బీఆర్ఎస్ బలపరిచిన నడికూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి గోనెల శరత్ తెలిపారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని, వాటిని దశలవారీగా పరిష్కరించి నడికూడను అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. గ్రామంలో కోతుల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సర్పంచ్‌గా గెలిచిన వెంటనే సంబంధిత అధికారులతో సమన్వయం చేసి తక్షణ చర్యలు చేపడతానని చెప్పారు. విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు గ్రామంలో లైబ్రరీ ఏర్పాటు చేస్తానని, ప్రతి వీధిలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ సిస్టం అమలు చేస్తానని హామీ ఇచ్చారు. రైతుల సమస్యల పరిష్కారానికి నీటి కాలువల మరమ్మతులు, పొలాలకు వెళ్లే రోడ్ల అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. అలాగే డ్రైనేజ్ వ్యవస్థను పటిష్ఠం చేసి మురుగునీటి సమస్యను శాశ్వతంగా నివారిస్తానని తెలిపారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ అన్ని విధాలుగా కృషి చేస్తానన్నారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నడికూడ మండలాన్ని విశేషంగా అభివృద్ధి చేశారని గుర్తు చేస్తూ, ఆయన ఆశీస్సులతోనే గ్రామ సేవ చేయాలనే లక్ష్యంతో సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్నానని అన్నారు. గ్రామ యువత, ప్రజల సహకారంతోనే తాను అభ్యర్థిగా నిలబడ్డానని, సర్పంచ్‌గా గెలిచిన తర్వాత అందరినీ కలుపుకుని గ్రామ అభివృద్ధికి పని చేస్తానని వాగ్దానం చేశారు. ఈ ఎన్నికల్లో బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని నడికూడ ప్రజలను గోనెల శరత్ కోరారు.

# నేషనల్ హెరాల్డ్ కేసు కొట్టివేత బీజేపీ ప్రభుత్వానికి చావు దెబ్బ - కాంగ్రెస్ నేతలు

**వర్ధన్నపేట డిసెంబర్ 16, ప్రజా జ్యోతి :** నేషనల్ హెరాల్డ్ కేసును న్యాయస్థానం పూర్తిగా కొట్టివేయడం ద్వారా బీజేపీ ప్రభుత్వానికి చావు దెబ్బ తగిలిందని కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం, మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, బ్లాక్ అధ్యక్షుడు అభిడి రాజ్ రెడ్డి, సీనియర్ నాయకుడు పోషాల వెంకన్నగౌడ్ అన్నారు. మంగళవారం వర్ధన్నపేట క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం ఆధ్వర్యంలో కొందరు ముఖ్యులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, మోదీ సర్కార్ దురుద్దేశపూరితంగా మరియు చట్ట విరుద్ధంగా వ్యవహరించిందని తీవ్రంగా విమర్శించారు. యంగ్ ఇండియన్ కేసులో కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు సోనియా గాంధీ, శ్రీ రాహుల్ గాంధీ లపై ఈడీ చేపట్టిన విచారణ పూర్తిగా చట్ట విరుద్ధమని న్యాయస్థానం స్పష్టంగా తేల్చిందన్నారు. ఎఫ్.ఐ.ఆర్. లేకుండా కేసు ఉండదని, ఈడి కేసు పరిధికి అతీతమైనదని కోర్టు తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. గత దశాబ్దాలుగా మోదీ ప్రభుత్వం ప్రధాన ప్రతిపక్ష పార్టీపై రాజకీయ



ప్రేరేపితంగా సాగిస్తున్న ఈ విచారణ భారత ప్రజల ముందు పూర్తిగా బట్టబయలైందని తెలిపారు. ఈ కేసులో మనీలాండరింగ్ లేదని, నేరపూరిత ఆదాయం లేదని, ఆస్తుల బదిలీ లేదని కోర్టు స్పష్టం చేసిందన్నారు. ఇవన్నీ రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని వ్యాఖ్యానించారు. మోదీ, అమిత్ షా కుట్రలు ఈరోజు ఓడిపోయాయని, ప్రతి భారతీయుడి హక్కుల కోసం పోరాడటానికి కట్టుబడి ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని నాయకులు స్పష్టం చేశారు. అందుకే ధర్మమే గెలిచింది, అధర్మం ఓడిపోయింది అని వారు పేర్కొన్నారు.

# అర్హులైన వారికి త్వరలో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తాం



- రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖ
- వరంగల్ (తూర్పు) నియోజక వర్గంలో రూ.4 కోట్ల 10 లక్షల తో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు...
- ముఖ్యమంత్రి చేయు జీడి, ఐడిఓసి, ఇంటిగ్రేటెడ్ స్కూల్ లకు శంకుస్థాపనలు నిర్వహింపజేస్తామన్న మంత్రి....
- త్వరలో నిరుపేదలకు 2200 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ

**వరంగల్ తూర్పు 16 డిసెంబర్ ప్రజా జ్యోతి :** అరులైన వారికి త్వరలో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖ స్పష్టం చేశారు మంగళ వారం వరంగల్ (తూర్పు) నియోజక వర్గ పరిధి లోని 32,41 డివిజన్‌లలో రూ.4 కోట్ల 10 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్లు డ్రైన్ లు సైడ్ వాల్‌లు బాక్స్ డ్రైన్‌ల నిర్మాణానికి మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజక అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని గతంలో తాను శాసన సభ్యురాలుగా ఉన్నపుడు వేసిన రోడ్లు అని ప్రస్తుతం దెబ్బతిని పనికి రాకుండా పోయిన నేపథ్యంలో మేయర్, కమిషనర్ స్థానిక కార్పొరేటర్లు స్థానిక నాయకుల సహకారంతో



ఏక్కడ ఏ అవసరాలు ఉన్నాయో గుర్తించి వారి అవసరం మేరకు అంచనాలు తయారు చేసి వరంగల్ తూర్పు నియోజక వర్గం లో ప్రతి డివిజన్ లలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరిస్తున్నామని, హౌసింగ్ కు సంబంధించి అన్ని డివిజన్‌లలో అరులైన వారికి ఎల్ 1 కింద ఇప్పటికే ఇండ్లు కేటాయించడం జరిగిందని, కొంతమంది ఇండ్లు రాలేదు అని అడుగుతున్నారని, రీ వెరిఫికేషన్ కింద మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని వారిని కోరడం జరిగిందని అన్నారు. స్థలాలు ఉండి ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లను మంజూరు చేయడం, తమ వద్ద పెండింగ్‌లో ఉన్నాయని అలాంటి వారికి సహకారం అందిస్తామని, స్థలం లేని వారికి రెండు పడక గదుల గృహాలు కేటాయిస్తామని ఇందు కోసం డబుల్ బెడ్రూం గైడ్ లైన్స్ సిద్ధం చేస్తున్నామని దాని ప్రకారం 2200 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అందుబాటులో ఉన్నాయనిల్, త్వరలో ఇళ్లను కేటాయిస్తామని అన్నారు. ముఖ్యమంత్రి వరంగల్ నగరాన్ని రెండవ రాజధానిగా అభివృద్ధి చేస్తామన్న మాటకు కట్టుబడి ఉన్నారని, నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యుజీడి), వరంగల్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయం (ఐడిఓసి) ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రిని ఆహ్వానించ నున్నామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను మంజూరు చేయించుకుని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించుకోవడం జరుగుతుందని అన్నారు. రూ. 200 కోట్లతో నియోజక వర్గానికి రెసిడెన్షియల్ స్కూల్‌ను కేటాయించారని, నియోజక వర్గంలో స్థల లభ్యత లేకపోవడం వల్ల వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో గల స్థలాని ఎన్‌ఓసి ద్వారా తీసుకోవడానికి కలెక్టర్ క్లియరెన్స్ ఇచ్చారని ఆది టెండర్ దశలో ఉందని దానిని కూడా ముఖ్యమంత్రి చేతులతో పునాది రాయి వేసేలా చూస్తామని అన్నారు. ముఖ్యమంత్రి ఆలోచన విధానం నిరుపేదల సంక్షేమమేనని, విద్యను ప్రామాణికంగా తీసుకొని ముందుకెళ్లడమే కాకుండా క్రీడలను కూడా ప్రోత్సహిస్తూ అన్ని రంగాలలో ముందుకెళ్లడానికి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెలంగాణ రైజింగ్ సమ్మిట్ 2025 ను నిర్వహించి 2047 సం.వరకు మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ సాధన లక్ష్యంగా ముందుకు దూసుకెళ్తున్న తరుణంలో ప్రపంచ దేశాలన్నీ తెలంగాణ రాష్ట్రం వైపు చూస్తున్నాయని అన్నారు. దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపే దిశలో ముఖ్యమంత్రి పని చేస్తున్నారని అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటామని ప్రజల కోసం పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం అని, ప్రజాపాలనను కొనసాగిస్తూ ఎటువంటి అవినీతికి తావు లేకుండా ముందుకు వెళ్తున్నామని, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదల వల్ల నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం రూ.15 వేలు త్వరలోనే చెల్లిస్తుందని ఆశాభావం వ్యక్తం చేసిన మంత్రి తహసిల్దార్ల నుండి జాబితా సిద్ధం ఐన తరువాత పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో 41వ డివిజన్ పరిధి లోని నాగమయ్య గుడి ప్రాంతంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లును మంత్రి క్షేత్ర స్థాయిలో సందర్శించారు. వివిధ అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం సందర్భంగా శివ నగర్, వాటర్ ట్యాంక్ ప్రాంతంలో నిర్మిస్తున్న డక్ట్ డ్రైన్ పనుల స్థితి గతుల క్షేత్ర స్థాయిలో పరిశీలించిన మంత్రి పనుల పురోగతిని మేయర్ కమిషనర్‌లను అడిగి తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, కుడా చైర్మెన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, కార్పొరేటర్లు పల్లం పద్మ రవి పోశాల పద్మ స్వామి భోగి సువర్ణ సురేష్ బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్ సోమిశెట్టి ప్రవీణ్ కుమార్ చింతాకుల అనిల్ కుమార్ డిఆర్ఓ విజయ లక్ష్మీ ఈ ఈ సంతోష్ బాబు తహసిల్దార్ మహ్మద్ ఇక్బాల్‌డి ఈ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవం

**- ముఖ్య ముఖ్యఅతిథులు - గరికపాటి మోహన్ రావు,అజ్మీరా సీతారాం నాయక్, - అరూరి రమేష్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**

**నర్సంపేట డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి) :** నియోజకవర్గం, నర్సంపేట పట్టణ అధ్యక్షులు,గూడూరు సందీప్,నర్సంపేట మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీ నూతన పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జాతీయ కార్యవర్గ సభ్యులు గరికపాటి మోహన్ రావు, మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీరా సీతారాం నాయక్,మాజీ ఏమ్మెల్యే అరూరి రమేష్ ఏమ్మెల్యే కంటెస్టెడ్ అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి డాబబ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని జెండా ఆవిష్కరణ చేసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు



నిర్వహిస్తూ పార్టీని ముందుకు తీసుకెళ్తూ పార్టీ బలోపేతం చేస్తున్నారు, ఈ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి రాష్ట్ర పార్టీ తీసుకుంటుంది. ఇంకా నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు చేపడుతూ,రానున్న ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాలను కైవసం చేసుకునే దిశగా పార్టీ నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహ రాములు,జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, అజ్మీరా శ్రీను, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచందర్ రెడ్డి, జిల్లా నాయకులు,వివిధ మండలాల సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు, ప్రధాన కార్యదర్శులు, కమిటీ సభ్యులు, వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాలను సందర్శించిన సీపీ

**పరకాల, డిసెంబర్ 16, (ప్రజా జ్యోతి):** మూడవ విడత పంచాయతీ ఎన్నికల సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మంగళవారం దామెర, ఆత్మకూర్, శాయంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బ్యాలెట్ పత్రాల పంపిణీ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లను ఆయన సమీక్షించారు. బ్యాలెట్ పత్రాలను తరలించేటప్పుడు



అలాగే నేడు జరిగే మూడవ విడత ఎన్నికల వేళ ముందస్తు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీస్, ఎన్నికల సిబ్బందికి సీపీ కీలక సూచనలు చేశారు. పోలీస్ కమిషనర్ వెంట అదనపు డిసిపి బాల స్వామి, ఏ. ఎస్పీ శుభం, ఏసీపీ లు సతీష్ బాబు, సత్యనారాయణ, పరకాల ఆర్డిఓ డాక్టర్ నారాయణతో పాటు ఇన్స్ స్పెక్టర్లు, ఎస్. ఐలు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎంఈలు-స్టార్టప్ల కోసం జాతీయ స్థాయి డిజిటల్ మార్కెటింగ్ వర్క్‌షాప్

**హనుమకొండ, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి) :** సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వ ఆధ్వర్యంలో ఎంఎస్ఎంఈలు మరియు స్టార్టప్ల కోసం డిజిటల్ మార్కెటింగ్ మరియు ఈ-కామర్స్‌ను వ్యాపారంలో సమగ్రపరచడం" అనే అంశంపై జాతీయ స్థాయి వర్క్‌షాప్‌ను నిర్వహించనున్నారు. ఈ వర్క్‌షాప్ డిసెంబర్ 19, 2025 (శుక్రవారం) న ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు, హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్ లో జరగనుంది. ఈ కార్యక్రమంలో వ్యాపారాల్లో డిజిటల్ సాధనాల వినియోగం ద్వారా మార్కెటింగ్ సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం, కృత్రిమ మేధ (ఏ ఐ) ఆధారిత టూల్స్ ద్వారా ఉత్పాదకతను మరియు వినియోగదారులతో అనుసంధానాన్ని మెరుగుపరచడం వంటి అంశాలపై అవగాహన కల్పించనున్నారు. అలాగే ఓ యం డి ఎస్ సహా వివిధ ఈ-కామర్స్ వేదికల వినియోగంపై వ్యాపారాలు సిద్ధంగా మారేందుకు మార్గదర్శనం చేయనున్నారు. ఎంఎస్ఎంఈలకు మద్దతుగా అమలులో ఉన్న సేకరణ-మార్కెటింగ్ మద్దతు పియంఎస్ పథకంపై కూడా సమగ్ర సమాచారం అందించనున్నారు. ఈ వర్క్‌షాప్ ఎంఎస్ఎంఈలు, స్టార్టప్లకు డిజిటల్ వ్యాపార అవకాశాలను విస్తరించుకునేందుకు ఎంతో దోహదపడనుందని నిర్వాహకులు తెలిపారు. మరిన్ని వివరాలకు సంప్ర దించవలసినది. ఏం.నవీన్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్,లక్ష్మణ్ క్యాన్, జనరల్ మేనేజర్, జిల్లా పరిశ్రమల కేంద్రం, హనుమకొండ.

## ఎర్రగట్టుగుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన హుండీ లెక్కింపు



**హసన్‌పర్తి, డిసెంబర్-16(ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి ఎర్రగట్టుగుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. దేవాదాయ కమిటీ, ఆలయ అర్చకులు, కమిటీ సభ్యుల సమక్షంలో హుండీ లెక్కింపును చేపట్టారు. దేవస్థాన నియమావళి ప్రకారం ప్రతి మూడు నెలలకు ఒకసారి హుండీ లెక్కింపు నిర్వహిస్తామని ఆలయ అర్చకులు తెలిపారు. తాజా లెక్కింపులో గత మూడు నెలల ఆదాయం మొత్తం లక్ష ముప్పై రెండు వేల ఏడువందల నలభై రూపాయలుగా నమోదైనట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగట్టుగుట్ట చైర్మన్ ఆరెల్లి వెంకటస్వామి, మాజీ చైర్మన్ జన్ను రవీందర్, డైరెక్టర్ బిగుళ్ల సురేష్, ఆలయ నిర్వాహకులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## లోక రక్షకుని జన్మ వేడుక



**మహాముత్తారం,డిసెంబర్ 16. ప్రజాజ్యోతి :** గంగారం పిసిఐ సియోన్ ప్రార్థన మందిరంలో ఎంసిపిఎఫ్ సేవకుల ఆధ్వర్యంలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఎఫ్ ప్రెసిడెంట్ ఐతు. డేవిడ్ జనరల్ సెక్రటరీ అశోక్ కోశాధికారి ఆరమల్ల దైవకృపాకర్ మంథని నవీన్‌లు హాజరయ్యారు. దీనికి ముఖ్యఅతిథిగా పాస్టర్ జోసఫ్ పాల్గొని క్రిస్మస్ సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు జక్కయ్య లాలు నాయక్ శ్రావణ్, సంఘ పెద్దలు విశ్వాసులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

**రాయపర్తి డిసెంబర్ 16 ప్రజా జ్యోతి :** రాయపర్తి మండలం జయరాం తండా (ఎస్)గ్రామంలో మంగళ వారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుగులోత్ గౌస్ నాయక్ సమీప బంధువు గుగులోత్ మంగమ్మ మంగళవారం అనారోగ్యంతో



మరణించగా వారి పార్థివ దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి న రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, స్థానిక సర్పంచ్ రమేష్, పార్టీ నాయకులు బాలు నాయక్,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## రాయపర్తి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మహేంద్ర బిక్షపతిని సన్మానించిన వీరాభిమాని చెడుపాక్ నాగేష్



**రాయపర్తి డిసెంబర్ 16 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లారాయపర్తి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచిగా గారే సంహేద్ర బిక్షపతి గెలుపొందిన సందర్భంగా మంగళవారం సర్పంచ్ మహేంద్ర బిక్షపతి నివాసంలో సర్పంచి వీరాభిమాని చెడుపాక నాగేష్ ఆధ్వర్యంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గారే సంహేద్ర బిక్షపతి దంపతులను శాలువాతో సన్మానం చేశారు. సన్మానం చేసిన వారు చెడుపాక కుమారస్వామి, చెడుపాక నాగేష్, మంద యాకయ్య సునీత, వేమన, కలిసి సర్పంచిని సన్మానం చేశారు.

## విషాదంలో ఉన్న కుటుంబానికి వార్డ్ మెంబర్స్ అండ

**తరిగొప్పుల డిసెంబర్ 16 ప్రజాజ్యోతి :** బోత్తలపర్రే గ్రామానికి చెందిన భూక్య శ్రీకాంత్ (38) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా కుటుంబం తీవ్ర విషాదంలో ఉంది. ఈ కష్టసమయంలో గ్రామంలోని నూతనంగా ఏర్పడిన వార్డ్ మెంబర్స్ ముందుకు వచ్చి "మేమున్నాం" అంటూ మానవతా దృక్పథంతో



కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని భరోసా కల్పించి 7000 వెయ్యిల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వార్డ్ సభ్యులు మాట్లాడుతూ శ్రీకాంత్ కుటుంబానికి ఇది కష్టకాలం. మా వంతుగా చేసిన ఈ చిన్న సాయం వారికి కొంతైనా ధైర్యం కలగాలని ఆశిస్తున్నాం.

భవిష్యత్తులో కూడా అవసరమైన సహకారం అందిస్తాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్ మూడవత్ పావని-రాజ్ కుమార్, మూడవత్ తిరుపతి, మూడవత్ అనితరాజేష్, జరుపల రాజు, భూక్య కమల-తారాచంద్, భూక్య రాజు, భూక్య షీలా బంగులాల్‌తో పాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీకి నరసింహులు రాజీనామా

**ఆలేరు డిసెంబర్ 16 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన సిపిఎం పార్టీ నాయకులు మంగ నరసింహులు సిపిఎం పార్టీకి, ప్రాథమిక



సభ్యత్వానికి, పూర్తి కాలం కార్యకర్త పనికి రాజీనామా చేస్తున్నట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనం తరం విలేకరులతో మాట్లాడుతూ సిపిఎం జిల్లా కార్యదర్శి జాంగిర్ అవలంబిస్తున్న విధానాలు నచ్చక పార్టీకి రాజీనామా చేసినట్టు చెప్పారు. గత 35 సంవత్సరాలుగా పార్టీలో అనేక బాధ్యతలు నిర్వహించి వివిధ పార్టీల దాడులను తట్టుకుంటూ పార్టీలో పనిచేసిన నేను జిల్లా కార్యదర్శి చేస్తున్న గ్రూపు రాజకీయాల వల్ల పార్టీ మరింత నష్టపోయే పరిస్థితి ఉంది కాబట్టి పార్టీలు నాకు ఎలాంటి బాధ్యతలు ఇవ్వకుండా నన్ను వ్యక్తిగతంగా అవమానపరుస్తూ చర్యలు చేపడుతున్నాడు పార్టీ ఈ ప్రాంతంలో సంక్షోభ పరిస్థితుల్లో నేను పార్టీని కాపాడుకున్నాను కానీ ఇప్పుడు వ్యక్తిగతంగా అవమానాన్ని భరించలేక పార్టీని వీడుతున్నట్లు చెప్పారు.

## నిత్యవసర సరుకుల అందజేత

**ఆలేరు డిసెంబర్ 16 ప్రజా జ్యోతి:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు బహదూర్‌పేటకు చెందిన సంగి ఎల్లయ్య నివాసం విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధమైన విషయం తెలుసుకున్న సంఘమిత్ర సేవా సంస్థ బాధిత కుటుంబానికి అండగా నిలిచింది.సంస్థ చైర్మన్ బొట్ల



సంపత్ సహకారంతో బాధిత కుటుంబానికి నెలరోజులు సరిపడే నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా సంఘమిత్ర సేవా సమితి జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ కంతుల శంకర్ మాట్లాడుతూ, విపత్కర పరి స్థితుల్లో ఉన్న కుటుంబాలకు తమ సేవా సంస్థ ఎల్లప్పుడూ సహాయ సహ కారాలు అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుళ్ల సిద్దులు, వడ్డెమన్ నరేందర్, కుందే సంపత్, సంగి మైసయ్య, దొంతుల ఎల్లేష్, బీదని కొమ్మురయ్య, వస్పరి స్వామి, బాలస్వామి, , పల్లె మహేష్,రాయపురం సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించాలి:డాక్టర్ లింగమూర్తి వైద్యాధికారి

### ఆరోగ్య సిబ్బందికి కుష్టు వ్యాధి నిర్ధారణ గురించి అవగాహనంగా కార్యక్రమం

**తుంగతుర్తి, డిసెంబర్ 16,(ప్రజా జ్యోతి):**

కుష్టు వ్యాధిపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని రావులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ లింగమూర్తి అన్నారు.ఈ నెల 18 వ తేదీ నుండి 31 వ తేదీ వరకు నిర్వహించే కుష్టు వ్యాధి కేసుల అనుమానిత నిర్ధారణ కార్యక్రమం గురించి అరోగ్య సిబ్బంది కి,



ఆశ కార్యకర్తలకు అవగాహన మంగళవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లింగమూర్తి మాట్లాడుతూ... ప్రతి ఇంటింటికీ ఆశ కార్యకర్తలు వెళ్ళి స్పర్శ లేని రాగి రంగు మచ్చలను గుర్తించాలని,ఎవరైనా వ్యాధి బారిన పడితే సకాలంలో గుర్తించి వారికి యం. డి. టి. చికిత్స ద్వారా వైద్యం అందించి నట్లయితే కుష్టు వ్యాధి పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. వ్యాధి ముదిరినట్లైతే అంగవైకల్యం ఏర్పడుతుందని,ప్రజలు వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి రవి కుమార్, ఎం ఎల్ హెచ్ పి డా:విజయ్ కుమార్, ఫార్మసిస్ట్ శోభా రాణి,లేప్రసీ నోడల్ పర్సన్ గాజుల సోమన్న, హెల్త్ అసిస్టెంట్ నరసింహాచారి, ఎల్ డి కంప్యూటర్ నవీన్ కుమార్ ఏఎన్ఎం లు భారతి, స్వప్న , రజిత,కమల, స్వాతి, రూప, మౌనిక ఆఫ్రిన్ , శైలజ మణి, నాగలక్ష్మి అరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీహార్ ముఖ్యమంత్రిని భర్తరఫ్ చేయాలి

**భువనగిరి డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి)**

బీహార్ లో జరిగిన ఒక కార్యక్రమం లో ముస్లిం మహిళా,డాక్టర్ షమా పర్వీన్ కు అపాయింట్మెంట్ లెటర్ ఇచ్చే క్రమం లో మహిళా డాక్టర్ హిజాబ్ బురా ధరించి కార్య క్రమానికి వచ్చింది.. ముఖ్యమంత్రి



నితీష్ బలవంతం గా ఒక మహిళా అని చూడకుం డా తన చేతులతో బురా ను తొలగిం చడం జరిగింది.ప్రజా స్వామ్యం లో ఒకే ముఖ్య మంత్రి అయి ఉండి మహిళను అగౌరవ పరచడం చాలా, సిగ్గుచేటు అని వెంటనే ముఖ్య మంత్రి,పదవి నుండి అతడిని బర్తరఫ్ చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రిన్స్ చౌరస్తా వద్ద ముఖ్య మంత్రి దిష్టి బొమ్మను దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఇంతటి ఘాతుకానికి పాల్పడిన నితీష్ కుమార్ పై కేసులు నమోదు చేయాలనీ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు మొదల య్యాయని ఒక మహిళను కించ పరచడం రాజ్యాంగ విరుద్ధమని మండి పడ్డారు.వెంటనే రాష్ట్రపతి ద్రౌపతి ముర్మూ కలగ చేసుకొని ఒక మహిళను అవమానం చేసిన ముఖ్యమంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేసారు. ఇటువంటి సంఘటన లి పునరా వృతమైతే చర్యలు తీవ్రంగా ఉ ంటాయని ముఖ్యమంత్రి ని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ బలమే గ్రామాల అభివృద్ధి: సర్పంచ్, ఉప సర్పంచ్ లకు ఘన సన్మానం

**తుంగతుర్తి, డిసెంబర్ 16,(ప్రజా జ్యోతి):**

బిఆర్ఎస్ పార్టీ తరపున ఎన్నికైన సర్పంచ్ లు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఘనంగా సన్మానించింది.ఉ స్మానియా విద్యార్థి ఉద్యమ కెరటం, తెలంగాణ రాష్ట్ర తుంగతుర్తి నియోజకవర్గ తొలి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట పార్టీ శ్రేణుల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసి స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం నాటి



బిఆర్ఎస్ ప్రభుత్వం సహకారంతో మంజూరైన వందల ఆసుపత్రి భవన నిర్మాణ పనులు ఆగిపోవడంతో పరిశీలించి నిరసన వ్యక్త చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ... గ్రామ ప్రజలు బిఆర్ఎస్ పై పెట్టుకున్న నమ్మకమే ఈ విజయం అని పేర్కొన్నారు.నాటి బిఆర్ఎస్ పాలనలో గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని గుర్తుచేసుకుంటూ



ప్రజలు మరోసారి మనకు అవకాశం ఇచ్చారు. సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు ప్రజల ఆశలను నిలబెట్టేలా పనిచేయాలని నాయకులు సూచించారు.అదేవిధంగా గ్రామాల సమగ్ర అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ముందుండాలన్నారు. పార్టీ ఎండతో పాటు నియోజకవర్గ అభివృద్ధి పదార్థ డాక్టర్ ఖాదర్ కిషోర్ కుమార్ ఆఫీసులో ప్రజల ఆశీర్వాదం మీకు ఎల్లప్పుడూ ఉంటుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, దొంగరి శీను, పట్టణ అధ్యక్షుడు గోపగాని శ్రీను, మండల కమిటీ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాయకత్వానికి నిలువెత్తు నిదర్శనం

### ఘనంగా మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలు

**తుంగతుర్తి, డిసెంబర్ 16, (ప్రజా జ్యోతి):**

ప్రజాసేవ, నియోజకవర్గ అభివృద్ధి రాజకీయాలకు చిరునామాగా నిలిచిన వేడుకలు తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.



మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.
ఉస్మానియా విద్యార్థి ఉద్యమ కెరటం, తెలంగాణ రాష్ట్ర నియోజకవర్గ తొలి శాసనసభ్యులు, తాజా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ జన్మదిన ఈ మేరకు మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి మాట్లాడారు. గత పదేండ్ల కిషోర్ కుమార్ పాలనలో నియోజకవర్గానికి అందించిన అభివృద్ధి పనులను పార్టీ శ్రేణులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తులను ప్రజల తరపున పోరాటాలకు ఆయన మార్గ నిర్దేశం అవసరమని నాయకులు వ్యాఖ్యానించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లోనీ రోగులకు పండ్లు పంపిణీ చేసి వంద పడకల అస్పత్రి నిర్మాణ పనులు ఆగిపోవడంతో పరిశీలించారు. నిధుల కొరత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని, ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆగిపోయిన నిర్మాణ పనులను పూర్తిచేసే ప్రజలకు అందుబాటులో తేవాలని వారి డిమాండ్ చేశారు. లేదంటే ప్రజా ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగానీ రాములు గౌడ్, దొంగరి శీను, గోపగాని శ్రీను, మండల కమిటీ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ యూనివర్సిటీలో గాదరి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలు

**నార్కట్ పల్లి, డిసెంబర్ 16 ( ప్రజా జ్యోతి ):**

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉద్యమాల కేంద్రంగా తెలంగాణ రాష్ట్ర సాధనకై తన జీవితాన్ని అంకితం చేసిన విద్యార్థి ఉద్యమ నేత, తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ జన్మదిన




వేడుకలు మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రధాన గేటు వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఓయూ వేదికగా అనేక ఉద్యమాలు నిర్వహించి, చేలు జీవితాన్ని కూడా అనుభవించిన ఉద్యమ కెరటం అని బిఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి గాదశివకుమార్, యూనివర్సిటీ అధ్యక్షులు వాడపల్లి నవీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్, దినేష్, పాల్గొన్నారు.

# ఎర్రజెండా వీడని కమ్యూనిస్టు యోధుడు కన్నుమూత

### కమ్యూనిస్టు దిగ్గజం మూరగుండ్ల లక్ష్మయ్య అనారోగ్యంతో మృతి

**తుంగతుర్తి, డిసెంబర్ 16, (ప్రజా జ్యోతి):**

ఎర్రజెండా ఆశయాలను జీవితాంతం ఒడిసి పట్టుకున్న కమ్యూనిస్టు యోధుడు,తుంగతుర్తి ప్రాంతంలో దొరలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించి ప్రజల హక్కులు కార్మికుల సంక్షేమం కోసం అహర్నిశలు పోరాడిన కమ్యూనిస్టు దిగ్గజం మూర గుండ్ల లక్ష్మయ్య అనారోగ్యంతో కన్నుమూశారు. మద్దిరాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామానికి చెందిన లక్ష్మయ్య ఇటీవల వయోభారంతో అనారోగ్యానికి గురై హైదరాబాదులో అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు.ఈయన తుంగతుర్తి నియోజకవర్గంలో సుదీర్ఘకాలంగా సిపిఎం పార్టీలో పని చేస్తూ నియోజకవర్గానికి డివిజన్ కార్యదర్శిగా, జడ్పిటిసి గా పార్టీని అభివృద్ధి చేయడంలో కీలకపాత్ర వహించారు. ఒకవైపు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు భీమ్ రెడ్డి నరసింహారెడ్డి, మల్లు వెంకట నరసింహారెడ్డి, శిష్యుడుగా ఉంటూ మల్లు స్వరాజ్యం అడుగుజాడల్లో నడుస్తూ అహర్నిశలు సిపిఎం పార్టీ అభివృద్ధికి




గ్రామ గ్రామాన కృషి చేశాడు. 2007 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీతో ఒత్తులో భాగంగా తుంగతుర్తి జడ్పిటిసి గా ఎన్నికయ్యారు.అనంతరం అన్ని మండలాల్లో సిపిఎం పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తూ ప్రజాప్రతినిధులను గెలిపించేందుకు తన వంతు కృషి చేశాడు.2018లో కొన్ని కారణాలవల్ల ఆయన సిపిఎం పార్టీ నుండి బయటకు వచ్చి సిపిఐ పార్టీలో చేరారు, తాను నమ్మిన సిద్ధాంతం కోసం చివరి శ్వాస వరకు ఎర్రజెండా నీడలో పనిచేశారు.నిత్యం ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తూ భూస్వాముల కబంధహస్తాల్లో ఉన్న భూములను విడిపించి పేద రైతుల పట్టాల కోసం నిరంతరం పోరాటాలు చేశారు.తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా పనిచేశారు. ఆయన మృతికి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా సమితి గౌరవ అధ్యక్షులు కొప్పోజు సూర్యనారాయణ,వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లు ప్రసాద్, దొడ్డ వెంకటయ్య, కంబాల శ్రీనివాస్, మామిడి నరసయ్య, జక్కుల రమేష్, శ్రీకాంత్, పాపిరెడ్డి, తుంగతుర్తి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ సంతాపం వ్యక్తం చూశారు.

## వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ పదవికి రాజీనామా

**నార్కట్ పల్లి, డిసెంబర్ 16 ( ప్రజా జ్యోతి):**

నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం, కొండపాక నీగూడెం గ్రామానికి చెందిన దాసరి మల్లేష్ యాదవ్ ప్రస్తుతం వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గా ఉండి, స్థానిక సంస్థల ఎన్నికలలో బి ఆర్ ఎస్



పార్టీ సర్పంచ్ గా అత్యధిక మెజార్టీతో గెలుపొందాను. కావున మార్కెట్ డైరెక్టర్ పోస్ట్ కి రాజీనామా చేస్తున్నానని మంగళవారం పీఏ సిఎస్ ఎల్లారెడ్డి గూడ సెక్రటరీ అధ్యక్షులకు రాజీనామ పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రేగట్టె నారాయణరెడ్డి, కొండపాక నీ గూడెం ఉపసర్పంచ్ మేక వెంకట్ రెడ్డి, చిల్లంశెట్టిఉపేందర్ పాల్గొన్నారు.

# మూడో విడత ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

**ఎన్నికలలో తప్పు చేస్తే కఠిన చర్యలు**


**ఎలాంటి తప్పులకు అవకాశం లేకుండా మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ డిసెంబర్ 16(ప్రజా జ్యోతి ప్రతినిధి ):**

ఎలాంటి తప్పులకు అవకాశం లేకుండా మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పోలింగ్ సిబ్బందికి సూచించారు. మంగళవారం ఆమె దేవరకొండ లో మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన డిఆర్సి కేంద్రాన్ని సందర్శించారు. ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని, పోలింగ్ సిబ్బంది సకాలంలో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలను చేరుకొని అవసరమైన ఏర్పాట్లు ముందే చేసుకోవాలని కలెక్టర్ చెప్పారు.
ఎన్నికలలో తప్పు చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి పొరపాట్లు జరగకూడదని, ముఖ్యంగా పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ కంపార్ట్మెంట్ కిటికీలకు దూరంగా ఏర్పాటు చేయాలని, అలాగే సరైన విధంగా వెలుతురు ఉండేలా చూసుకోవాలన్నారు. పోలింగ్ బూత్ లో ముగ్గురు కంటే మించి ఓటర్లు ఉ ండకూడదని తెలిపారు. పోలింగ్ పూర్తి అయిన తర్వాత మధ్యాహ్నం 2 గంటలకు తప్పనిసరిగా ఓట్ల లెక్కింపు ప్రారంభించాలని, లెక్కింపు పూర్తయిన తర్వాత ఎన్నికల ఫలితాలను వెంటనే ప్రకటించాలన్నారు. పోలైన బ్యాలెట్ల తో పాటు, పోల్ కానీ బ్యాలెట్లు సైతం పూర్తిగా కాపాడే బాధ్యత స్టేజ్ -2 ఆర్ ఓ లపై ఉందన్నారు. ఈ






సందర్భంగా ఆమె టెండర్ ఓట్ల ప్రాముఖ్యతను, టెండర్ ఓట్ల ప్రక్రియ విధానాన్ని తెలియజేశారు. పోలింగ్ కేంద్రం లే-అవుట్ పరిశీలించిన తర్వాత అతిపెద్ద రెండవ గదిని కౌంటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. కౌంటింగ్ సందర్భంగా ఏజెంట్లకు కౌంటింగ్ టేబుల్ కి మధ్యలో బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని చెప్పారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ సాధ్యమైనంత త్వరగా కౌంటింగ్ పూర్తిచేయాలని, కౌంటింగ్ లో జాప్యం జరిగితే చీకటి పడి తప్పులు జరిగేందుకు ఆస్కారం ఉ ందని, అందువల్ల కౌంటింగ్ కు సాధ్యమైనన్ని ఎక్కువ టేబుళ్లు ఏర్పాటు చేయాలని, అలాగే ప్రతి పోలింగ్ కేంద్రంలో ప్రహరీ లేకుంటే తాత్కాలిక కంచె వేసుకోవాలని, సాధ్యమైనంత త్వరగా ఎన్నికలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ పోలింగ్, కౌంటింగ్ లపై సూచనలు చేశారు. దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, డిపిఓ వెంకయ్య, జెడ్పిసిఈఓ శ్రీనివాస రావు, ఇతర అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా ఆమె పోలింగ్ సిబ్బంది దగ్గరకు వెళ్లి వారితో మాట్లాడడమే కాకుండా బ్యాలెట్ బాక్సులను ఓపెన్ చేయించారు. అంతకు ముందు ఆర్ డి ఓ కార్యాలయంలో 17 న జరగనున్న 3 వ విడత ఎన్నికలకు ఆయా మండలాలకు కేటాయించే జిల్లా అధికారులు, ప్రత్యేకధికారుల, ఎం పి ఓ ల నియామకం పై చర్చించారు.

# మాదకద్రవ్యాల నియంత్రణ

పోస్టర్ను ఆవిష్కరించిన వైస్ ఛాన్సలర్ యాదగిరి రావు



**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 16 (ప్రజా జ్యోతి)** తెలంగాణ విశ్వవిద్యాలయంలో మంగళవారం మాదకద్రవ్యాల నియంత్రణ అంశంపై పోస్టర్ను విడుదల చేసిన తెలంగాణ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య టి యాదగిరి రావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల పట్ల జాగ్రత్తగా ఉండేలా చర్యలు తీసుకోవాలని దీని పట్ల గౌరవనీయులైన ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి చాలా సీరియస్ గా ఉన్నారని ఎట్టి పరిస్థితుల్లోనూ వీటి పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని విద్యార్థినీ విద్యార్థుల్లో అవగాహన సదస్సు నిర్వహించాలని సూచించారు. దానికి సంబంధించిన పోస్టులను అవగాహన కొరకు తెలంగాణ వర్సిటీ అన్ని వసతి గృహంలోనూ గోడలపై అతికించాలని వీటిని చూసినప్పుడల్లా విద్యార్థినీ విద్యార్థులకు చెడు అలవాట్లపై ధ్యాస వెళ్లకుండా ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా విద్యార్థిని విద్యార్థులకు అర్థమయ్యేలా తెలియజేయాలని తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎం యాదగిరి మాట్లాడుతూ.. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా మన వంతు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ వార్డెన్ ఆచార్య రవీందర్ రెడ్డి. ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ ఆఫీసర్ అపర్ణ. పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య సంపత్ కుమార్, తెలంగాణ వర్సిటీ వసతి గృహాల వార్డెన్స్ డా " గంగా కిషన్. డా " కిరణ్ రాథోడ్. డా " జోష్ణ మరియు హెల్త్ సెంటర్ ఇన్చార్జి డా " గోపిరాజు పోస్టర్ ఆవిష్కరణ పాల్గొన్నారు

## ఎమ్మెల్యే భూపతి రెడ్డిని కలిసిన గడ్కోల్ నూతన ప్రజాప్రతినిధులు





**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 16 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలం గడ్కోల్ గ్రామానికి చెందిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్ సంద్ర శంకర్, ఉప సర్పంచ్ రొక్కం సంపత్ రెడ్డి, వార్డు సభ్యులు మంగళవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై ఎమ్మెల్యేతో వారు చర్చించారు. గడ్కోల్ గ్రామంలో త్రాగునీటి సమస్యలు, అంతర్గత రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ, వీధిదీపాల ఏర్పాటు,పాఠశాలలు%-%అంగన్వాడీ కేంద్రాల మౌలిక వసతులపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అలాగే గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులకు ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందించాలని కోరారు. ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేయాలని, గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి, వార్డు నెంబర్లు వేల్పూర్ గంగారెడ్డి, గంభీరావుపేట్ అఖిల్, తలారి హేమంత్, మేకల సంధ్య, బాణవత్ లక్ష్మి, భూక్య గంగాధర్, కొమ్మేటి గంగాధర్, గడ్కోల్ గ్రామానికి చెందిన నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కులాస్పూర్ నూతన సర్పంచ్ జనార్దన్ రెడ్డికి శుభాకాంక్షలు

– మండల మైనార్టీ అధ్యక్షుడు అబ్దుల్ అమిద్





**నిజామాబాద్ రూరల్ :డిసెంబర్, 16 (ప్రజా జ్యోతి)** మోపాల్ మండలం కులాస్పూర్ గ్రామ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన జనార్దన్ రెడ్డికి మండల మైనార్టీ అధ్యక్షుడు అబ్దుల్ ఆమిద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన సాగిస్తూ కులాస్పూర్‌ను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలని ఆకాంక్షించారు. గ్రామాభివృద్ధి, సామాజిక సమరసత, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా నూతన సర్పంచ్ కృషి చేయాలని సూచించారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట పీహెచ్‌సీలో ఎల్సిడిసి కార్యక్రమంపై శిక్షణ

**రాజంపేట డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి)** రాజంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ విజయ మహాలక్ష్మి ఆధ్వర్యంలో ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా కార్యకర్తలకు ఎల్సిడిసి కార్యక్రమంపై శిక్షణ నిర్వహించారు. ఈ నెల 18వ తారీఖు నుంచి ప్రారంభమయ్యే ఎల్సిడిసి కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి అవసరమైన సూచనలు, విధివిధానాలను ఆరోగ్య సిబ్బందికి వివరించారు. కుష్టు వ్యాధి నిర్ధారణ కోసం ఈ నెల 18వ తారీఖు నుంచి 31వ తారీఖు వరకు ప్రతి ఇంటికి వెళ్లి శరీరంపై మచ్చలు ఉన్న వ్యక్తులను గుర్తించి, వారిని సంబంధిత వైద్యులకు చూపించి నిర్ధారణ చేయించాలని కార్యకర్తలకు డాక్టర్ విజయ మహాలక్ష్మి సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా కుష్టు వ్యాధిని తొలిదశలోనే గుర్తించి సరైన చికిత్స అందించవచ్చని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో 22 మంది ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, డాక్టర్ సంగీత, సూపర్వైజర్ మొహమ్మద్ మంజూర్, గంగామణి, ఫార్మసిస్ట్ పద్మ, స్టాఫ్ నర్స్ ఇందిరా, ల్యాబ్ టెక్నిషియన్ సంతోష్, డీఈఓ బాలు పాల్గొన్నారు.




# నిజామాబాద్ రూరల్ మండలాలు నూతన ప్రజాప్రతినిధులకు మార్గదర్శకం

– కొత్తగా ఎన్నుకోబడ్డ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్ల బాధ్యతలు విధివిధానాలు




**నిజామాబాద్ రూరల్ డిసెంబర్ 16 ప్రజా జ్యోతి** నిజామాబాద్ రూరల్ మండలాల్లో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజల విశ్వాసంతో కొత్తగా ఎన్నుకోబడ్డ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు గ్రామాభివృద్ధికి కీలక పాత్ర పోషించాల్సి ఉంటుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో గ్రామపంచాయతీనే మౌలిక యూనిట్ కావడంతో, ఈ ప్రజాప్రతినిధుల బాధ్యతలు మరింత కీలకంగా మారాయి.

**సర్పంచ్ బాధ్యతలు**

గ్రామపంచాయతీకి సర్పంచ్ ప్రధాన కార్యనిర్వాహకుడిగా వ్యవహరించాలి. గ్రామ సభలను సమయానుసారం నిర్వహించి ప్రజల సమస్యలను వినడం, అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడం, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చూడడం ప్రధాన కర్తవ్యంగా ఉంటుంది. త్రాగునీరు, పారిశుధ్యం, రహదారులు, వీధిదీపాలు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. గ్రామపంచాయతీ నిధుల వినియోగంలో పారదర్శకత పాటిస్తూ రికార్డులు సక్రమంగా నిర్వహించాల్సిన బాధ్యత సర్పంచ్‌పై ఉంటుంది.

**ఉప సర్పంచ్ పాత్ర**

సర్పంచ్‌కు సహాయకుడిగా ఉప సర్పంచ్ కీలకంగా వ్యవహరిస్తారు. సర్పంచ్ లేనప్పుడు ఆయన విధులను నిర్వర్తించాలి. గ్రామాభివృద్ధి పనుల్లో పర్యవేక్షణ, కమిటీల సమన్వయం, ప్రజలతో నిరంతర సంబంధం కొనసాగించడం ఉప సర్పంచ్ బాధ్యతల్లో భాగం.

**వార్డు సభ్యుల విధులు**

ప్రతి వార్డు సభ్యుడు తన వార్డు పరిధిలోని సమస్యలను గుర్తించి గ్రామపంచాయతీ దృష్టికి తీసుకెళ్లాలి. ప్రజల అవసరాలను సభల్లో ప్రస్తావించడం, అభివృద్ధి పనుల అమలును పర్యవేక్షించడం, పథకాల లబ్ధిదారుల ఎంపికలో న్యాయం జరిగేలా చూడడం వార్డు మెంబర్ల ప్రధాన విధులు. ప్రజలతో నిరంతరం సంప్రదింపులు కొనసాగిస్తూ గ్రామ పాలనకు వార్డు స్థాయి నుంచి బలం చేకూర్చాలి.

**విధివిధానాలు %-% తప్పనిసరి పాటించాల్సిన అంశాలు**

గ్రామ సభలు, ప్రత్యేక సమావేశాలు నిబంధనల ప్రకారం నిర్వహించాలి. తీర్మానాలు స్పష్టంగా నమోదు చేయాలి. ప్రభుత్వ ఆదేశాలు, పంచాయతీ రాజ్ చట్టం మేరకు వ్యవహరించాలి. ఏకపక్ష నిర్ణయాలకు దూరంగా ఉంటూ సమష్టి నిర్ణయాలతో ముందుకు సాగాలి.

**అభివృద్ధే లక్ష్యం**

గ్రామాభివృద్ధి, సామాజిక న్యాయం, పారదర్శక పాలననే లక్ష్యంగా కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు పని చేయాల్సి ఉంటుంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నడుచుకుంటేనే గ్రామపంచాయతీ వ్యవస్థ బలోపేతమవుతుందని అధికారులు సూచిస్తున్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నిజాయితీతో విధులు నిర్వహించడమే కొత్త ప్రజాప్రతినిధుల ముందున్న ప్రధాన సవాలుగా నిలుస్తోంది.

# సర్పంచులకు పెద్దపులి సవాల్..!

– పెద్దమల్లారెడ్డి గ్రామంలో ఆవును చంపిన పులి





**భిక్కనూరు, ప్రజా జ్యోతి :** కామారెడ్డి జిల్లాలో పెద్దపులి ప్రవేశించి హడలెత్తిస్తోంది. జనం పెద్దపులి సంచారంతో భయకంపితులవుతున్నారు. జిల్లా చరిత్రలోనే సుమారు ఆరు దశబ్దాలుగా పెద్ద పులి ఉనికి లేకపోగా ఇప్పుడు ఈ విషయం ఆసక్తిగొల్పుతుంది. ఉమ్మడి నిజామాబాదు జిల్లాలోనే లేని పెద్దపులి కామారెడ్డి జిల్లాలోకి ఎలా ప్రవేశించింది అనేది అటవీ అధికారులకు సవాల్ గా మారింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కవ్వాల్ టైగర్ రిజర్వు నుండి వందల కిలోమీటర్ల దాటి కామారెడ్డి జిల్లాలోకి ప్రవేశించి ఉంటుందనేది తెలియవచ్చింది. ఇదిలా ఉండగా పెద్దపులి సంచారం కామారెడ్డి జిల్లాలోని దోమకొండ, భిక్కనూరు, బీబీపేట, మాచారెడ్డి తదితర మండలాల పరిధిలోని గ్రామాల ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది. కోతులను నివారిస్తామని హామీలిచ్చి గెలిచిన కొత్త సర్పంచులు ఇంకా కొలువుదీరక ముందే పెద్దపులి సంచారం సవాల్ విసురుతోంది. గత మూడు రోజులుగా అంబారీపేట మొదలుకొని సంగమేశ్వర్, కాచాపూర్ గ్రామాల మీదుగా పెద్దమల్లారెడ్డి గ్రామం వరకు సంచరించినట్లు అటవీ అధికారులు చెపుతున్నారు. ఆయా గ్రామాల్లోని పశువుల కొట్టాలపై దాడి చేసి పశువులను చంపుతుంది. దీంతో ప్రజలు బీతావహులవుతున్నారు. తాజాగా పెద్దమల్లారెడ్డి గ్రామాన్ని మంగళవారం అటవీ అధికారులు సందర్శించారు. ఆవు యజమానికి నష్ట పరిహారం ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. తక్షణ సహాయం కింద ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అటవీ సిబ్బంది పులి పాదముద్రలను సేకరించి పెద్దపులిగా నిర్ధారించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడి ముందు జాగ్రత్తలు తీసుకునే విషయాలపై అవగాహన కల్పించారు.

# మూడవ విడత ఎన్నికలకు సర్వం సిద్ధం

- డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి బస్సుల ద్వారా పోలింగ్ కేంద్రాలకు తరలుతున్న ఎన్నికల సామాగ్రిని దగ్గరుండి పరిశీలించిన కలెక్టర్
- పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 16. (ప్రజాజ్యోతి)** బాన్సువాడ, బిచ్కుంద, జుక్కల్ మండలాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన. 2వ సాధారణ గ్రామ పంచాయితీ ఎన్నికలలో భాగంగా నేడు బుధవారం 17వ తేదీన నిర్వహించే మూడవ విడత ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాలకు సిబ్బందితో పాటు ఎన్నికల సామాగ్రి బస్సుల ద్వారా తరలించడం జరిగిందనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికలు సజావుగా జరిగేందుకు అన్ని సిద్ధం చేసినట్లు తెలిపారు. విధులు నిర్వహించే అధికారులు పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని , ఏమైన సమస్యలు ఎదురైతే తక్షణమే ఉన్నతాధికారులకు తెలియజేయాలని అన్నారు. బాన్సువాడ నియోజకవర్గం లోని బాన్సువాడ మండలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, బిచ్కుంద మండలం, జుక్కల్ మండలాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు, సిబ్బంది తమకు ఇచ్చిన పోలింగ్ సామాగ్రిని చెక్ లిస్ట్ లో చూసుకోవాలని, ఆయా గ్రామ పంచాయతీ లలోని పోలింగ్ స్టేషన్లకు చేరుకున్న తర్వాత పోలింగ్ నిర్వహణకు అవసరమైన ప్రతి ఒక్క వస్తువును తమ వద్ద ఉంచుకోవాలన్నారు. రిజర్వ్ కౌంటర్లో ఎంతమంది అధికారులు రిపోర్టు చేసారో పరిశీలించి, అవసరమైన గ్రామ పంచాయితీలలో వారు విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. స్పెషల్ కౌంటర్లో బ్యాలెట్ పేపర్స్ తో పాటు పోలింగ్ కు అవసరమైన వివిధ ఫారాలను, కవర్లను, ఇతర సామాగ్రిని సరిచూసుకోవాలి, పోలింగ్ విధులు నిర్వర్తించే అధికారులు డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో రిపోర్టింగ్ చేశాక రూట్ వారీగా సంబంధిత గ్రామ పంచాయతీలకు పోలింగ్ మెటీరియల్ తో వెళ్లేందుకు జోనల్ అధికారులు సహకరిస్తారన్నారు. ఎన్నికల సిబ్బంది తమకు కేటాయించిన ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకొని బుధవారం ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పోలింగ్ విధులు నిర్వహించే అధికారులు తమకు కేటాయించిన గ్రామ పంచాయతీలకు వాహనాల్లో తరలి వెళ్లే సమయం నుంచి కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేసి తిరిగి రిసెప్షన్ కేంద్రానికి వచ్చేవరకు అవసరమైన పోలీస్ బందోబస్తు నియమించినట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవడం జరిగిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, సీఈఓ చందర్ ఎన్నికల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శివాయిపల్లి సర్పంచ్‌కు ఎమ్మెల్యే సన్మానం



**రాజంపేట డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల పరిధిలో నూతనంగా ఎన్నికైన శివాయిపల్లి గ్రామ సర్పంచ్ బక్కి సంధ్య, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లను భారతీయ జనతా పార్టీ కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా గ్రామ అభివృద్ధి కోసం సమిష్టిగా పనిచేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు బీజేపీ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సర్పంచ్, పాలకవర్గం బాధ్యతగా పనిచేయాలని కోరారు. సర్పంచ్ బక్కి సంధ్య మాట్లాడుతూ తమపై విశ్వాసం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజలకు అందుబాటులో ఉండే పాలన అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్‌తో ఢీకొట్టి హత్యాయత్నం ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

– ట్రాక్టర్ స్వాధీనం, నిందితుడి అరెస్టు రిమాండ్‌కు తరలింపు



**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 16. (ప్రజాజ్యోతి)** ఎల్లారెడ్డి మండలం సోమార్ పేట్ గ్రామంలో పంచాయతీ ఎన్నికల అనంతరం చోటుచేసుకున్న ఘటనపై ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఎన్నికల్లో ఓడిన అభ్యర్థి బిట్ల బాలరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం నాడున హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ప్రత్యర్థి వర్గానికి చెందిన కురుమ చిరంజీవి ట్రాక్టర్‌తో పిర్యాది మరియు అతనితోపాటు అక్కడ ఉన్న వ్యక్తులపైకి తీసుక వచ్చి హత్యాయత్నానికి ప్రయత్నించగ గంజి భారతి, బండమీద బాలమణులకు తీవ్ర గాయాలు కాగా, పద్మ సత్తవ్వ, తోట శారద, గంజి అద్విత్ లు మరియు పిర్యాది గాయపడ్డారు. ఈ ఘటనపై ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో కేసు నం. 234/2025 కింద బి.ఎన్.ఎస్ సెక్షన్లు 109, 351(రెండు) ఆర్ డబ్ల్యు మూడు(5) ప్రకారం కేసు నమోదు చేసి నిందితుడు అగు కురుమ చిరంజీవిని సోమవారం నాడు అరెస్టు చేసి అదే రోజున రిమాండ్ కు తరలించడం జరిగింది. అదేవిధముగా హత్యాయత్నానికి ఉపయోగించిన ట్రాక్టర్‌ను కూడా సీజ్ చేయడం జరిగింది.

# ఎన్నికల సిబ్బందికి సౌకర్యాలు కల్పించకుంటే మరో పోరాటం

– టీఎస్ యుటిఎఫ్రాష్ట్ర కార్యదర్శి వై జ్ఞాన



**మంజరి నారాయణఖేడ్ డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి)** గ్రామపంచాయతీ ఎన్నికలు మూడో విడత లో పాల్గొంటున్న ఎన్నికల సిబ్బందికి డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్ సెంటర్స్ లో సరిపడా భోజనాలు, తిరుగు ప్రయాణ ఏర్పాట్లు చేయాలని టి ఎస్ యు టి ఎఫ్ సంగారెడ్డి జిల్లా కమిటీ పక్షాన ఎన్నికల అధికారులు కు మెమోరాండం ఇవ్వటం జరిగిందని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వై జ్ఞాన మంజరి తెలిపారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వై జ్ఞాన మంజరి మాట్లాడుతూ..... ఎన్నికల సిబ్బందికి సౌకర్యాలు కల్పించకుంటే మరో పోరాటం చేస్తామని, ఎన్నికల విధులకు హాజరైనటువంటి సిబ్బందికి నారాయణఖేడ్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో సరిపడా భోజనాలు ఏర్పాటు చేయనందున ఎన్నికల సిబ్బంది తీవ్ర అవస్థలకు గురయ్యారు. నేడే రిసీవింగ్ సెంటర్ వద్ద నైనా ఇబ్బందులు లేకుండా తగినంత భోజనం ఏర్పాట్లు చేయాలని అదే విధంగా సుదూర ప్రాంతాలైన హత్నూర, పటాన్చెరు, గుమ్మడిదల ,జిన్నారం, మగడం పల్లి ,కోహిర్ తదితర ప్రాంతాల నుండి హాజరైన ఎన్నికల సిబ్బందికి తిరుగు ప్రయాణంలో బస్సులు ఏర్పాటు చేయాలని, రిజర్వు సిబ్బందికి ఎన్నికల నిబంధనల ప్రకారం రెమ్యూనరేషన్ చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు కే అశోక్ ,జిల్లా కోశాధికారి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి నరేష్, నాయకులు మాణిక్యం, విజయ్ కుమార్, స్వప్న, రాజు, సాయిలు, పాలాభిషేకం తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పెద్ద నాయకులు
# ప్రచారం చేస్తే విజేతలు పెరిగేవారా?

– దిక్కు లేక ఓడిపోయిన అభ్యర్థులు – తాంబూలాలు ఇచ్చాము కనుక చావండి




**రామాయంపేట డిసెంబర్ 16 ప్రజా జ్యోతి** స్థానిక ఎన్నికలు రాష్ట్ర దేశ రాజకీయాలకు పునాదులు వంటి వి స్థానిక ఎన్నికలు గ్రామపంచాయతీలు రేపటి శాసనకర్తలకు సోపానాలు అధికార ప్రతిపక్ష పార్టీ కానీ స్థానిక ఎన్నికలకు ఆస్కారం లేకున్నా రాజకీయ పార్టీ తరపున అభ్యర్థులకు మద్దతు ఉంటేనే వారికి ఓటు బ్యాంకు ఏర్పడుతుంది రామాయంపేట మండలంలో అధికారం ఉన్న కాంగ్రెస్ పార్టీకి బిజెపి టిఆర్ఎస్ పార్టీలు తమ అభ్యర్థులను గెలిపించుకొని దీటైన జవాబు ఇచ్చారని పరిశీలకులు అంటున్నారు రామయంపేట స్థానికంగా ఉన్న నాయకులు అభ్యర్థులను ఎంపిక చేయడంలో పూర్తి బాధ్యత వహించిన ప్రచారం చేయడానికి వారివే నూ దన్నులుగా లేకపోవడంతో కూడా బలపరిచిన అభ్యర్థులు ఓడిపోయామని ఆవేదం చెందుతున్నారు స్థానికంగా ఉన్న నాయకులు వారికి బాసటగా నిలిచి వారి వారి గ్రామాల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహించకపోవడం పట్ల కూడా ఓడిపోయిన కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు ఆవేదన చెందుతున్నారు ఎమ్మెల్యే తరుపున మైనంపల్లి హనుమంతరావు స్వయంగా కొన్ని గ్రామాల్లో స్వయంగా తిరిగారు మాత్రమే ప్రచారం చేశారు సోత కాక నాయకులకు మండలంలో గుర్తింపు ఉన్న స్థానికంగా ఉన్న పెద్ద నాయకులు ప్రచారం చేయకపోవడం విచారకరమని ఓడిపోయిన అభ్యర్థులు వాపోతున్నారు.

# శ్రీ సరస్వతి విద్యాపీఠం నిర్మాణానికి భూదానం చేసిన దాత




**అల్లాదుర్గం డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. శ్రీ సరస్వతి విద్యాపీఠం పాఠశాల నిర్మాణానికి దాత శ్రీ బాలాజీ తాండ్లే 10 గంటల భూమిని విరాళంగా ఇచ్చాడు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని ఐ.బి చౌరస్తాలో సరస్వతి శిశు మందిర్ పాఠశాల నిర్మాణానికి గ్రామ పెద్దలు సమక్షంలో మంగళవారం పురోహితులు ప్రవీణ్ శర్మ భూమి పూజ నిర్వహించారు. సందర్భంగా సమావేశం నిర్వహించి పాఠశాల నిర్మాణానికి కార్యచరణ, ప్రణాళిక, తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో విద్యాపీఠం సంఘటన కార్యదర్శి పథకామూరి శ్రీనివాసరావు, సంగారెడ్డి విభాగ్ ప్రముక్ జై మహేందర్ రెడ్డి, మండల నాయకులు శేషారెడ్డి, కంచరి బ్రహ్మం, బసన్న గారి బలరాం, మద్దూరి సురేష్ గౌడ్ , బేతయ్య, కాల రాములు తదితరులు పాల్గొన్నారు.

# డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలించిన కలెక్టర్

**కొండపాక డిసెంబరు 16 ( ప్రజా జ్యోతి ):–** మూడో విడత పంచాయతీ ఎన్నికలకు కొండపాక. కుకునూరు పల్లి మండలాలలో సర్వం సిద్ధం చేశారు. కొండపాక మండల కేంద్రంలోని సమీకృత కార్యాలయ భవనం వద్ద కుక్కునూరుపల్లిలో ఫంక్షన్ హాల్ లో పోలింగ్ సిబ్బందికి మెటీరియల్ అధికారులు పంపిణీ చేశారు. పంపిణీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హైమావతి సందర్శించి పలు సూచనలు చేశారు. కొండపాక కుక్కునూరు పల్లి మండలాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు తగు చర్యలు తీసుకున్నారు. సిబ్బంది హాజరును స్కానర్ ద్వారా తీసుకొని ఆధునిక టెక్నాలజీని వాడుకున్నారు.

### నేడే మూడో విడత
# గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్

– 11 గ్రామపంచాయతీల్లో పోలింగ్ నిర్వహణ

– 47 మంది సర్పంచ్, 280 మంది వార్డ్ మెంబర్ అభ్యర్థులు బరిలో 100 పోలింగ్ కేంద్రాలు

– ఎన్నికల ప్రత్యేక అధికారి సయ్యద్ రఫిక్ వెల్లడి



**కొమురవెల్లి, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి):** కొమురవెల్లి మండలంలో నేడు మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ జరుగుతోంది. మండలంలోని 11 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సర్వం సిద్ధం చేసినట్లు ఎన్నికల ప్రత్యేక అధికారి సయ్యద్ రఫిక్ వెల్లడించారు. ఈ ఎన్నికల్లో 47 మంది సర్పంచ్ అభ్యర్థులు, 280 మంది వార్డ్ మెంబర్ అభ్యర్థులు బరిలో ఉన్నారని తెలిపారు. మొత్తం 100 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం 1 గంటల వరకు కొనసాగనుందని పేర్కొన్నారు. పోలింగ్ అనంతరం ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని, ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఇదిలా ఉండగా, ఎన్నికల నేపథ్యంలో మండలంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు గజ్వేల్ ఏసీపీ నర్సింలు, కొమురవెల్లి ఎస్ఐ మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బండి లక్ష్మప్ప, పంచాయతీ కార్యదర్శి కరుణాకర్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు

– పోలింగ్ జరిగే కేంద్రాల వద్ద బిఎస్ఎన్ 163 చట్టం అమల్లో ఉంటుంది

– పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి – జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్






**మెదక్ (ప్రజాజ్యోతి) 16 డిసెంబర్** శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలింగ్ జరిగే మండలాల్లో,గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద బి ఎస్ ఎన్ 163 చట్టం అమల్లో ఉంటుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. మంగళవారం కొల్చారం మండల కేంద్రంలోని వెంకటేశ్వర గార్డెన్లో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్ ను గ్రామ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ 161 సర్పంచ్ స్థానాలకు, 1220 వార్డు స్థానాలకు మూడో విడత ఎన్నికలకు ఏర్పాటులు పూర్తి చేయడం. ఈ జరిగిందని, విధులు నిర్వహించే అధికారులు క్రమశిక్షణగా విధులు నిర్వహించడానికి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి బ్యాలెట్ బాక్సులతో బయలుదేరడం జరిగిందని,పోలింగ్ స్టేషన్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. మొదటి రెండో విడత పోలింగ్ నమోదులో మెదక్ జిల్లా 89% నమోదయిందని రాష్ట్రంలో 05 స్థానంలో ఉన్నదన్నారు. పెద్ద ఎత్తున ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకుని ఓటింగ్ శాతం నమోదులో మన జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలన్నారు..గ్రామ పంచాయితీ ఎన్నికలను విజయవంతం చేసేందుకు విధులు నిర్వహించే అధికారులు పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని సూచించారు.ప్రిసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బంది తమకు ఇచ్చే పోలింగ్ సామాగ్రిని చెక్ లిస్ట్ లో సరిచూసుకోవాలని, ఏమైనా సామాగ్రి లేకుంటే వెంటనే రిటర్నింగ్ అధికారుల దృష్టికి తీసుకొస్తే ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆయా గ్రామ పంచాయతీలలోని పోలింగ్ స్టేషన్లకు వెళ్లాక ఇబ్బంది పడకుండా పోలింగ్ నిర్వహణకు అవసరమైన ప్రతి ఒక్క వస్తువును ప్రిసైడింగ్ అధికారులు తమ వద్ద ఉంచుకోవాలన్నారు. గ్రామ పంచాయతీ మూడో విడతఎన్నికలు జరుగు ఆయా మండలాలగ్రామపంచాయతీలలో 163 (%దీమీ%) చట్టం పగడ్బందీగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. సైలెన్స్ పీరియడ్ అమలులోకి వస్తుందని తెలిపారు.పోలింగ్ ముగిసే వరకు ఎలాంటి బహిరంగ సభలు, ర్యాలీలు, ఊరేగింపులు, ఏ విధమైన ప్రచారాలు నిర్వహించరాదని ఆయన స్పష్టం చేశారు. సైలెన్స్ పీరియడ్‌లో ప్రజలు గుంపులుగా చేరరాదని స్పష్టం చేశారు. పోలింగ్‌కు ముందు మరియు పోలింగ్ సమయంలో యంత్రాంగం పటిష్ఠ పర్యవేక్షణ చేపట్టాలని, ఎలాంటి ఎన్నికల ఉల్లంఘనలు జరుగకుండా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని, ఏదేని ఉల్లంఘన జరిగినట్లు గమనిస్తే ఎన్నికల సంగం ఆదేశాల మేరకు తగు చర్యలు తీసుకోబడునని అన్నారు. 15 సాయంత్రం ఐదు గంటల నుండి 163 బి. ఎన్.ఎస్చట్టం 18 వ తారీకు ఉదయం 10 గంటల వరకు ఉంటుందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ ఎన్నికల సంగం మార్గదర్శకాలు పాటించాలని ఆయన ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నాపై అభియోగాలు అబద్ధం

- – కొందరు సొంత పార్టీ వాలే నాపై కుట్రలు చేస్తున్నారు
- – కాంగ్రెస్ పార్టీకి అధినాయకత్వానికి కట్టుబడి ఉన్నాం
- – అభ్యర్థి గెలుపు ఓటమి నాపై రుద్దడం ఖండిస్తున్నాం
- – కాట్రాల కాంగ్రెస్ యువ నాయకుడు



**ప్రజాజ్యోతి రామాయంపేట డిసెంబర్ 16** స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో పేట మండలంలోని కాట్రాల గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థి అల్లాడి లావణ్య రమేష్ కొద్ది మెజార్టీతో ఓడిపోవడానికి కారణం తనపై అభియోగాలు మోపి దుష్ప్రచారం చేస్తున్నారని దుర్భాషలాడుతున్నారని కాట్రాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువత నాయకుడు కమ్మరి రమేష్ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు ఆయన మాట్లాడుతూ తాను కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్యే రోహిత్ రావు కు హనుమంతు రావు కు సదా పెట్టుబడి ఉన్నాను అన్నారు వారి సహకారంతో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆసుపత్రి చార్జీలు ఇప్పించడం జరిగిందన్నారు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోవడానికి తానే కారణమని టార్గెట్ చేసి ప్రచారం చేస్తున్నారన్నారు ప్రచారం చేస్తున్న వారు కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం సేవ చేశారని అభ్యర్థికి కనీసం ఓట్లు వేయించ లేదని ఆయన అన్నారు వారు పోటీ చేసిన స్థానాల్లో కనీసం 10 ఓట్లు కూడా రాబట్టలేకపోయారని విమర్శించారు అనవసరంగా కొందరు తనపై కావాలని కాంగ్రెస్ పార్టీ నుంచి దూరం చేయడానికి అభియోగాలు చేస్తున్నారన్నారు అతని తల్లి మాట్లాడుతూ అమ్ము తమ కుటుంబం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉండడం కాక సేవ చేసామన్నారు తమ కుమారుడు రమేష్ ఎటువంటి ప్రతిఫలం లేకుండా కాంగ్రెస్ పార్టీకి సేవ చేశారన్నారు ఎన్నికల్లో ఎంత అభ్యర్థికి అహర్నిశలు కానీ కొందరు వ్యక్తులు తన కుమారుడిని దోషిగా నిలబెట్టాలని ప్రచారం చేయడం బాధ కలిగిస్తుందన్నారు తమ కుమారునికి ఎలాంటి హాని కలిగిన కలిగించిన వారిదే బాధ్యత అన్నారు దయచేసి ఎమ్మెల్యే గారు తన కుమారులను కాపాడాలని ఆమె అన్నారు.

### సంగారెడ్డి జిల్లాలోని మూడవ
# విడత గ్రామ పంచాయతీ పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లుపూర్తి

– జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య



**కల్హేర్ /సంగారెడ్డి,16. డిసెంబర్ ప్రజాజ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని జిల్లాలో మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. మూడవ విడతలో జిల్లాలోని కల్హేర్, కంగ్టి, మనూర్, నాగల్ గిద్ద, నారాయణఖేడ్, నిజాంపేట్, న్యాల్కల్, సిర్గాపూర్ మండలాల్లో ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు. ఈ మండలాల్లోని 234 సర్పంచ్ స్థానాలకు గాను 27 స్థానాలు ఏకగ్రీవం కాగా, మిగిలిన 207 సర్పంచ్ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. అలాగే 1960 వార్డు మెంబర్ స్థానాలకు గాను 422 వార్డులు ఏకగ్రీవం కాగా, ఒక వార్డులో సింగిల్ నామినేషన్ అభ్యర్థి ఉపసంహరణ చేసుకున్న కారణంగా 1537 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మూడవ విడత ఎన్నికలు జరగనున్న 8 మండలాల్లో మొత్తం 2,25,483 మంది ఓటర్లు ఉన్నారని, అందులో 1,13,019 మంది పురుషులు, 1,12,456 మంది మహిళలు, 8 మంది ఇతరులు ఉన్నారని ఆమె వివరించారు. పోలింగ్ నిర్వహణకు గాను 1769 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందుకు 2477 మంది పోలింగ్ అధికారులు (పి. ఓ.లు), 2762 మంది ఓపిఓ లు, 8 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు, 351 పోలింగ్ కేంద్రాలలో వెబ్‌కాస్టింగ్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వివరాలు: కల్హేర్ మండలం %–% కల్హేర్ జడ్‌పీహెచ్ఎస్ కంగ్టి మండలం %–% తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ / జూనియర్ కళాశాలమనూర్ మండలం %–% జడ్‌పీహెచ్ హైస్కూల్ నాగల్ గిద్ద మండలం జిల్లా పరిషత్ హై స్కూల్ నారాయణఖేడ్ %–% ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిజాంపేట్ మండలం %–% నిజాంపేట్ జడ్‌పీహెచ్ఎస్ి ర్గాపూర్ మండలం %–% ఎంపీడీవో కార్యాలయ న్యాల్కల్ మండలం %–% ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు రైతు వేదిక లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, పారదర్శక ఎన్నికలకు సహకరించాలని కలెక్టర్ కోరారు.

# కొమురవెల్లి మండలంలో 163 అమలు

– ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణకు సహకరించాలి: ఏసీపీ నర్సింలు




**కొమురవెల్లి, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి):** మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సిద్దిపేట పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు కొమురవెల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో 163 %దీమీూ% (కర్ఫ్యూ) అమల్లో ఉన్నట్లు గజ్వేల్ ఏసీపీ నర్సింలు తెలిపారు. ఈ మేరకు ఆయన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. కర్ఫ్యూ నిబంధనల ప్రకారం పోలింగ్ స్టేషన్ సమీపంలో గానీ, గ్రామాల్లో గానీ నలుగురు కంటే ఎక్కువ మంది గుంపులు గుంపులుగా చేరరాదని సూచించారు. ఓటు వేయడానికి వెళ్లే వారు తప్పనిసరిగా గుర్తింపు కార్డు మాత్రమే తీసుకెళ్లాలని, సెల్‌ఫోన్‌లు సహా ఇతర వస్తువులు పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లడం నిషేధమని తెలిపారు. అలాగే మద్యం, కల్లు నిల్వ ఉంచడం నిషేధించబడిందని, సభలు, సమావేశాలు, ప్రచార కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించడంపై పూర్తిస్థాయి నిషేధం విధించామని పేర్కొన్నారు. మైక్‌ల వినియోగం కూడా అనుమతించబడదని స్పష్టం చేశారు.మండల వ్యాప్తంగా ఉన్న 11 గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించాలని ఏసీపీ నర్సింలు కోరారు. ప్రజాస్వామ్య పండుగను శాంతియుతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.


# కేతకిలో నందిని శ్రీగిరి మాత

ఘనంగా సన్మానించిన అర్చకులు



**జహీరాబాద్, డిసెంబర్ 16( ప్రజా జ్యోతి న్యూస్)** ఝరాసంగం: అష్టతీర్థాల సంగమం, దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఝరాసంగం కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమ మాతాజీ నందిని శ్రీగిరి మాత కేతకీ సమేత సంగమేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని, దేశం సమృద్ధిగా అభివృద్ధి చెందాలని పార్వతీ సమేత సంగమేశ్వర స్వామిని వేడుకున్నారు. అనంతరం అర్చకులు మాతాజీకి ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## హైదరాబాద్‌లో ప్రపంచ స్థాయి డబ్బింగ్ సూట్ ఆవిష్కరించిన ప్రసాద్




**హైదరాబాద్, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి) :** చలనచిత్ర సంరక్షణ, పునరుద్ధరణ, పోస్ట్-ప్రొడక్షన్‌లో ప్రపంచ అగ్రగామి అయిన ప్రసాద్, ప్రపంచ వ్యాప్తంగా బహుభాషా విడుదల అయిన అఖండ-2తో హైదరాబాద్‌లో కొత్తగా పునరుద్ధరించబడిన, అత్యాధునిక డబ్బింగ్ సూట్‌ను ప్రదర్శిస్తున్నట్లు ప్రసాద్ డైరెక్టర్, సీటీఓ అభిషేక్ ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ నందమూరి బాలకృష్ణ, సంయుక్త మీనన్, ఆది పినిశెట్టి నటించిన ఈ చిత్రం, అప్‌గ్రేడ్ చేయబడిన సౌకర్యాన్ని ఉపయోగించుకున్న మొదటి నిర్మాణంగా నిలిచిందన్నారు. ఇది సినిమాటిక్ ఎక్సలెన్స్ యొక్క సరిహద్దులను అధిగమించడానికి ప్రసాద్ యొక్క నిరంతర నిబద్ధతకు ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని చెప్పారు.

# పాస్టర్ల కుటుంబాలకు క్రిస్టమస్ కానుకలు





- మెథడిస్ట్ సెంట్రల్ చర్చిలో ప్రత్యేక ప్రార్థన కూటమి
- క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపిన డిఎస్ కోట్రికా జనార్ధన్

**తాండూరు డిసెంబర్ 16 ప్రజా జ్యోతి :** ఈనెల 25న జరుగనున్న క్రిస్టమస్ పండుగ( ఏసుక్రీస్తు ప్రభువు వారి జన్మదినాన్ని పురస్కరించుకొని) తాండూరు మెథడిస్ట్ సెంట్రల్ చర్చి లే లీడర్ ఏసు దాస్, సంఘ పెద్దలు టిపాల్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థన కూటమిని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండూరు మెథడిస్ట్ సెంట్రల్ చర్చి డిఎస్ కోట్రిక జనార్ధన్ పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పాటలు, ప్రార్థనలు జరిగాయి. మంగళవారం రోజు తాండూరు పట్టణంలోని మెథడిస్ట్ సెంట్రల్ చర్చి పరిధిలో సేవలందిస్తున్న పాస్టర్ల కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను కానుకలుగా అందజేశారు. అనంతరం తాండూరు మెథడిస్ట్ సెంట్రల్ చర్చి లే లీడర్ ఏసుదాస్, మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రభువు వారి పరిచర్యలో భాగస్వాములుగా ఉండి అనేక సంఘాలలో సేవలు అందిస్తున్న దైవ సేవకులకు తన వంతుగా క్రిస్టమస్ కానుకలను అందజేయడం జరిగిందన్నారు. అలాగే సంఘ పెద్దలు టి పాల్ దైవ సేవకుల కుటుంబ సభ్యులకు బ్లాంకెట్స్ ను కానుకలుగా అందజేశారని చెప్పారు. దేవుని పరిచర్యలో అంచలంచలుగా ఎదగాలని ఏసు క్రీస్తు ప్రభువు వారికి ప్రత్యేక ప్రార్థన చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం డిఎస్ మాట్లాడుతూ ఈనెల 25న జరగనున్న క్రిస్టమస్ పండుగను ప్రశాంతవంతమైన వాతావరణంలో శాంతియుతంగా ఏసుక్రీస్తు ప్రభువు వారి జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. పాస్టర్ల కుటుంబ సభ్యులకు క్రిస్టమస్ కానుకలను అందజేసిన లే లీడర్ ఏసుదాసు, సంఘ పెద్దలు టి పాల్ ను అభినందించారు. అలాగే తాండూరు డిస్టిక్ పరిధిలోని క్రైస్తవులందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దైవ సేవకులు రెవ అబ్రహం,రెవ, పి భాస్కర్, రెవ సమృద్ధి, ప్రతాప్ సింగ్,అశోక్ రాజ్, వివిధ సంఘాలకు చెందిన పాస్టర్లు, విశ్రాంత ఉద్యోగులు, సంఘ పెద్దలు,మహిళలు, యవనస్తులు, పాల్గొన్నారు.

## రాకొండలో స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిపై కత్తితో దాడి



**పరిగి, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి) :** వికారాబాద్ జిల్లా దోమ మండలం రాకొండ గ్రామంలో స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బండి అర్జున్‌పై గుర్తుతెలియని వ్యక్తి కత్తితో దాడి చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. వివరాల ప్రకారం, సోమవారం అర్ధరాత్రి అర్జున్‌పై ముసుగులో వున్న వ్యక్తి ఒక్కసారిగా దాడి చేసి పరారయ్యాడు. ఈ ఘటనలో అతడు తీవ్రంగా గాయపడ్డాడు. దాడి అనంతరం అక్కడున్న స్థానిక యువకులు అర్జున్‌ను వెంటనే పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి వైద్యులు ప్రాథమిక చికిత్స అందించగా, ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఆసుపత్రికి చేరుకుని అర్జున్‌ను అడిగి ఘటనకు సంబంధించిన వివరాలు సేకరించారు. దాడికి గల కారణాలపై విచారణ చేపట్టిన పోలీసులు, నిందితులను గుర్తించేందుకు చర్యలు ప్రారంభించారు. ఈ ఘటనతో గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ పరిస్థితి ఏర్పడకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండి భద్రతా చర్యలు పెంచారు. ఎన్నికల సమయంలో ఇలాంటి దాడులు ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## చెన్ గేష్ పూర్ సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు ఘన సన్మానం

- గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి
- తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి



**తాండూరు డిసెంబర్ 16 ప్రజా జ్యోతి :** తాండూర్ మండలం చెన్ గేష్ పూర్ గ్రామపంచాయతీకి నూతనంగ ఎన్నికైన సర్పంచ్ వై ప్రవీణ్ కుమార్ గౌడ్, ఉప సర్పంచ్ గూడెపు శ్రీనివాస్‌లను తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, నీరజ దంపతులు ఘనంగా సన్మానించారు. నూతనంగా సర్పంచ్, ఉప సర్పంచ్‌గా ఎన్నికైన అనంతరం తాండూర్ పట్టణంలోని మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశామని చెప్పారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ వై ప్రవీణ్ కుమార్ గౌడ్, ఉప సర్పంచ్ గూడెపు శ్రీనివాసులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్ గేష్ పూర్, కోనాపూర్ గ్రామాల ప్రజలు మీ పైన నమ్మకంతో అత్యధిక మెజారిటీతో సర్పంచ్ గా, ఉప సర్పంచ్ గా గెలిపించారని గుర్తు చేశారు. అదే నమ్మకాన్ని నిలబెట్టుకోవడం కోసం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత మీ పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అభిమానులు ఉన్నారు.

# 70 లక్షల రూపాయల రాష్ట్ర ప్రభుత్వ నిధులతో మోండా డివిజన్‌లో సీవరేజ్ పైప్ లైన్ పనుల ప్రారంభించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్





**బోయిన్ పల్లి, డిసెంబర్ 16.(ప్రజాజ్యోతి) :** మోండా డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్, టీచర్స్ కాలనీ, రైల్ నిలయం ప్రాంతాలలో ఎన్నో ఏళ్లుగా మురుగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజల అవస్థలను గుర్తించి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి,అధికారులతో నిరంతరం మాట్లాడి 70 లక్షల రాష్ట్ర ప్రభుత్వ నిధులను కేటాయింపజేశారు. మంగళవారం హెచ్ఎండబ్ల్యూఎస్ & ఎస్ బి ద్వారా పనులను, స్థానిక కార్పొరేటర్ కొంతం దీపికతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్ మీడియాతో మాట్లాడుతూ ఈ మురుగునీటి సమస్య ఎన్నో ఏళ్ల నుంచి ఉందని అప్పటి పాలకులు ఈ సమస్యను గాలికి వదిలేయడంతోనే అంబేద్కర్ నగర్, టీచర్స్ కాలనీ, రైల్ నిలయం ప్రాంతవాసులు ఇబ్బందులకు గురయ్యారని, నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఇక్కడి సమస్యను స్థానికుల ద్వారా తెలుసుకుని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ప్రత్యేకంగా నిధులు కేటాయింప చేశానని, అందులో భాగంగానే ఈరోజు 70 లక్షల రూపాయలతో ఈ సమస్య పరిష్కారానికి పనులను ప్రారంభిస్తున్నామని అన్నారు. అదేవిధంగా కంటోన్మెంట్‌ను కూడా జిహెచ్ఎంసిలో విలీనం చేస్తే ఇదే విధంగా ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా నిధులను తీసుకుని వచ్చి అభివృద్ధి చేయొచ్చని, దానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, కేంద్ర ప్రభుత్వం కూడా త్వరితగతిన నిర్ణయం తీసుకుని సికింద్రాబాద్ కంటోన్మెంట్ ను జిహెచ్ఎంసి లో విలీనం చేయాలని ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేష్ యాదవ్, సంతోష్ యాదవ్, బద్రీనాథ్ యాదవ్, అరవింద్ యాదవ్, వెంకట్రాజు, నందికంటి రవి, బాబూరావు, నర్సింగ్, శివ, మాలతి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## పేస్-3 ఎన్నికలలో భాగంగా డీఆర్‌సీ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



**పరిగి, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి) :** పేస్-3 ఎన్నికల పర్యవేక్షణలో భాగంగా వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మంగళవారం పలు డీఆర్‌సీ కేంద్రాలను సందర్శించి, ఎన్నికల ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. పంచాయతీ ఎన్నికల దృష్ట్యా పకడ్బందీ ఏర్పాట్లు అలాగే భద్రతా చర్యలను సమీక్షించారు. ముఖ్యంగా కుల్కచర్ల, దోమ, పరిగి పోలీస్ స్టేషన్ల పరిధిలోని డీఆర్‌సీ కేంద్రాలలో ఎస్పీ పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్పీ స్నేహ మెహ్రా ఎన్నికల నిర్వహణ అధికారులు తోపాటు పోలీస్ అధికారులతో సమావేశమై మాట్లాడారు. బ్యాలెట్ బాక్సుల పంపిణీ, తరలింపు, అదేవిధంగా తిరిగి భద్రపరిచే ప్రక్రియలపై ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించారు. ఈ కీలక ప్రక్రియలన్నీ ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా, పటిష్టమైన భద్రత మధ్య జరిగేలా చూడాలని పోలీస్ అధికారులకు, ఇతర ఎన్నికల సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా రవాణా మార్గాలలో బందోబస్తు, కేంద్రాలలో పటిష్టమైన పోలీస్ పహారా, ఎన్నికల సామాగ్రి భద్రతపై నిఘా ఏర్పాటుపై పోలీస్ అధికారులతో చర్చించి తగిన సూచనలు అందించారు.

# శబరిమల యాత్ర - హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :**

తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ పోరంపర సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ కంటితమైన శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దీక్షను అయ్యప్ప స్వామికి ఇష్టమైన కన్నే స్వామిగా సుమారుగా 60 రోజులు పూర్తి చేసుకొని ప్రసిద్ధమైన గురువులతో ఇరుముడి కట్టించుకుని కేరళ రాష్ట్ర మందు ఉన్న అయ్యప్ప స్వామికి ఇరుముడి సమర్పించి స్వరాష్ట్రానికి తిరిగి వచ్చిన సందర్భంగా మీడియా మిత్రులు కలిసినప్పుడు అధ్యక్షుడు హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి మాట్లాడుతూ శబరిమల యాత్ర పూర్తి చేయడం అంటే దైవనుగ్రహంతోనే సాధ్యం దానికి తోడు గురు బలం మన గురువు అనుగ్రహం కూడా చాలా ముఖ్యమని తెలియజేశారు శబరిమల యాత్రలో భాగంగా మధురై లోని మీనాక్షి,అమ్మవారు సుందరేశ్వర స్వాములను పొలాల్లోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని అరుణాచలం లోని అరుణాచలేశ్వర శివుని దర్శించుకోవడం ఈ జన్మలో గత జన్మలో చేసిన పుణ్యఫలంగా భావిస్తున్నామన్నారు ఈ దీక్షా సమ యంలో మరియు యాత్ర సమయంలో మా యొక్క క్షేమాన్ని కోరు కున్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నా మని తెలియజేశారు దీక్ష యాత్ర ముగించుకొని వచ్చిన నర్రి స్వామికి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో అనేకమంది అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## 18న ఏసు పరిచర్యలు సరైన మార్గం సంఘంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

- లోక రక్షకుని జన్మ రహస్య శుభవార్త మహాసభను విజయవంతం చేద్దాం
- సంఘ కాపరి విక్టర్ మోజస్



**తాండూరు డిసెంబర్ 16 ప్రజా జ్యోతి :** తాండూరు మండలం అంతారం గ్రామ శివారులో గల ఏసు పరిచర్యలు సరైన మార్గం సంఘంలో సంఘ కాపరి కత్తి విక్టర్ మోజస్ ఆధ్వర్యంలో ఈ నెల 18న సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహి స్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే క్రిస్టమస్ వేడుకలను పురస్కరించుకొని సెమీ క్రిస్మస్ వేడుకలు జరుపు కోవడం జరుగుతుందని చెప్పారు. లోక రక్షకుని జన్మ రహస్యం శుభవార్త మహాసభను విజయవం తం చేద్దామని గుర్తు చేశారు. ఇట్టి వేడుకలలో అతిథులకు ప్రత్యేక బహుమతులతో పాటు అనేక సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమం అనంతరం వచ్చిన అతిథులందరికీ విందు ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ వేడుకలకు సమీపంలోని క్రైస్తవ సోదరీ సోదరులందరూ అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.


# 70 లక్షల రూపాయల రాష్ట్ర ప్రభుత్వ నిధులతో మోండా డివిజన్‌లో సీవరేజ్ పైప్ లైన్ పనుల ప్రారంభించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్





**బోయిన్ పల్లి, డిసెంబర్ 16.(ప్రజాజ్యోతి) :** మోండా డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్, టీచర్స్ కాలనీ, రైల్ నిలయం ప్రాంతాలలో ఎన్నో ఏళ్లుగా మురుగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజల అవస్థలను గుర్తించి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి,అధికారులతో నిరంతరం మాట్లాడి 70 లక్షల రాష్ట్ర ప్రభుత్వ నిధులను కేటాయింపజేశారు. మంగళవారం హెచ్ఎండబ్ల్యూఎస్ & ఎస్ బి ద్వారా పనులను, స్థానిక కార్పొరేటర్ కొంతం దీపిక తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్ మీడియాతో మాట్లాడుతూ ఈ మురుగునీటి సమస్య ఎన్నో ఏళ్ల నుంచి ఉందని అప్పటి పాలకులు ఈ సమస్యను గాలికి వదిలేయడంతోనే అంబేద్కర్ నగర్, టీచర్స్ కాలనీ, రైల్ నిలయం ప్రాంతవాసులు ఇబ్బందులకు గురయ్యారని, నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఇక్కడి సమస్యను స్థానికుల ద్వారా తెలుసుకుని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ప్రత్యేకంగా నిధులు కేటాయింప చేశానని, అందులో భాగంగానే ఈరోజు 70 లక్షల రూపాయలతో ఈ సమస్య పరిష్కారానికి పనులను ప్రారంభిస్తున్నామని అన్నారు. అదేవిధంగా కంటోన్మెంట్‌ను కూడా జిహెచ్ఎంసిలో విలీనం చేస్తే ఇదే విధంగా ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా నిధులను తీసుకుని వచ్చి అభివృద్ధి చేయొచ్చని, దానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, కేంద్ర ప్రభుత్వం కూడా త్వరితగతిన నిర్ణయం తీసుకుని సికింద్రాబాద్ కంటోన్మెంట్ ను జిహెచ్ఎంసి లో విలీనం చేయాలని ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేష్ యాదవ్, సంతోష్ యాదవ్, బద్రీనాథ్ యాదవ్, అరవింద్ యాదవ్, వెంకట్రాజు, నందికంటి రవి, బాబూరావు, నర్సింగ్, శివ, మాలతి, మాధవి తదితరులు పాల్గొన్నారు.


## 68 ఏళ్ల రోగికి ఆఫ్-పంపు హార్ట్ బైపాస్ సర్జరీ

- కేర్ హాస్పిటల్స్‌లో అరుదైన సర్జరీ విజయవంతం



**హైదరాబాద్, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి) :** హైటెక్ సిటీలోని కేర్ హాస్పిటల్స్ వైద్యులు ఢిల్లీకి చెందిన 68 ఏళ్ల రోగి గోక్లా నంద్‌కు అత్యంత క్లిష్టమైన ఆఫ్-పంపు కరోనరీ ఆర్టరీ బైపాస్ గ్రాఫ్టింగ్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి ఆయన ప్రాణాలను కాపాడారు. తీవ్ర ఛాతీ నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, దగ్గుతో బాధపడుతూ ప్రాణాపాయకర స్థితిలో ఆయన అత్యవసర విభాగానికి చేరుకున్నారు. అప్పటికే ఆక్సిజన్ స్థాయిలు తీవ్రంగా పడిపోవడంతో వెంటిలేటర్ సహాయం అవసరమైంది. ఈ శస్త్రచికిత్సను కార్డియోథొరాసిక్, వాస్కులర్ సర్జరీ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ రవిరాజు చిగుళ్లపల్లి, సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ వి.వినోద్ కుమార్‌తో పాటు కార్డియాక్, క్రిటికల్ కేర్ విభాగాల మల్టీడిసిప్లినరీ బృందం కలిసి నిర్వహించింది. పరీక్షల్లో గుండెకు రక్తం సరఫరా చేసే మూడు ప్రధాన నాళాల్లో తీవ్రమైన బ్లాకులు ఉన్నట్లు, గుండె పనితీరు బాగా తగ్గినట్లు వైద్యులు గుర్తించారు. కార్డియోజెనిక్ షాక్‌లో ఉన్న ఈ రోగికి ఆలస్యం లేకుండా అత్యవసర శస్త్రచికిత్స చేయాల్సి వచ్చింది. అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లోనూ పంప్ ఉపయోగించకుండా బీటింగ్-హార్ట్ పద్ధతిలో బైపాస్ సర్జరీని వైద్యులు విజయవంతంగా పూర్తి చేశారు.

## సంకేపల్లి గ్రామ సర్పంచిగా దేశ్పాండే శ్రీనివాస్

- 154 ఓట్ల మెజార్టీతో విజయం



**శంకర్ పల్లి డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి) :** శంకర్పల్లి మండల పరిధిలోని సంకేపల్లి గ్రామ సర్పంచిగా దేశ్పాండే శ్రీనివాస్ ఘనవిజయం సాధించారు. ఆదివారం రోజున జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ప్రత్యార్థి అభ్యర్థి పైన154 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనను సర్పంచ్ గా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. తన విజయానికి నిరంతరం వెంబడి ఉండి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. గ్రామ ప్రజలు కోరుకునే విధంగా అభివృద్ధి కోసం అందరితో కలిసి కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే అభివృద్ధి సంక్షేమ పథకాలను గ్రామంలోని ప్రతి గడపకి వచ్చేలా కృషి చేస్తానన్నారు. గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడతానని అన్నారు. నా మీద నమ్మకం పెట్టుకొని ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి నా వెంబడి ఉన్నా నా మిత్రులకు శ్రేయోభిలాషులకు గ్రామ పెద్దలకు నిరంతరం అందుబాటులో ఉండి ప్రతి ఒక్కరికి సహకరిస్తానని తెలిపారు.



# ఎమ్మెల్యే సహకారంతో పామెన వార్డును అభివృద్ధి చేస్తా

- పామెన గ్రామ మాజీ సర్పంచ్ ధవల్గారి గోపాల్ రెడ్డి
- 30 లక్షలతో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన గోపాల్ రెడ్డి



**చేవెళ్ల డిసెంబర్ 16(ప్రజాజ్యోతి) :** ఎమ్మెల్యే సహకారంతో పామెన వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని పామెన గ్రామ మాజీ సర్పంచ్ ధవల్గారి గోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సహకారంతో మంజూరైన హెచ్ఎండిఏ నిధులు 30 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామస్తులతో కలిసి గోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పామెన వార్డు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఇప్పటికే సీసీ రోడ్డు, అండర్ డ్రైనేజీ, వీధి దీపాల ఏర్పాటుకు ఎమ్మెల్యే కృషి మరువలేనిది అన్నారు. గ్రామాభివృద్ధి కొరకు ఎమ్మెల్యే సహకారంతో అధిక నిధులను మంజూరు చేయించుకొని చేవెళ్ల మున్సిపల్‌లో పామెన వార్డును చేవెళ్ల ఆదర్శంగా తీర్చిదిద్దుతా నన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి ఎర్ర గోపాల్ యాదవ్, మాజీ సర్పంచ్ పూడూరి సత్తయ్య, ధవల్గారి శ్యామ్ రెడ్డి, బి.విజయ్, బక్క రాములు గౌండ్ల యాదయ్య, తుమ్మలపల్లి వినోద్ కుమార్ తోలుకట్ట మహేందర్ రెడ్డి, జంగయ్య, అక్లాపురం ప్రతాపరెడ్డి, బుచ్చయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

## బడంగ్పేట్ కార్పొరేషన్‌ను ప్రత్యేక జోన్‌గా ఏర్పాటు చేయాలి

- బిఆర్ఎస్ నాయకులు రామిడి రాంరెడ్డి




**బాలాపూర్ డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి) :** బడంగ్పేట్ కార్పొరేషన్ ప్రత్యేక జోన్ గా నియమించి ఐదు డివిజన్లను ఏర్పాటు చేయాలని బడంగ్పేట్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు రామిడి రాం రెడ్డి అన్నారు. మంగళవారం బడంగ్పేట్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ సరస్వతి కి పలు అంశాలపై వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల బడంగ్పేట్ కార్పొరేషన్ ను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేసిన విషయం తెలిసిందే. విలీనంలో భాగంగా బడంగ్పేట్ కార్పొరేషన్ ను మూడు డివిజన్లుగా ఏర్పాటు చేసి చార్మినార్ జోన్ లో కలపడం ప్రజలకు ఇబ్బందికరమన్నారు. దీనిపై ప్రజల తరఫున అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బడంగ్పేట్ కార్పొరేషన్ ను ప్రత్యేక జోన్ గా చేసి ఐదు డివిజన్లు గా ఏర్పాటు చేస్తూ అల్మాస్గూడ గ్రామాన్ని ప్రత్యేక డివిజన్ గా ఏర్పాటు చేయాలన్నారు. లేని పక్షంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాన్ని నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ బిఆర్ఎస్ ఎల్పి నాయకులు సూర్ణగంటి అర్జున్, సీనియర్ నాయకులు పెద్దబావి ఆనంద్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఒంటరి దివ్యాంగుడి మృతికి అండగా ప్రజాప్రతినిధులు

**- ఎండి ఫారుక్ అంత్యక్రియలకు ఎమ్మెల్యే సంజయ్ 10,000 ఆర్థిక సహాయం**
**- ఎమ్మెల్సీ రమణ సహకారంతో అందిన వైద్య సేవలు**

కోరుట్ల, డిసెంబర్ 16
కోరుట్ల పట్టణానికి చెందిన ఉద్యమ దివ్యాంగ నాయకుడు ఎండి ఫారుక్ అనారోగ్యంతో నిన్న రాత్రి జగిత్యాల సివిల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఒంటరిగా జీవిస్తున్న ఫారుక్ మృతి చెందడంతో ఆయన అంత్యక్రియల నిర్వహణకు జిల్లా సీనియర్ దివ్యాంగ సంఘాల నాయకులు




ముందుకు వచ్చారు.జగిత్యాల జిల్లా సీనియర్ నాయకుల చొరవతో తక్షణసాయంగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడంతో అంత్యక్రియల కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మానవతా దృక్పథంతో స్పందించి దివ్యాంగుల పట్ల తన సహకారాన్ని చాటుకున్నారు.అలాగే నిన్న రాత్రి ఎమ్మెల్సీ యల్ రమణ జగిత్యాల సహకారంతో అవసరమైన వైద్య సేవలను కూడా అందించడం జరిగింది. ప్రజాప్రతినిధుల సమయోచిత స్పందనతో ఫారుక్ కుటుంబానికి భరోసా కలిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగ సంఘం సీనియర్ నాయకులు లంక దాసరి శ్రీనివాస్, అత్యంత చొరవ చూపిన అజ్గర్ మహమ్మద్ ఖాన్, వోడ్నాల శ్రీనివాస్ ,ఎండి ఫిరోజ్, ఇంతియాజ్, ఓం ప్రకాష్ తదితరులు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు.

## ఎకరాకు 50లక్షలు చెల్లించండి!

**- కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు గోపాల్ రెడ్డి**

కథలాపూర్, డిసెంబర్ 16(ప్రజాజ్యోతి):
సూరమ్మ ప్రాజెక్ట్ కాలువలో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు ఎకరానికి రూ.50 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని జిల్లా కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు.



మంగళవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సూరమ్మ ప్రాజెక్ట్ నిర్మాణంలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా చూడాలని కలెక్టర్ ను కోరారు. భూములు కోల్పోతున్న రైతులకు నష్ట పరిహారం పెంచాలని లేదా బదులుగా వేరేచోట ప్రభుత్వ భూములను రైతులకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులకు అన్యాయం జరిగితే రోడ్డెక్కుతామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆయన వెంట రైతు నాయకులు ఏనుగు తిరుమల్ రెడ్డి ఉన్నారు.

## ధనుర్మాసం సందర్భంగా పుణ్య క్షేత్రలకు వెళ్ళే భక్తులకు అద్దెకు జగిత్యాల ఆర్టిసి బస్సులు



జగిత్యాల టౌన్, డిసెంబర్ 16,ప్రజాజ్యోతి
ధనుర్మాసం సందర్భంగా వివిధ దేవాలయాలకు దర్శనానికి వెళ్లే భక్తులకు అద్దె ప్రాతిపదికాన ఆర్టిసి బస్సులను ఇస్తున్నామని ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల డి. ఎం కల్పన తెలిపారు.మీడియా తో ఆమె మాట్లాడుతూ ధనుర్మాసం ను పురస్కరించుకొని వివిధ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేయడం పరిపాటని ఈ నేపథ్యంలో భక్తులందరు సమిష్టిగా ఆర్టిసి బస్సును అద్దె కు తీసుకొని దర్శనాలను భద్రంగా చేసుకోవచ్చున్నారు.ఆర్టిసి బస్సులను అద్దెకు తీసుకోవాలని భావించే వారికోసం కొత్త బస్టాండ్ లోని ఎంక్వయిరీ నెంబర్ 9493310269 లో సంప్రదించాలని డి. ఎం. కోరారు.

## ఎన్నికల సామగ్రి కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎన్నికల పరిశీలికులు

జమ్మికుంట, డిసెంబరు16( ప్రజాజ్యోతి ):
ఇల్లందకుంట మండలంలో పంచాయతీ ఎన్నికల సామగ్రి



పంపిణీ కేంద్రాన్ని మంగళవారం కరీంనగర్ ఎన్నికల పరిశీలికులు వెంకటేశ్వర్లు పరిశీలించారు. మండలంలోని 18గ్రామాలకు సర్పంచ్ ఎన్నికలు నిర్వహించ నుండగా పోలింగ్ కేంద్రాల ఎన్నికల సామగ్రి పంపిణీ తీరుపై సమాచారం అడిగి తెలుసుకున్నారు. కేంద్రాల్లో పీవోలు, ఏపీవోలు నిబంధనల మేర విధులు నిర్వర్తించేలా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్, తహశీల్దార్ రాజమల్లు,మండల విద్యాధికారి రాములు నాయక్, ఎన్నికల సిబ్బంది ప్రభుత్వ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మూడవ విడత సర్పంచ్ ఎన్నికకు 853 మంది పోలీసులతో భారీ బందోబస్తుజిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్

**పోలింగ్ కేంద్రాల వద్ద 200 మీటర్ల వరకు 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్ అమలు)**
**విజయోత్సవ ర్యాలీలలు, ఊరేగింపులకు అనుమతి లేదు**

జగిత్యాల క్రైమ్, డిసెంబర్ 16,ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లాలో జరగనున్న మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి ఆయా ప్రాంతాలకు ఎన్నికల సామగ్రిని పటిష్ట పోలీస్ బందోబస్త్ మధ్య తరలించడం జరిగిందని ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూటు మొబైల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.మూడవ విడతకి సంబంధించి జిల్లాలో బుగ్గారం, ధర్మపురి,ఎండపల్లి, గొల్లపల్లి,పెగడపల్లి,వెల్గటూర్ మండలాలలో మొత్తం 119 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయని, 45 రూట్స్ లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ , స్ట్రైకింగ్ ఫోర్స్



టీమ్స్, ఎస్ఐ లతో పెట్రోలింగ్ టీమ్స్ తో మొత్తం 853 మంది పోలీస అధికారులు సిబ్బందిచే ఎన్నికలను ప్రశాంత వాతారణంలో నిర్వహించేదుకు అన్నిరకాల పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఎన్నికలలో పోలీసుల విధి విధానాలపై పోలీస్ అధికారులకు ,సిబ్బందికి దిశానిర్దేశం చేశామని, పౌరుల స్వేచ్ఛకు భంగం కలగకుండా ప్రలోభాలకు తావు లేకుండా ప్రతి ఓటరు తమ ఓటు ను స్వేచ్ఛగా వినియోగించుకునే ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు . ఓటర్లు ఎవ్వరూ కూడా సెల్ ఫోన్ లు, మందుగుండు సామాగ్రి, ఇంక్ బాటిల్స్, వాటర్ బాటిల్స్, పోలింగ్ బూతు లోనికి తీసుకువెళ్లారాదని, సెల్ఫీలు దిగడం నిషేదం అన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన నియమాలను పక్కగా అమలు చేస్తామన్నారు.ఎన్నికలు ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) అమలులో ఉందని కావున విజయోత్సవ ర్యాలీలు, బాణసంచాలు కాల్చడం, బైక్ ర్యాలీలు, డీజే లు వంటి కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అన్నారు.ఎంసీసీ అమల్లో ఉ న్నందున ఆంక్షలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు.

## రామడుగు మండలములో కురుమ సర్పంచుల ప్రభంజనం:

### కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు కడారి అయిలన్న

కరీంనగర్ టౌన్ డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి )
మంగళవారము రోజున రామడుగు మండల కేంద్రం కురుమ సంఘ భవనములో మండల కురుమ సంఘం అధ్యక్షులు కడారి వీరయ్య కురుమ ఆధ్వర్యములో కురుమ సర్పంచులకు ఘనంగా సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు కడారి అయిలన్న కురుమ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ నీతికి-నిజాయితీకి మారు పేరుగా ఉన్న కురుమ సంఘం నాయకులకు అవకాశమిచ్చిన ఇతర వర్గాల ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పుడిప్పుడే రాజకీయ రంగ ప్రవేశం చేస్తున్న కురుమలు రామడుగు మండలములో సర్పంచులుగా ఏడు గ్రామాలలో పోటీ చేసి, ఆరు గ్రామాల్లో ఎన్నిక కావడం చాలా సంతోషించదగ్గ విషయం అన్నారు. ఇరువది మూడు గ్రామ పంచాయితీలున్న రామడుగు మండలములో ఇరువది ఐదు శాతం గ్రామాల్లో కురుమలను ఆదరించిన ప్రజానీకానికి ప్రత్యేక ధన్యవాదములన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనులు చేసి ప్రజాదరణ పొందాలన్నారు. ఈ సన్మాన కార్యక్రమాల్లో దేశరాజుపల్లె సర్పంచ్ ఎల్కపెల్లి దేవమ్మ %-% లచ్చయ్య, కొరటపల్లి సర్పంచ్ మేకల మహేశ్వరి %-% ప్రభాకర్, పందికుంట (కురుమపల్లె) సర్పంచ్ దయ్యాల లత - వీరమల్లు, వన్నారం సర్పంచ్ గుంట ఓదెలు (ఓం ప్రకాష్), రామచంద్రాపూర్ సర్పంచ్ కడారి రాజేష్, రంగసాయిపల్లె సర్పంచ్ గుడ్ల శేఖర్, వెలిచాల ఉప-సర్పంచ్ ఎల్లమ్మల కృష్ణంరాజు, కొక్కెరకుంట ఉప-సర్పంచ్ ఎముండ్ల కుమార్, పందికుంట (కురుమపల్లె) ఉప-సర్పంచ్ బీర్ల వినోద్, కురుమ యువత జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల నరసింహరాజు, మండల సంయుక్త కార్యదర్శి కచ్చు లింగయ్య,



వన్నారం అధ్యక్షులు సేవ్వాల్ల పోచయ్య, రామడుగు పెద్ద కురుమ కడారి అయిలయ్య, అధ్యక్షులు కడారి రాయుడు, కార్యదర్శి గుమ్ముల పెద్ద కిష్టయ్య, యూత్ ప్రెసిడెంట్ కడారి రాజు, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ ఎల్కపెల్లి కొమురయ్య తదితర సంఘం నాయకులు పాల్గొన్నారు.

## రేకుర్తి కంటి ఆసుపత్రికి ఐ డి బి ఐ బ్యాంకు వారి భారీ విరాళం,

కరీంనగర్ టౌన్ డిసెంబర్ 16( ప్రజా జ్యోతి
లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డా, భాస్కర్ మడేకర్ ఉదార నేత్ర వైద్యశాలకు ఐడిబిఐ బ్యాంకు వారు ₹ 74,08,700 రూపాయల భారీ విరాళం %జూ=% కింద అందచేశారు, ఈ విరాళం నూతనంగా నిర్మిస్తున్న రెటీనా డిపార్ట్ మెంట్ లో మాడ్యులర్ 3 ఆపరేషన్ థియేటర్లకు మరియు అశోక్ లేలాండ్ బస్ గురించి ఈ డబ్బును విరాళంగా అందచేశారు, ఆ డబ్బును ఆ కార్యక్రమానికి ఖర్చుచేస్తాం. అని కంటి ఆసుపత్రి లో క్యాట్రాక్ట్ ఆపరేషన్లతో పాటు గ్లకోమా, మెల్లకన్ను మరియు రెటీనా వంటివి కరీంనగర్ లో


IDBI Bank CSR Initiative
CSR Support to Lions Club of Karimnagar Charitable Eye Hospital (LCKCEH), Rekurthi, Karimnagar, Telangana

We refer to your proposal seeking CSR Support of ₹74,08,700/- for establishment of 3 modular operation theatres and purchase of Ashok Leyland 40+D Non-AC (2x2) Bus under Bank's CSR initiatives.

2. In this connection, we advise that, IDBI Bank under its CSR initiative, is agreeable, in principle, to extend CSR support of ₹74,08,700/- (Rupees Seventy Four Lakh Eight Thousand Seven Hundred Only) for establishment of 3 modular operation theatres, to expand surgical capacity and improve the quality of eye care services and purchase of Ashok Leyland 40+D Non-AC (2x2) Bus, to enable mobile eye care services for underprivileged communities in remote rural areas subject to the terms and conditions as mentioned at Annexure.

3. In case the terms and conditions (as indicated at Annexure) are acceptable to you, a duplicate copy of this letter duly signed by two authorised officials of Lions Club of Karimnagar Charitable Eye Hospital, may be returned, as a token of your acceptance within 30 days from the date of receipt of this letter.

అందుబాటులో లేని సేవలు మన ఆసుపత్రిలో లభ్యం. ప్రతి గురువారం ఎవరు వచ్చినా వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తాం(తెల్ల రేషన్ కార్డు మరియు 50 సంవత్సరాల వయసు తప్పనిసరి). రెటీనా డిపార్టుమెంటు సుమారుగా 5 కోట్ల బడ్జెట్ తో ప్రారంభిస్తున్నాము ఈ సేవ కేవలం హైదరాబాద్ లో మాత్రమే లభ్యం అని ఆసుపత్రి చైర్మన్ కొండ వేణుమూర్తి తెలిపారు.
ఈ కార్యక్రమంలో చిదుర సురేష్, ప్రకాష్ హెూల్లా, బొమ్మ పవన్ కుమార్, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డాక్టర్. టి. మురళీధర్ రావు, ముక్క శరత్ కృష్ణ, మ్యాడం శివకాంత్ పాల్గొన్నారు.

## మూడవదశ గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

జమ్మికుంట, డిసెంబర్16 ( ప్రజాజ్యోతి ):
కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డిసెంబర్ 17న జరగనున్న మూడవదశ గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ - సీపీ గౌష్ ఆలం తెలిపారు. ఎన్నికల్లో పాల్గొనే సిబ్బందితో సమీక్షా సమావేశం అనంతరం, ఆయన ఎన్నికల బందోబస్తు ప్రణాళిక వివరాలను వెల్లడించారు. మూడవదశ మండలాలు వీణవంక , ఇల్లందకుంట, జమ్మికుంట, హుజురాబాద్ మరియు వి. సైదాపూర్ ఐదు మండలాల పరిధిలో గ్రామ పంచాయతీలు 111 కాగా పోలింగ్ కేంద్రాల 1034 ఉన్నాయని అన్నారు. ప్రతీ మండలానికి ఒక ఏసీపీ అధికారిని కేటాయించామని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు,



ఎక్కువ పోలింగ్ కేంద్రాలు గల మండలాలలో ఇద్దరు ఏసీపీ లను సైతం కేటాయించామని తెలిపారు. గత సంఘటనల ఆధారంగా గుర్తించిన సున్నితమైన పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించడంతో పాటు, వెబ్ కాస్టింగ్ లేదా మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో స్టాటిక్ పోలీసు పార్టీ, మరియు ప్రతి మార్గంలో (రూట్) రూట్ మొబైల్ పార్టీ ఉండేలా ప్రణాళిక రూపొందించారు. స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ : ఎన్నికలు జరిగే ప్రతి మండలానికి ఒక ఏసీపీ స్థాయి అధికారిని ఇన్‌చార్జిగా నియమించి, వారి అధీనంలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌ను కేటాయించారు. ఈ ఫోర్స్‌లో స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు పూర్తి స్థాయి రైట్ గేర్‌తో సిద్ధంగా ఉంటారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల వరకు ప్రచారం, పార్టీ చిహ్నాలు, గుంపుల గుమికూడింపులు పూర్తిగా నిషేధం అన్నారు. పోలింగ్ స్టేషన్‌లో



మొబైల్ ఫోన్లు, ప్రచార సామగ్రి అనుమతించబడవని పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది కేటాయింపు: ఎన్నికల బందోబస్తు కోసం దాదాపు 877 మంది పోలీసు సిబ్బందిని వినియోగిస్తున్నట్లు సీపీ తెలిపారు. ఇందులో 06 ఏసీపీలు, 20 ఇన్స్పెక్టర్లు, 39 ఎస్సైలు, 40 ఏఎస్సై/హెడ్ కానిస్టేబుల్స్, 460 కానిస్టేబుళ్ళు, 35 స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు, 178హెూంగార్డ్స్ తో 100 మంది బెటాలియన్ స్పెషల్ పోలీసులతో పాటుగా అదనంగా ఈ విడతలో ఎన్.సీ.సీ. సభ్యులను కూడా వినియోగిస్తున్నట్లు సీపీ తెలిపారు. సమాచారం వేగంగా చేరవేసేందుకు 5 మండలాల్లో అదనంగా రిపీటర్, బేస్ సెట్లను ఏర్పాటు చేసి, వైర్ లెస్ కమ్యూనికేషన్‌ను పూర్తి సంసిద్ధంగా ఉ ంచారు. పోలింగ్ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్స్‌లను రిసీవింగ్ సెంటర్లకు తరలించే ప్రక్రియ కట్టుదిట్టమైన భద్రతల మధ్య, పోలీసుల నిరంతర నిఘాలో జరుగుతుందని సీపీ వివరించారు.
విజయోత్సవ ర్యాలీలపై నిషేధం:
ఎన్నికల అనంతరం అదేరోజు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అని సీపీ స్పష్టం చేశారు.ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసు అధికారులకు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా న్యావనంది శేఖర్

కథలాపూర్, డిసెంబర్ 16(ప్రజాజ్యోతి):
కథలాపూర్ మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు మంగళవారం సర్పంచ్ ఫోరమ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులుగా న్యావనంది శేఖర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధికార పార్టీకి చెందిన సర్పంచుల



మెజార్టీ సీట్లు ఉండడంతో మండల ఫోరం అధికారపార్టికి దక్కింది. ఈ సందర్భంగా నూతన మండల ఫోరం అధ్యక్షునికి మండల కాంగ్రెస్ నాయకులు సన్మానం చేశారు. సర్పంచ్‌లు రజియా అజీమ్, రాజగంగారాం, లక్ష్మి, గౌతమి, ముదం రవి, లక్ష్మీ, శివాని, మనోహర్, సుజాత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాయితి నాగరాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి, పిసిసి అంజయ్య, జిల్లా మున్నూరు కాపు అధ్యక్షులు చెదలు సత్యనారాయణ, రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి కల్లెడ గంగాధర్ తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## దమ్ముంటే రాజీనామా చేసి పోటీ చేయాలి

**జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ పై కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ సవాల్.**

జగిత్యాల టౌన్, డిసెంబర్ 16,ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ ఆఫీసులో మీడియా సమావేశంలో కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కి దమ్ముంటే రాజీనామా చేసి పోటీ



చేయాలని డిమాండ్ చేశారు. ఆయన రాజీనామా చేసి పోటీ చేస్తే తాను కోరుట్ల ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి జగిత్యాలలో పోటీ చేస్తానని స్పష్టం చేశారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం జగిత్యాల ప్రజల ఆత్మగౌరవాన్ని ఎమ్మెల్యే తాకట్టు పెట్టారని ఆరోపించారు. జగిత్యాల నీ ఒక్కరిది కాదు, జిల్లా హెడ్ క్వార్టర్ గా తాను వస్తానని తెలిపారు. యూస్ లెస్ ఫెలో, కామన్ సెన్స్ లేకుండా మాట్లాడకని హితవు పలికారు. అసలు నీవు ఏ పార్టీలో ఉన్నావో తెల్చుకోమ్మన్నారు గత రెండేళ్లలో అసెంబ్లీలో జగిత్యాల సమస్యలపై ఒక్కసారైనా మాట్లాడావా అని ప్రశ్నించారు. జగిత్యాల గురించి మాట్లాడే అర్హత ఎమ్మెల్యే సంజయ్ కి లేదన్నారు.

## ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

జమ్మికుంట, డిసెంబర్16( ప్రజాజ్యోతి ):
మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మంగళవారం ఇల్లందకుంట మండలంలోని ఆయా గ్రామాలకు ఎన్నికల సామాగ్రి



పంపిణీ, స్వీకరణ కేంద్రాన్ని కలెక్టర్ పమేలా సత్పతి ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు చేశారు.ఎన్నికల కేంద్రాన్ని పరిశీలించి ఏలాంటి లోటుపాట్లు లేకుండా శాంతియుతంగా ఎన్నికల ప్రక్రియ ముగించాలని సూచించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ రాజమల్లు, ఎంపీడీవో రాజేశ్వరరావు ను మండల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మండలంలో 17గ్రామాలకు ఎన్నికలు ఉన్నాయని, 1ఏకగ్రీవం అయినట్లు తెలిపారు.

## ఆశ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక చేయూత

జమ్మికుంట, డిసెంబర్16 ( ప్రజాజ్యోతి ):
జమ్మికుంట మండలం తనుగుల కి చెందిన ఆశా కార్యకర్త సంపూర్ణ 10రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులకు వైద్య సిబ్బంది మంగళవారం 45,500 ఆర్థిక



సహాయం అందించారు. వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పనిచేసే సంపూర్ణ కుటుంబానికి అండగా వైద్యాధికారి,ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశ కార్యకర్తలు కలిసి 45,500 నగదును అందించారు. ఆమె ఆత్మకి శాంతి చేకూరాలని కోరారు. ఈ సహాయం సంపూర్ణ కుటుంబానికి కొంత ఊరట ఇస్తుందని వైద్యాధికారి డాక్టర్ వరుణ తెలిపారు.
వైద్యాధికారి,ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి,సూపర్వైజర్ అరుణ, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, ఏఎన్ఎంలు రమ,మనీ,ఆశ కార్యకర్తలు దీపిక, పుష్ప తదితరులు పాల్గొన్నారు..

# నేడే తుది పోరు

- ఇల్లందు - 27, టేకులపల్లి - 36, గుండాల - 9, ఆళ్లపల్లి - 10 జీపీలకు ఎన్నికలు
- ఇల్లందు 2, గుండాల 2, ఆళ్లపల్లి 2 పంచాయితీలు ఏకగ్రీవం
- 82 సర్పంచులకు గాను 265 మంది పోటీ -522 వార్డులకు జరగనున్న ఎన్నికలు



**ఇల్లందు, డిసెంబర్ 16, ప్రజాజ్యోతి:** ఇల్లందు, టేకులపల్లి, గుండాల, ఆళ్లపల్లి మండలాల్లో మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. 82 సర్పంచులకు గాను 265 మంది పోటీలో ఉన్నారు. ఇల్లందులోని సుభాష్ నగర్, ధనియాలపాడు, గుండాలలో మామకన్ను, దామరతోగు, ఆళ్లపల్లిలో అడవిరామారం, దొంగతోగు పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. అదేవిధంగా ఈ నాలుగు మండలాల్లో 522 వార్డు సభ్యులకు ఎన్నికలు జరగనున్నాయి. గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు ఏర్పాటు చేశారు. పోలీస్ సిబ్బంది నియామకం, సున్నితమైన, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు, వెబ్ కాస్టింగ్, మైక్రో అబ్జర్వర్ల నియామకాలు పూర్తయ్యాయి. పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని రకాల వసతులను సైతం ఏర్పాటు చేశారు.

**సామాగ్రి పంపిణీ**

తుది విడత ఎన్నికల విధులు నిర్వర్తించే ఉద్యోగులకు మంగళవారం పట్టణంలోని జెకె కాలనీ బ్లాక్ డైమండ్ స్టేడియంలో కేంద్రాలను ఏర్పాటు చేసి బ్యాలెట్ బాక్స్ లు, బ్యాలెట్ పత్రాలతో పాటు ఇతర సామాగ్రిని అందించగా పోలింగ్ సిబ్బంది బస్సులు, టాటా మ్యాజిక్ వాహనాలలో పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లారు.

**కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు**

గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ముగిశాక అక్కడే ఓట్లు లెక్కించి ఫలితాలు వెల్లడిస్తారు.



లెక్కింపు ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా పూర్తిచేసేలా అవసరమైన ఏర్పాటు చేశారు. కౌంటింగ్ కేంద్రాల్లోనే తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్ లను ఏర్పాటు చేసి పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులు, సామాగ్రిని అందులోనే భద్రపర్చనున్నారు. మధ్యాహ్నం 2 గంటల నుండి లెక్కింపు ప్రారంభించి ఫలితాలను ప్రకటిస్తారు.

**కట్టుదిట్టమైన బందోబస్తు**

మూడో విడత ఎన్నికల వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇల్లందు, టేకులపల్లి, గుండాల, ఆళ్లపల్లి మండలాల్లో 650 మంది పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను తెలిపారు. సమస్యాత్మక పోలింగ్



కేంద్రాలలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశామని పేర్కొన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని డిఎస్పీ కోరారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

**ఇల్లందు, డిసెంబర్ 16, ప్రజాజ్యోతి:** ఈనెల 19న ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు వైద్యశాల సూపరింటెంట్ డాక్టర్ హర్షవర్ధన్ తెలిపారు. మంగళవారం



స్థానిక విలేకరులతో అయన మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానం అనే నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. స్వచ్ఛంద రక్తదాతలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలు కాపాడాలని కోరారు. ప్రాణాంతక స్థితిలో ఉన్న రోగులను రక్షించడంలో రక్తం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. వైద్యుడు కాకుండానే ప్రాణాలు ఇవ్వవచ్చని, ఒక్కో రక్తదానం నిండు ప్రాణాన్ని నిలబెడుతుందన్నారు. యువత మేల్కొండి... మీరే దేశ భవిష్యత్తు. ముందుకు రండి, రక్తదానం చేయండని కోరారు. ఇది మానవత్వానికి చిహ్నమని తెలిపారు. రక్తదానం చేయాలనుకునే వారు లేదా సందేహాలు నివృత్తి చేసుకోవాలనుకునే వారు బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ఇంచార్జ్ రాజేష్‌ను 9550248208 నెంబర్ లో సంప్రదించవచ్చని సూచించారు.

## ప్రజల్లో ధైర్యం పెంచేందుకు పోలీసుల కవాతు

– ఇల్లందు డిఎస్పి, టేకులపల్లి సిఐ బత్తుల








**టేకులపల్లి,డిసెంబర్16,ప్రజాజ్యోతి:** టేకులపల్లిలో పోలీసులు కవాతు నిర్వహిం చారు. సామాన్య ప్రజానీకానికి,శాంతి భద్రతలకు ఎవరూ విఘాతం కలిగించిన కఠినమైన చర్యలు తీసుకుంటామని ఇల్లందు డిఎస్పి చంద్రబాను,సీఐ సత్యనారాయణ హెచ్చరించారు.డీఎస్పీ చంద్రబాను ఆధ్వర్యంలో మంగళవారం టేకులపల్లి పోలీస్ స్టేషన్ నుంచి టేకులపల్లి, గోలియా తండా పురువీధులలో పోలీస్ బలగాలతో కవాత్ నిర్వహిస్తూ ప్రజలకు ధైర్యాన్ని కల్పించారు.ఈ సందర్భంగా డిఎస్పి చంద్రభాను మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన కోరారు.సీఐ సత్యనారాయణ మండలంలో 144 సెక్షన్ అమల్లో ఉన్నంది. కనుక గుంపులు గుంపులుగా ఓకే వద్దా మనుషులు ఉండవద్దని ఆయన తెలిపారు.ఒకే ఉరిలో ఉంటు అన్నా తమ్ముడు బాబాయ్ అనే బంధాలతో పిలుచుకునే గ్రామాలలో ఈ పంచాయతీ ఎలక్షన్ వల్ల దూరం కావద్దని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో టేకులపల్లి ఎస్ ఐ రాజేందర్,బోడు ఎస్ఐ పి.శ్రీనివాస్ రెడ్డి, ఆర్ ఐ లాల్ బాబా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

– పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కోరం





**టేకులపల్లి, డిసెంబర్ 16, ప్రజా జ్యోతి:** కాంగ్రెస్ పార్టీలో పలువురు ముఖ్య నాయకులు చేరారు. టేకులపల్లి మండలం ఏ.కాలనీ తండాలోని ముఖ్య నాయకులు మంగళవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య సమక్షంలో కాంగ్రెస్ కండవాను కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ ఏ కాలనీ తండా ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం ఎంతో సంతోషకరంగా ఉందని వారన్నారు. ఇలా కాంగ్రెస్ పార్టీలో చేరి గ్రామ అభివృద్ధిలో చేయి చేయి కలపాలని ఆయన అన్నారు.పార్టీలో చేరిన ప్రతి ఒక్కరిని సాదరంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆహ్వానించారు. కలిసి కట్టుగా పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని వారు కోరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ముఖ్య నాయకులు మాట్లాడుతూ టేకులపల్లి మండలంలోని ప్రతి గ్రామం, తండ అభివృద్ధి చెందాలంటే అధికార పార్టీలో ఉన్న అనుభవమైన, సమర్థవంతమైన నాయకుడు కావాలని ఆ నాయకుడు ఇస్లావత్ రెడ్యానాయక్ అని భావించి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని వారన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించుకొని ఊరులోని సమస్యలను పరిష్కరించడం మనందరి బాధ్యత అని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, ఆత్మ కమిటీ చైర్మన్ మంగీలాల్,చాంప్ల, ఉక్ల నాయక్, దారావత్ సురేష్,మూడ్ గణేష్, బిజ్జ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మూడో విడత ఎన్నికలకు సర్వం సిద్ధం

కల్లూరు ఏసీపీ వసుంధర ఐపీఎస్






**సత్తుపల్లి డిసెంబర్16(ప్రజా జ్యోతి)** మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉండాలని కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ అన్నారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు సత్తుపల్లి, వి ఎం బంజర మండలం ఎన్నికల సందర్భంగా పోలీస్ బందోబస్తు,సిబ్బంది యొక్క విధివిధానాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతం చేయడానికి పోలీస్ సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావలిని ఖచ్చితంగా పాటిస్తూ ఎన్నికల విధులలో ఎలాంటి అలసత్వం లేకుండా, క్రమశిక్షణతో తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. పోలింగ్ అనంతరం జరిగే ఓట్ల లెక్కింపు కార్యక్రమంలో మరింత అప్రమత్తంగా ఉండాలని, సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ ఆంక్షలు అమల్లో ఉన్నందున నిబంధన కచ్చితంగా పాటించాలని అన్నారు. 7 క్లస్టర్లుగా ఏడు రూట్స్ మూడు జోన్స్ గా 150 పోలింగ్ కేంద్రాలు 150 మంది పిఓ లు 550 మంది ఒపివోలు 23 మంది ఆర్వోలు 7గురు రూట్ ఆఫీసర్లు ఎన్నికల విధుల్లో పాల్గొంటారని ఉదయం 07:00 గంటలకు ఎన్నిక స్టార్ట్ అవుతుందని మధ్యాహ్నం పీపీ1:00గంటకు ముగుస్తుందని, మధ్యాహ్నం 02:00గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభమై సాయంత్రానికి ఫలితాలు వెలువడుతాయని తెలియజేశారు. ఇటువంటి మంచినీయ సంఘటన జరగవద్దని కావాలని చేస్తే అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని తెలియజేశారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలి





**ఇల్లందు, డిసెంబర్ 16, ప్రజాజ్యోతి:** ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని ఇల్లందు డిఎస్పీ ఎన్. చంద్రభాను కోరారు. మంగళవారం ఎన్నికల సామాగ్రి పంపిణి కేంద్రాన్ని సందర్శించి, పోలీస్ శాఖ రిసెప్షన్ కేంద్రం వద్ద డిఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ బి రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు ఇల్లందు సబ్ డివిజన్ పరిధిలో గల గ్రామపంచాయతీ ఎన్నికల ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్ల కోసం 650 మంది పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశామని, ఓటర్లకు సౌకర్యాలపై సబ్ డివిజన్ అధికారులతో సమీక్ష నిర్వహించామని, ఓటర్లు క్యూలైన్‌ను తప్పనిసరిగా పాటించాలని కోరారు. అనవసరంగా గుంపులుగా ఉండకుండా పోలీసులకు సహకరించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలకు సుమారు 100 మీటర్ల దూరంలో ఉండాలని, పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఎక్కడైనా సమస్యలు లేదా అనుమానాస్పద ఘటనలు తలెత్తితే వెంటనే సమీప పోలీస్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ పూర్తయి ఫలితాలు వెల్లడించే వరకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, భద్రతా చర్యలు నిరంతరంగా కొనసాగుతాయని, ఎవరైనా ఉల్లంఘించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## మూడో దశ పంచాయతీ పోరుకు సర్వం సిద్ధం

– 312 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ఏర్పాట్లు
– పోలింగ్ విధులలో 750 మంది సిబ్బంది



**టేకులపల్లి,డిసెంబర్16,ప్రజాజ్యోతి :** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మూడో దశ పంచాయతీ పోరుకు ఈ నెల 17వ తేదీన మండలంలో 312 పంచాయతీలలో జరిగే పోలింగ్ కు,బ్యాలెట్ పేపర్లు పంపిణీ టేకులపల్లి మండలంలోని జిహెచ్ఎస్ పాఠశాలలో సహాయ జిల్లా ఎన్నికల అధికారి బైరు మల్లీశ్వరి, అధికారులు సర్వం సిద్ధం చేశారు. ట్రైనీ కలెక్టర్ మురళి,అదనపు కలెక్టర్ విద్యా చందన, పిఓలు, ఏపీవోలు, తో పాటుగా ఆర్వోలు, అందరూ హాజరై తమ బాధ్యతలను నిర్వహించే విధంగా, అధికారులకు వారు సూచించారు. మండలంలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా టేకులపల్లి సీఐ బత్తుల సత్యనారాయణ, టేకులపల్లి,ఎస్ ఐ రాజేందర్ ఆధ్వర్యంలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుంది.

## కొత్త సంవత్సరంలో ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి అందుబాటులోకి తీసుకొని రావాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- జనవరి నాటికి ధంసలాపురం రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలి
- ధంసలాపురం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే, ఆర్ఓబీ నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్







**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** స్థానిక కొత్త సంవత్సరంలో ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి పూర్తిస్థాయిలో ఉపయోగంలోకి రావాలని, రైల్వే శాఖను సమన్వయం చేసుకుంటూ ఆర్ఓబీ పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మంగళవారం ధంసలాపురం వద్ద ఖమ్మం- దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే రైల్వే ఓవర్ బ్రిడ్జి, ఖమ్మంకు ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను క్షేత్రస్థాయిలో తిరుగుతూ పరిశీలించారు.నమూనా మ్యాప్ లను చూసి ఏజెన్సీలకు సూచనలు చేశారు.నిర్మాణ దశలలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసురావాలని, పనులను వేగవంతం చేసి జనవరి కల్లా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో వేగం పెంచి ఖమ్మం-దేవరపల్లి జాతీయ రహదారిపై ధంసలాపురం వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి, మున్నేరుపై బ్రిడ్జి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో తేవాలని అన్నారు.ఖమ్మం ప్రజలకు, ప్రక్క రాష్ట్రం వారికి ఈ జాతీయ రహదారి ఉపయోగపడుతుందని తెలిపారు.రైల్వే ఓవర్ బ్రిడ్జి, కాంక్రీట్ వాల్ జనవరి నాటికి పూర్తి చేయాలని, రోడ్డు నిర్మాణంలో సేఫ్టీ నియమాలు పాటించాలని కలెక్టర్ అన్నారు.ఆర్.ఓ.బి. నిర్మాణానికి సంబంధించి భూసేకరణ వంటి అన్ని పనులు పూర్తి చేశామని, ఒకవైపు రైల్వే బ్రిడ్జి పూర్తి చేసుకుంటే సత్తుపల్లి, జంగారెడ్డిగూడెం వరకు ఉపయోగపడుతుందని తెలిపారు.నూతన సంవత్సరంలో గ్రీన్ ఫీల్డ్ రోడ్డు, రైల్వే శాఖను సమన్వయం చేసుకుంటూ ఆర్ఓబీ నిర్మాణం పూర్తి చేయాలని అన్నారు. రైల్వే, కెనాల్, మున్నేరుపై రహదారి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.రహదారి వాహనాలకు ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ సర్వీస్ రోడ్లు, మున్నేరు బ్రిడ్జ్ తో పాటు ధంసలాపురం ఎగ్జిట్ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలని,జాతీయ రహదారి పనులకు సంబంధించి పెండింగ్ భూ సేకరణ పనులు నిరంతరం మానిటరింగ్ చేస్తూ వేగవంతం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట నేషనల్ హైవే పిడి దివ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు ఏరియాలో పర్యటించిన డైరెక్టర్





**ఇల్లందు, డిసెంబర్ 16, ప్రజాజ్యోతి:** సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు మంగళవారం ఇల్లందు ఏరియాలో పర్యటించారు. జెకె-5 ఓసిలో జరుగుచున్న పనులను జీఎం వి. కృష్ణయ్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నూతన జెకె కోల్ మైన్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుకు సంబంధించిన మ్యాప్, రికార్డ్స్ ను పరిశీలించి రివ్యూ చేపట్టారు. నూతన ఓసికి సంబంధించిన పనులను త్వరగా పూర్తిచేసి అక్కడి నుండి బొగ్గు రవాణా జరిగేలా చూడాలని జియం కు సూచించారు. ఈ కార్యక్రమంలో జియం (ఎస్టేట్) లక్ష్మిపతి గౌడ్, ఏరియా ఇంజనీర్ నరసింహరాజు, ఎస్ఓటూ జియం రామస్వామి, జెకె ఓసి పిఓ కె. గోవిందరావు, జెకె ప్రాజెక్ట్ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్, డీజియం (పర్సనల్) అజ్మీర తుకారాం, డిజియం (ఐఈడి) ప్రభాకర్, డీజియం (సివిల్) రవి కుమార్, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరరావుని పరామర్శించిన ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి డిసెంబర్16(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామానికి చెందిన భూక్యా వెంకటేశ్వరరావు వారి సతీమణి మంగమ్మ ఇటీవల ఖమ్మం ప్రభుత్వ ఆస్పటల్ నందు గుండె చికిత్స ఆపరేషన్ చేయించుకోగా,ఆ విషయం తెలుసుకున్న సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఆమెను పరామర్శించినారు. ధైర్యంగా ఉండాలని, జాగ్రత్తగా మందులు వాడాలని,పలు సలహాలు సూచనలు అందజేశారు.

## జనవరి 3నుంచి టెట్ పరీక్షలు

**మొదటిపేజీ తరువాయి..**

సెషన్ల చొప్పున పరీక్షలు నిర్వహించనున్నారు. సెషన్-ఎ పరీక్ష ఉదయం 9.00 గంటల నుంచి 11.30 గంటల వరకు కొనసాగుతుంది.



సెషన్-ఎఎ పరీక్ష మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు నిర్వహించనున్నారు. ఆన్‌లైన్ విధానంలో జరిగే ఈ పరీక్షలకు అభ్యర్థులు ముందుగానే హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకుని, పరీక్ష కేంద్రాలకు సమయానికి చేరుకోవాలని అధికారులు సూచించారు. పరీక్షలకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు.

## మంత్రివర్గ విస్తరణపై ఊహాగానాలు

### మంత్రుల తొలగింపు వార్తలు అబద్ధం
### చేరికలే తప్ప తొలగింపు ఉండదన్న పీసీసీ చీఫ్

న్యూఢిల్లీ,డిసెంబర్ 16(ప్రజాజ్యోతి): తెలంగాణలో మంత్రిమండలి విస్తరణపై చాలా రోజులుగా కొనసాగుతున్న ఉత్కంఠకు త్వరలో తెరపడే అవకాశం ఉంది. జనవరిలో కేబినెట్ విస్తరణ జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రస్తుతం మంత్రిమండలిలో మరో ఇద్దరు మంత్రులను తీసుకోవడానికి వీలుంది, అంటే రెండు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. ఈ ఖాళీలను భర్తీ చేయడంతో పాటు, ప్రస్తుతం కేబినెట్‌లో ఉన్న ఇద్దరు లేదా ముగ్గురిని తొలగిస్తారనే ప్రచారం విస్తృతంగా జరిగింది. అయితే, ఈ విషయంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రివర్గ విస్తరణపై వస్తున్న ఊహాగానాలను మహేష్ గౌడ్ తోసిపుచ్చారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖలను తప్పిస్తారనే ప్రచారం జరిగింది. దీనిపై మహేష్ గౌడ్ స్పందిస్తూ, ఆ ఇద్దరు మంత్రులు కేబినెట్‌లో కొనసాగుతారని స్పష్టత ఇచ్చారు. కేబినెట్‌లో తీసివేతలు ఉండవని, కేవలం చేరికలే ఉంటాయని ఆయన అన్న మాటలు కొందరికి ఊరట కలిగించాయి. కాంగ్రెస్ హైకమాండ్‌తో చర్చించిన తర్వాతే ఆయన ఈ ప్రకటన చేశారా లేదా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చలు జరిగాయా అనే చర్చ రాష్ట్ర కాంగ్రెస్ వర్గాల్లో జరుగుతోంది. కొంతమంది మంత్రులపై వివిధ రకాల ఆరోపణలు ఉన్నాయని, సొంత పార్టీ ఎమ్మెల్యేలు కూడా అధిష్టానానికి ఫిర్యాదులు చేసినట్లు సమాచారం. అయినప్పటికీ, వారిని తొలగించే అవకాశం లేదని, అయితే శాఖల మార్పు మాత్రం ఉంటుందని మహేష్ కుమార్ గౌడ్ ఇండికేషన్ ఇచ్చినట్లు తెలుస్తోంది. శాఖల మార్పులు చేసే విషయంలో కాంగ్రెస్ అధిష్టానమే తుది నిర్ణయం తీసుకుంటుంది, అయితే ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డికి కూడా కొంత స్వేచ్ఛను ఇచ్చినట్లు సమాచారం. మంత్రివర్గ విస్తరణలో ఖాళీగా ఉన్న రెండు మంత్రి పదవులు ఎవరిని వరిస్తాయనేది ప్రధానంగా చర్చనీయాంశమైంది. ఈ పదవుల కేటాయింపులో సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకుంటారా లేదంటే కేబినెట్‌లో ప్రాతినిధ్యం దక్కని జిల్లాలకు ప్రాధాన్యత ఇస్తారా అనేది ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ముందు అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకున్నారు. జనవరిలో జరగబోయే ఈ విస్తరణతో కేబినెట్ పూర్తిస్థాయిలో కొలువుదీరే అవకాశం ఉంది.

## జీహెచ్‌ఎంసీ కౌన్సిల్‌లో వార్డుల పునర్విభజనపై రచ్చ

### ఎంఐఎం-బీజేపీ కార్పొరేటర్ల మధ్య వాగ్వాదం
### గెజిట్ పత్రాలు చింపి మేయర్ పోడియం వద్దకు దూకుడు
### కౌన్సిల్ వాయిదా.. బయట బీజేపీ ఆందోళన



హైదరాబాద్,డిసెంబర్ 16(ప్రజాజ్యోతి): జిహెచ్ఎంసి ప్రత్యేక కౌన్సిల్ సమావేశం రసాభాసగా మారింది. ఈ సమావేశంలో ప్రధానంగా వార్డుల పునర్విభజన అంశంపై చర్చ కొనసాగింది. జీహెచ్‌ఎంసీ పరిధిలో ఇటీవల విలీనం చేసిన 27 మునిసిపాలిటీలతో పాటు, ప్రస్తుతం ఉన్న 150 వార్డులను 300 వరకు పెంచేందుకు ప్రభుత్వం చేపట్టిన డీలిమిటేషన్‌పై బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం కార్పొరేటర్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. చర్చల సమయంలో సభలో ఒక్కసారిగా గందరగోళం నెలకొంది. దారుస్సలంలో వార్డుల విభజన జరిగిందంటూ బీజేపీ కార్పొరేటర్లు చేసిన వ్యాఖ్యలపై ఎంఐఎం కార్పొరేటర్లు అభ్యంతరం తెలిపారు. దీంతో ఎంఐఎం, బీజేపీ కార్పొరేటర్ల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో బీజేపీ కార్పొరేటర్లు గెజిటెడ్ పత్రాలను చింపి సభలో విసిరివేసి, మేయర్ పోడియం వైపు దూసుకెళ్లారు. దీనిపై మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గందరగోళం మధ్య పునర్విభజనపై కార్పొరేటర్ల నుంచి వచ్చిన అభిప్రాయాలు, అభ్యంతరాలను ప్రభుత్వానికి నివేదిస్తామని మేయర్ ప్రకటించారు. అనంతరం ప్రత్యేక కౌన్సిల్ సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. సభ వాయిదా అనంతరం బీజేపీ కార్పొరేటర్లు జీహెచ్‌ఎంసీ కార్యాలయం ముందు బైఠాయించి ఆందోళనకు దిగారు. రేవంత్ సర్కార్ ఎంఐఎంకు అనుకూలంగా వార్డుల విభజన చేపట్టిందని, జీహెచ్‌ఎంసీ విడుదల చేసిన మ్యాప్ తప్పుల తడకగా ఉందని ఆరోపించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో అక్కడ భారీగా పోలీసు బలగాలను మోహరించారు. జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద భాజపా కార్పొరేటర్లు నిరసన చేపట్టారు. డివిజన్ చోరీ జరిగిందంటూ ఆందోళన నిర్వహించారు. జీహెచ్‌ఎంసీ విడుదల చేసిన మ్యాప్ తప్పులతడకగా ఉందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. డివిజన్ల పునర్విభజన గెజిట్ పత్రాలను చించేశారు. అంతకుముందు ఈ అంశంపై ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌తో పాటు కార్పొరేటర్లు మాట్లాడారు. డీలిమిటేషన్‌పై తమ అభ్యంతరాలను సభ దృష్టికి తీసుకెళ్లారు.

# గ్రామ అభివృద్ధే నా ఎజెండా





### బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి
### బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి గోనెల శరత్

నడికూడ, డిసెంబర్ 16, (ప్రజా జ్యోతి): గ్రామ అభివృద్ధే తన ప్రధాన ఎజెండా అని బీఆర్ఎస్ బలపరిచిన నడికూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి గోనెల శరత్ తెలిపారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని, వాటిని దశలవారీగా పరిష్కరించి నడికూడను అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. గ్రామంలో కోతుల బెడతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సర్పంచ్‌గా గెలిచిన వెంటనే సంబంధిత అధికారులతో సమన్వయం చేసి తక్షణ చర్యలు చేపడతానని చెప్పారు. విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు గ్రామంలో లైబ్రరీ ఏర్పాటు చేస్తానని, ప్రతి వీధిలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ సిస్టం అమలు చేస్తానని హామీ ఇచ్చారు. రైతుల సమస్యల పరిష్కారానికి నీటి కాలువల మరమ్మతులు, పొలాలకు వెళ్లే రోడ్ల అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. అలాగే డ్రైనేజ్ వ్యవస్థను పటిష్టం చేసి మురుగునీటి సమస్యను శాశ్వతంగా నివారిస్తానని తెలిపారు. ప్రజల భద్రతకు



ప్రాధాన్యం ఇస్తూ అన్ని విధాలుగా కృషి చేస్తానన్నారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నడికూడ మండలాన్ని విశేషంగా అభివృద్ధి చేశారని గుర్తు చేస్తూ, ఆయన ఆశీస్సులతోనే గ్రామ సేవ చేయాలనే లక్ష్యంతో సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్నానని అన్నారు. గ్రామ యువత, ప్రజల సహకారంతోనే తాను అభ్యర్థిగా నిలబడ్డానని, సర్పంచ్‌గా గెలిచిన తర్వాత అందరినీ కలుపుకుని గ్రామ అభివృద్ధికి పని చేస్తానని వాగ్దానం చేశారు. ఈ ఎన్నికల్లో బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని నడికూడ ప్రజలను గోనెల శరత్ కోరారు.



# హైదరాబాద్‌కు ఐఐఎంను ఇవ్వండి

**మొదటిపేజీ తరువాయి..**

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రాంగణంలో గుర్తించామని సీఎం కేంద్ర మంత్రికి తెలిపారు. ఐఐఎం తరగతులు వెంటనే ప్రారంభించేందుకు ట్రాన్సిట్ క్యాంపస్ సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి సీఎం వెల్లడించారు. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన అనుమతులు వెంటనే మంజూరు చేయడంతో పాటు అవసరమైన వసతులు కల్పనకు తాము సిద్ధంగా ఉన్నట్లు సీఎం తెలిపారు. దేశంలోని అన్ని ప్రాంతాలకు రాకపోకలు సాగించేందుకు వీలుగా హైదరాబాద్‌కు ఎయిర్, రైల్, రోడ్ కనెక్టివిటీ ఉందని, అనుకూల వాతావరణం, భిన్న రంగాల ప్రముఖులను అందజేసిన చరిత్ర హైదరాబాద్‌కు ఉందని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. హైదరాబాద్ లో ఐఐఎం ఏర్పాటు చేస్తే అది తెలంగాణ రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన పిల్లల అవకాశాలను మెరుగుపర్చుతుందని సీఎం అన్నారు. తెలంగాణలో పెరిగిన జిల్లాల సంఖ్యకు అనుగుణంగా నూతనంగా 9 కేంద్రీయ విద్యాలయాలు, 16 జవహర్ నవోదయ విద్యాలయాలను మంజూరు చేయాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. పెరుగుతున్న పట్టణీకరణ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ



విద్యాలయాల ఏర్పాటు అవసరం ఉందని సీఎం అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, జోగులాంబ గద్వాల, నారాయణపేట, నాగర్‌కర్నూల్, సూర్యాపేట, వికారాబాద్, నిర్మల్ జిల్లాల్లో కేంద్రీయ విద్యాలయాలు, హనుమకొండ, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, మహబూబాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, మెదక్, ములుగు, నారాయణపేట, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, వనపర్తి, యాదాద్రి భువనగిరి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లో జవహర్ నవోదయ విద్యాలయాలు వెంటనే ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు అవసరమైన స్థలం, ఇతర వసతులు కల్పించడానికి తాము సిద్ధంగా ఉన్నామని సీఎం కేంద్ర మంత్రికి తెలిపారు.

సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, మందాడి అనిల్ కుమార్, ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. మంగళవారం కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, ధర్మేంద్ర ప్రధాన్‌తో ఆయన భేటీ అయ్యారు. తెలంగాణ విజన్ డాక్యుమెంట్‌ను నిర్మలా సీతారామన్‌కు సీఎం అందజేశారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లకు పెట్టే ఖర్చును ఎఫ్‌ఆర్‌బీఎం పరిధి నుంచి తొలగించాలని రేవంత్ కోరారు. యంగ్ ఇండియా స్కూళ్ల ప్రాజెక్టు డీపీఆర్‌ను పంపాలని ముఖ్యమంత్రికి కేంద్ర మంత్రి సూచించారు. దాన్ని పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

## పోలీసులకు చిక్కిన 17మంది మావోలు

**మొదటిపేజీ తరువాయి..**

సమాచారం. మంగళవారం ఆదిలాబాద్ జిల్లాలోని సిర్పూర్ (యూ )లో 15 మంది మావోయిస్టులు పోలీసులకు చిక్కారు. పట్టుబడ్డ వారిలో 9 మంది మహిళలు ఉండగా 7 పురుషులు ఉన్నట్లు సమాచారం. అలాగే వారిలో మావో అగ్రనేత బడే చొక్కారావు అలియాస్ దామోదర్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వారందనీ హైదరాబాద్ డీజీపీ కార్యాలయానికి తరలిస్తున్నారు. మావోయిస్టులు పట్టుబడటంపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## కవిత భర్త అనిల్‌పై మాధవరం ఆరోపణలు

**మొదటిపేజీ తరువాయి..**

రూ.4 వేల కోట్ల విలువైన భూములపై విచారణ చేపట్టాలని విజిలెన్స్ అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇటీవల కవిత భర్త అనిల్‌పై మాధవరం కృష్ణారావు భూకబ్జా ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలపై కవిత తీవ్రంగా స్పందించారు. నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. తన భర్తపై చేసిన ఆరోపణలకు సంబంధించి లీగల్ నోటీసులు పంపిస్తానని కవిత హెచ్చరించారు. కవిత వ్యాఖ్యలపై కృష్ణారావు స్పందిస్తూ లీగల్ నోటీసులు పంపించుకోవచ్చని అన్నారు. అనిల్ భూకబ్జాకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. దీనికి సంబంధించిన ఆధారాలను కేంద్ర దర్యాప్తు సంస్థలకు, మీడియాకు, రాజకీయ పార్టీలకు అందజేస్తానని కృష్ణారావు తెలిపారు.

# దాడులపై మౌనం వహిస్తే ప్రతిదాడులు తప్పవు

### గ్రామాల్లో కాంగ్రెస్ రౌడీయిజం చేస్తోంది
### కామారెడ్డి జిల్లా బాధితులకు కేటీఆర్ పరామర్శ

హైదరాబాద్,డిసెంబర్16(ప్రజాజ్యోతి): గ్రామాల్లో కాంగ్రెస్ నేతలు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు వ్యవహరిస్తున్న తీరు అత్యంత దారుణమని మండిపడ్డారు. ప్రజల ప్రాణాలు పోతుంటే పోలీసులు చేష్టలుడిగి చూడటం పద్ధతి కాదన్నారు. పోలీసులు నిందితులపై చర్యలు తీసుకోకపోతే తిరగబడాల్సి వస్తుందని హెచ్చరించారు. నిజామాబాద్ జిల్లా సోమార్‌పేట్‌లో కాంగ్రెస్ గూండాల దాడిలో తీవ్రంగా గాయపడి సికింద్రాబాద్ యశోద దవాఖానలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి బిట్ల బాలరాజు, అతని భార్య గంజి భారతిని కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి ధైర్యం చెప్పి, వైద్య ఖర్చులు పార్టీనే భరిస్తుందని.. అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ గూండాలు ఇష్టమొచ్చినట్టు దాడులకు తెగబడుతుంటే.. పోలీసులు నిశ్చేష్టులుగా వ్యవహరి స్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులపై చర్యలు తీసుకోకపోతే తాము కూడా తిరగబడాల్సి వస్తుందన్నారు. ఇక దాడికి ప్రతిదాడే సమాధానం అనుకుంటే, రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య తలెత్తుతుందని, అప్పుడు జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. రాష్ట్రంలో పోలీసులు వ్యవహరిస్తున్న అత్యంత దారుణంగా ఉందన్నారు. డీజీపీ స్థాయి నుంచి కిందిస్థాయి పోలీస్ అధికారుల వరకు అందరికీ గుర్తు చేస్తున్నా.. మీకు జీతాలు ఇస్తున్నది ప్రజల సొమ్ముతోనే. రేవంత్ ఇంట్లో సొమ్ముతోనే, కాంగ్రెస్ సొమ్ముతోనే కాదు. ప్రజల ప్రాణాలు పోతుంటే పోలీసులు చేష్టలుడిగి చూడటం పద్ధతి కాదని హెచ్చరించారు. భారతి, బాలరాజులపై దాడి చేసిన వారిపై హత్యాయత్నం కేసులు నమోదుచేయాలన్నారు. ఆస్పత్రి పాలైన వారి కుటుంబాని ఆర్థిక సహాయం, నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రెండేండ్లుగా బీఆర్ఎస్ కార్యకర్తకలపై కాంగ్రెస్ నాయకులు దాడులకు పాల్పడు తున్నారని చెప్పారు. సూర్యాపేట, నల్లగొండలో బీఆర్ఎస్ అభ్యర్థులపై దాడి చేసి మూత్రం తాగించారన్నారు. మొదటి విడత పంచాయతీ ఎన్నికల ముందు బీఆర్ఎస్ కార్యకర్త మల్లయ్య యాదవ్‌ను కాంగ్రెస్ గూండాలు హత్య చేశారు, ఇంకో బీసీ సోదరుడి భార్య నామినేషన్ వేస్తే, అతడిని కిడ్నాప్ చేసి కోమటిరెడ్డి అనుచరులు చిత్ర హింసలు పెట్టారన్నారు. ఇన్ని అరాచకాలు జరిగినా పోలీసులు ఇప్పటికీ కేసు నమోదు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవన్నీ గుర్తుపెట్టుకుంటున్నామని, పోలీసులు డ్యూటీ సరిగ్గా చేయకపోతే తామే డ్యూటీ చేస్తామన్నారు. దాడికి ప్రతిదాడి అనే పరిస్థితే వస్తే తాము కూడా తిరగబడతామన్నారు. కాంగ్రెస్ గూండాల దాడిలో తీవ్ర గాయాల పాలై హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న భారతి, బాలరాజ్ కుటుంబానికి, ఇతర కార్యకర్తలకు అయ్యే పూర్తి వైద్య ఖర్చులను పార్టీనే భరిస్తుందని చెప్పారు. కార్యకర్తలు అధైర్యపడవద్దని.. దాడికి తెగబడ్డ కాంగ్రెస్ గూండాలను వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. అవసరమైతే డీజీపీ, ఎస్పీ కార్యాలయాల ముట్టడికైనా పిలుపునిస్తామన్నారు. న్యాయం జరిగే వరకు పోరాడుతామని చెప్పారు. సీఎం తన భాషతో కార్యకర్తలను రెచ్చగొట్టడం మానుకోవాలని, జరగబోయే పరిణామాలకు ఆయనే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు.



## సింగరేణి సీఎండీగా కృష్ణ భాస్కర్

**మొదటిపేజీ తరువాయి..**

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రత్యేక కార్యదర్శిగా కొనసాగుతున్న 2012 ఐఏఎస్ అధికారి కృష్ణ భాస్కర్ ను తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు సింగరేణి ఇన్‌చార్జి చైర్మన్‌గా కొనసాగించనున్నారు. ప్రస్తుతం సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా కొనసాగుతున్న బలరాం పదవీకాలం ముగియడంతో ఆయన స్థానంలో కృష్ణ భాస్కర్ ను నియమించారు. గతంలో సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా సుదీర్ఘకాలం పనిచేసిన కృష్ణ భాస్కర్ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోని జెన్కోలో చైర్మన్‌గా కొనసాగుతున్నారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967